జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 24 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 198 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 10:34:59 వరకు నక్షత్రంమాఘ - 14:05:10 వరకు కరణంశకుని - 10:34:59 వరకు, చతుష్పాద - 21:43:34 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 19:17:38 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

### ఫీజు చెల్లించలేదని సర్టిఫికేట్స్ అపొద్దు

**తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు..**

**వెంటనే తిరిగి ఇచ్చేయాలని ఆదేశాలు**

ఫీజులు బకాయి ఉన్నాయనే కారణంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను కాలేజీ యాజమాన్యం వద్దే ఉంచుకోవడంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ నల్లకుంటలోని జాహ్నవి డిగ్రీ కాలేజీ ఇద్దరు విద్యార్థుల ఒరిజినల్ స్టడీ సర్టిఫికేట్స్ వెంటనే తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్ కుమార్ సెప్టెంబర్ 18న

మిగతా 2లో..

### న్యూక్లియర్ ఫ్యూజన్‌లో భారత్ ముందడుగు

న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీ రంగంలో భారత్ మరో మైలురాయిని అధిగమించింది. సూర్యుడి కేంద్రం కన్నా 20 రెట్ల వేడి ప్లాస్మాను సృష్టించారు. గుజరాత్‌లోని ప్లాస్మా రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఐపీఆర్)కు చెందిన ూు-1 టోకామాక్‌పై కొత్త శక్తివంతమైన గైరో ట్రాన్ వ్యవస్థను విజయవంతంగా ప్రారంభించారు. ఇది 82.6 గిగాహెర్ట్జ్ ఫ్రీక్వెన్సీ, 400 కిలోవాట్ల సామర్థ్యంతో

మిగతా 2లో..

# తెలంగాణకు సునీల్ భన్సల్



## ఏపీకి అరవింద్ భదౌరియా

## కొత్త ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించిన బీజేపీ

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ ఫోకస్

## కొత్త టీమ్‌తో ఎన్నికల వ్యూహం, కసరత్తు

తెలంగాణ బీజేపీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా సునీల్ బన్సల్‌ను బీజేపీ అధిష్ఠానం మరోసారి కొనసాగించింది. ఆయనతో పాటు అబయ్ పాటిల్, రేఖా శర్మలను తెలంగాణకు కో ఇన్‌చార్జ్‌లుగా ఉంటారని ప్రకటించింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బుధవారం ప్రకటించిన సంస్థాగత మార్పుల్లో భాగంగా ఈ నియామకాలు జరిగాయి. తాజా నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని కమలం పార్టీ ప్రకటించింది. సునీల్ బన్సల్‌కు తెలంగాణతో పాటు పశ్చిమ బెంగాల్ బీజేపీ వ్యవహారాల బాధ్యతను కూడా కొనసాగించారు. అంటే రెండు రాష్ట్రాలకు ఆయన ఇన్‌చార్జ్‌గా వ్యవహరించనున్నారు. తెలంగాణలో ఆయనకు అబయ్ పాటిల్, రేఖా శర్మ సహకరించనుండగా.. పశ్చిమ బెంగాల్‌లో

మిగతా 12లో..



# జూరాలకు జల సవ్వడులు

## నీటి విడుదలకు కర్నాటక అంగీకారం

## కర్ణాటక నుంచి కృష్ణా జలాలు విడుదల

## విడతలవారీగా 3 టీఎంసీలకు సంసిద్ధం

## డీకేకు సిఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు

ఎల్‌నినోతో ఏర్పడిన నీటిఎద్దడితో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన బాటపట్టిన జూరాల ఆయకట్టు రైతులకు కర్ణాటక ప్రభుత్వం నుంచి శుభవార్త అందింది. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల చర్చలతో నీటివిడుదలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదల చేయాలని సీఎం డీకే శివకుమార్ అధికారులను ఆదేశించారు. కర్ణాటక సర్కార్ సానుకూల స్పందనతో జూరాల కాల్వలకు అధికారులు సాగునీటిని విడుదల చేశారు. జూరాల ఆయకట్టు రైతులు, ఆందోళనలు, రాస్తారోకోలతో రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో..

## కేంద్ర ఎన్నికల సంఘంలో

# విభేదాలు?

- వార్తలను ఖండించిన అధికారులు
- ‘సర్’పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవమే
- దానిలో ఎలాంటి అనుమానాలొద్దు
- ఈసి జ్ఞానేశ్ కుమార్ కీలక ప్రకటన
- జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించండి
- వెంటనే తనను అరెస్ట్ చేయండి
- సర్ వివాదంపై విపక్షాల డిమాండ్




ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సహా ఎన్నికల సంఘం తీసుకున్న అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవంగానే జరిగాయని ఈసీ స్పష్టం చేసింది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పలు నిర్ణయాలపై రికార్డులో అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ వచ్చిన వార్తలను తోసిపుచ్చింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై తమ అభిప్రాయాలను మాత్రమే వెల్లడించారని, వాటిని కమిషన్ పరిశీలించిందని పేర్కొంది. ఇటీవల ‘ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ కథనం.. గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారని పేర్కొంది. తమకు సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకోవడం, ఓటర్ల పేర్ల చేర్పు, తొలగింపు వంటి అంశాలపై వారు అభ్యంతరాలు తెలిపినట్లు కథనం పేర్కొంది. ఎన్నికల సంఘం మాత్రం ఈ వాదనలను ఖండించింది.

మిగతా 12లో..

### బెంగాల్‌లో మళ్లీ ఎన్నికలు నిర్వహించండి..

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలి**

**సీఈసీపై విమర్శల నేపథ్యంలో మమత డిమాండ్**

**దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని వెల్లడి**

పశ్చిమ బెంగాల్‌లో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) వివాదం మరోసారి ముదురుతోంది. ‘సర్’ సహా ఓటర్ల తొలగింపు, చేర్పు వంటి కీలక నిర్ణయాలపై ఎన్నికల సంఘం కమిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారన్న

మిగతా 12లో..

### రిమ్స్ ఆసుపత్రి ఘటన

**సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో శిశువుల మరణంపై కేసును తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించింది. ఎస్ఎన్సీయూ వార్డులో విద్యుత్ వ్యవస్థ, ఫైర్ అలారం, ఫైర్ పరికరాలు,

మిగతా 12లో..



# నెరవేరిన ఉద్యోగుల కల!

## ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు..

## 3.64 శాతం, 2.74 శాతానికి అంగీకారం

## జీవోకు కేబినెట్ ఆమోదమే తరువాయి

## తుది అధికారిక ప్రకటనకై వెయిటింగ్

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ కరువు భత్యం (డీఏల) విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏ వాయిదాల్లో రెండు డీఏలను విడుదల చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. సెక్రటేరియట్‌లో ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)

మిగతా 2లో..

## డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణానికి ప్రభుత్వం

# కట్టుబడి ఉంది

## ఈగల్ ఫోర్స్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు



మాదకద్రవ్యాల నియంత్రణలో దేశంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తెలంగాణ ఈగల్ ఫోర్స్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. మాదకద్రవ్యాల విక్రయం, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలకు ఈగల్ ఫోర్స్ సాధించిన

మిగతా 2లో..

### అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు

**అధికారులకు సీఎం ఆదేశాలు**

తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో హామీ మేరకు అసైన్డ్ భూముల లబ్ధిదారులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని, ఇందుకోసం అవసరమైన కసరత్తు ప్రారంభించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సెక్రటేరియెట్‌లో జరిగిన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలుపై ఉన్నత స్థాయి కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అసైన్డ్ భూముల పరిరక్షణకు

మిగతా 2లో..

# అమెరికా ఉగ్రవాదానికి మా ప్రజలు బలి

- పిరికిపందల్లా మాపై దాడులు చేశారు
- ఇకపై మీ బెదిరింపులు కుదరవు
- మా ప్రతిఘటన ఇంకా పెరుగుతుంది
- ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్
- అమెరికాపై తీవ్రస్థాయిలో విమర్శలు
- ఐరాస వేదికగా ఇరాన్, అమెరికా కీలక భేటీ
- 3 గంటలపాటు ఒప్పందంపై చర్చలు
- హర్మూజ్ రీఓపెన్‌కు టెహ్రాన్ షరతులు



న్యూయార్క్‌లో జరుగుతోన్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా తమను అమెరికా అధ్యక్షుడు ఉగ్రవాదులంటున్నారని, కానీ, తాము వారిచేతుల్లోనే ఉగ్రవాద బాధితులమని వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 28న యుద్ధ తొలి రోజున హత్యకు గురైన ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ, అమెరికా దాడిలో మృతి చెందిన 150 మంది పాఠశాల విద్యార్థుల ఫోటోలను ఆయన ప్రదర్శించారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడి చేసినప్పుడే అత్యంత బలంతో ఇరాన్ తనను తాను రక్షించుకుందని పెజిష్కియాన్ స్పష్టం చేశారు. “ఎలాంటి చట్టబద్ధమైన ఆధారం లేదా కారణం లేకుండా మా గౌరవ సుప్రీం నేత హత్యకు గురైన ఇరాన్ నుంచి నేను వచ్చాను. ఒక పాఠశాలపై బాంబు దాడి జరిగిన ఇరాన్ నుంచి నేను వచ్చాను. ఈ పిల్లలను చూశారా? అమెరికా, ఇజ్రాయెల్ ఉపయోగించిన

మిగతా 2లో..

### ‘ఇంటి ముంగిటకే మీ సేవ సర్వీసులు’

**ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**మీసేవ పోర్టల్ ద్వారా స్లాట్ బుక్**

ఇంటి ముంగిటకే మీ సేవ సర్వీసులు పేరిట మీ సేవ డోర్ డెలివరీ సర్వీసెస్‌కు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ ఆర్టీసీ కల్యాణ మండలంలో మంత్రి దీనికి సంబంధించిన పోర్టర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసినా లేదా మీసేవ పోర్టల్ ద్వారా స్లాట్‌ను బుక్ చేసుకున్నట్లయితే మీ సేవ ఎగ్జిక్యూటివ్ ఇంటి వద్దకే

మిగతా 2లో..

### నకిలీ విల్లా వెంచర్ బిల్డర్‌పై తెలంగాణ రెరా కొరడా!

హైదరాబాద్, సెప్టెంబర్ 23, తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ మోసపూరిత బిల్డర్లపై తన ప్రతాపాన్ని చూపుతూ మరో సంచలన తీర్పు వెలువరించింది. సరైన అనుమతులు లేని విల్లా ప్రాజెక్ట్ పేరుతో ఓ అమాయక మహిళ నుంచి రూ. 79 లక్షలు భారీగా వసూలు చేసి,

మిగతా 2లో..

## ఎల్ నినో కాదు..

# కాంగ్-నినో

- కిరణ్ కుమార్ రెడ్డి మాటలు సిఎం ఆచరణ
- చెప్పినట్టు కరెంట్ లేకుండా రేవంత్ రెడ్డి
- 24 గంటలు కరెంట్ ఇచ్చి చూపించాం
- మేం చెప్పిందే యధాతథంగా సాగుతుంది
- కాంగ్రెస్ ఉంటే కరెంట్ ఉండదని చెప్పాం
- ఇప్పుడు ముమ్మాటికి అదే జరుగుతుంది
- రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేటీఆర్ ఖైరతాబాద్ వినాయకుడి దర్శనం



కాంగ్రెస్ ఎక్కడ ఉంటుందో అక్కడ ఉంటే కరెంట్ ఉండదు.. కాంగ్రెస్ కావాలా..కరెంట్ కావాలా..? అని మేం 2023 ఎన్నికల్లో మేం స్పష్టంగా చెప్పాం. ఇవాళ అదే జరుగుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. .. మేం చెప్పిందే యధాతథంగా జరుగుతుంది. కాంగ్రెస్ ఉంటే కరెంట్ ఉండదని చెప్పినమో కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది. కరెంట్ కోతలతో ఇవాళ ఈ ప్రాంతం ఆ ప్రాంతం కాదు..రాష్ట్రం మొత్తం అల్లాడిపోతా ఉంది.

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఊగిసలాటలో చమురు ధరలు

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ ఇరాన్ కీలక ప్రతిపాదన చేసింది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, దిగ్బంధనాన్ని ఎత్తివేస్తే ఏడు రోజుల్లో హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని తెలిపింది. ఈ విషయాన్ని ఓ సీనియర్ ఇరాన్ అధికారి వెల్లడించినట్లు రాయిటర్స్ తెలిపింది. మధ్యవర్తుల ద్వారా ఈ ప్రతిపాదనను అమెరికాకు చేరవేసినట్లు సమాచారం. అమెరికాతో చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు ఈ ప్రతిపాదనతో సంకేతాలు ఇచ్చింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా న్యూయార్క్‌లో మధ్యవర్తి దేశాలతో ఈ అంశంపై చర్చించాలని టెహ్రాన్ భావిస్తోంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య భేటీ ఉండబోదని ఇరాన్ అధికారి తెలిపారు. అయితే అమెరికా నిబద్ధత చూపితే ఒప్పందం దిశగా వెళ్లే అవకాశం ఉందన్నారు. హర్మూజ్ జలసంధికి సంబంధించిన సైనిక చర్యలను అమెరికా నిలిపివేయాలని ఇరాన్ కోరుతోంది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, ఇరాన్ పోర్టులపై ఆంక్షలు ఎత్తివేస్తే జలసంధిని తిరిగి తెరిచి చర్చలను కొనసాగిస్తామని టెహ్రాన్ చెబుతోంది. పోర్టులపై ఆంక్షలు ఇరాన్ ముడిచమురు ఎగుమతులు, సముద్ర రవాణాపై ప్రభావం చూపుతున్నాయి. చర్చలను పునరుద్ధరించేందుకు ఇరాన్ గతంలో ఏడు షరతులను కూడా వెల్లడించింది. హర్మూజ్ జలసంధి త్వరలో తెరుచుకునే అవకాశం ఉందన్న వార్తలతో అంతర్జాతీయ చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ చమురు ధర 99 డాలర్ల దిగువకు పడిపోయింది. బ్రెంట్ క్రూడ్ ధర సెషన్ గరిష్ఠ స్థాయి నుంచి 3.5 శాతానికి పైగా తగ్గగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 2.25 శాతం పడిపోయింది. హర్మూజ్ ద్వారా ముడిచమురు సరఫరాలో అంతరాయాలపై ఆందోళనలు తగ్గడంతో ధరలు దిగివచ్చాయి. మురు సరఫరా వ్యవస్థలో తలెత్తిన కీలక పరిణామాలు మరియు మౌలిక వసతులు నరుద్ధరించబడటమే ఈ లభ్యతకు, ఫలితంగా ధరల తగ్గుదలకు ముఖ్య కారణాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి దారులలో ???న సౌదీ అరేబియా తమ 'ఈస్ట్ వెస్ట్ ఆయిల్ పైప్‌లైన్' ద్వారా సరఫరాలను తిరిగి ప్రారంభించడం మార్కెట్లో సానుకూల వాతావరణాన్ని నింపింది. దీనికితోడు గత కొంతకాలంగా అంతరాయం ఏర్పడిన ఎర్ర సముద్రపు సరుకు రవాణా మార్గాల ద్వారా చమురు ఎగుమతులు మళ్లీ పునరుద్ధరించబడటం అంతర్జాతీయంగా చమురు కొరత భయాలను తొలగించింది. సరఫరా మార్గాలు సజావుగా మారడంతో క్రూడాయిల్ లభ్యత పెరిగి, అంతర్జాతీయ బెంచ్ మార్క్ లైన బ్రెంట్ మరియు డబ్ల్యూటీఐ ధరలు గణనీయంగా దిగిరావడానికి మార్గం సుగమమైంది. వారం రోజుల క్రితం మధ్యప్రాచ్యంలో క్షీణిస్తున్న భద్రతా పరిస్థితులు ,సరికొత్త పరిణామాలతో అమెరికా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఖతార్ మధ్యవర్తిత్వంతో అమెరికాతో యుద్ధాన్ని ముగించేందుకు తాము ఏడు ప్రధాన షరతులను ప్రతిపాదించినట్లు ఇరాన్ ప్రకటించింది. యుద్ధం పూర్తిగా నిలిచిపోవాలని, ఫ్రీజ్ చేసిన ఇరాన్ నిధులను విడుదల చేయాలని, అలాగే ఇరాన్ ఓడరేవులపై అమెరికా అమలు చేస్తున్న నావికా దిగ్బంధాన్ని ఎత్తివేయాలని టెహ్రాన్ డిమాండ్ చేస్తోంది. మరోవైపు, తాము సరికొత్త యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించామని, వాషింగ్టన్ కనుక పూర్తి స్థాయి యుద్ధానికే మొగ్గుచూపితే తాము సిద్ధమేనని ఇరాన్ హెచ్చరించింది. ఈ ఉద్రిక్తతల నీడలోనే యెమెన్‌లోని ఇరాన్ మద్దతుగల హూతీ రెబెల్స్ సౌదీ అరేబియాపై దాడులను తీవ్రతరం చేశారు. రాజధాని రియాద్‌లోని అత్యంత సున్నితమైన ప్రాంతాలతో పాటు యాన్బు లోని ప్రముఖ అరామ్‌కో చమురు నిల్వలపై బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు నిర్వహించినట్లు హూతీలు ప్రకటించారు. అయితే, ఈ దాడులను సౌదీ నేతృత్వంలోని కూటమి బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా క్షిపణులను గాలిలోనే ధ్వంసం చేశామని సౌదీ స్పష్టం చేసింది. పౌరులు, పౌరసౌకర్యాలపై హూతీలు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించిన కూటమి, తగిన రీతిలో బదులిచ్చే హక్కు తమకు ఉందని హెచ్చరించింది. ఈ ప్రాంతంలో క్షీణిస్తున్న భద్రతా పరిస్థితుల కారణంగా, మధ్యప్రాచ్యంలోని తొమ్మిది దేశాలలో ఉన్న అమెరికన్ పౌరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, గగనతల మూసివేతలు, విమానాల రాకపోకలు ఆగిపోయే పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని యూఎస్ విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు, సౌదీ అరేబియాను ఈ ప్రాంతీయ యుద్ధంలోకి అనవసరంగా లాగకూడదని టర్కీ అంటోంది. ఇటీవలే కుదిరిన మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్ నిబంధనల ప్రకారం సౌదీకి అవసరమైన సైనిక సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామని టర్కీ అంటోంది. మరో వైపు ట్రంప్ తన వారాంతాన్ని అత్యవసరంగా ముగించుకుని క్యాంపు డేవిడ్ కు చేరుకున్నారు. ఈ పరిణామాల మధ్యే దౌత్యపరమైన మంతనాలు కూడా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్ మినిస్టర్ మొహ్సిన్ నఖ్వీ టెహ్రాన్ వెళ్లనున్నారు. అయితే అమెరికా ప్రతిపాదనలకు సంబంధించిన ఎలాంటి అధికారిక సమాచారాన్ని ఆయన మోసుకొని రావడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఏది ఏమైనప్పటికీ, హూతీల క్షిపణి దాడులు, ఇరాన్-అమెరికా మధ్య నడుస్తున్న మాటల యుద్ధం, గ్లోబల్ షిప్పింగ్ రూట్లపై పెరుగుతున్న నీడలు మిడిల్ ఈస్ట్‌ను మరోసారి అత్యంత ప్రమాదకర అంచున నిలబెట్టాయి.

## నకిలీ విల్లా వెంచర్ బిల్డర్‌పై తెలంగాణ రెరా కొరడా!

మొదటిపేజీ తరువాయి..

ఆపై నిర్మాణం పూర్తి చేయకుండా చేతులెత్తేసిన ఓ కేటుగాడికి వ్యతిరేకంగా బాధితురాలికి అనుకూలంగా తీర్పునిచ్చింది. చట్ట నిబంధనలను ఉల్లంఘించి వినియోగదారులను మోసం చేసిన ఆ బిల్డర్‌కు భారీ జరిమానా విధిస్తూ రెరా కఠిన చర్యలు తీసుకుంది. ఎలాంటి చట్టపరమైన అనుమతులు, లేఅవుట్ అప్రూవల్స్ లేకపోయినా ఆకర్షణీయమైన ప్రకటనలతో సదరు బిల్డర్ విల్లా ప్రాజెక్ట్‌ను విక్రయిస్తున్నట్లు నమ్మించాడు. దీనిని నిజమని నమ్మిన బాధితురాలు విల్లా కొనుగోలు నిమిత్తం విడతలవారీగా మొత్తం రూ. 79 లక్షలను ఆ సంస్థకు చెల్లించింది. అయితే డబ్బులు తీసుకున్నప్పటికీ ప్రాజెక్ట్ పనులు ముందుకు సాగకపోగా, కనీస నిర్మాణాలు కూడా పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ వచ్చారు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రెరాను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదును అత్యంత సీరియస్‌గా పరిగణించిన టీఎస్‌రెరా అధికారులు ఇరువర్గాల వాదనలను విచారించి సమగ్ర దర్యాప్తు జరిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రాజెక్ట్ చేపట్టడం, డబ్బులు వసూలు చేసి మోసం చేయడం నిరూపితం కావడంతో రెరా చట్టం ప్రకారం బిల్డర్‌ను దోషిగా తేల్చారు. బాధితురాలి నుంచి వసూలు చేసిన అసలు మొత్తం రూ. 79 లక్షలను, ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా, ఆ మొత్తంపై కాలయాపన చేసినందుకు గాను వార్షికంగా 10.7 శాతం వడ్డీని కలిపి బాధితురాలికి తిరిగి చెల్లించాలని రెరా తన తీర్పులో తేల్చిచెప్పింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి వినియోగదారులను మోసగిస్తే చట్టపరంగా ఎంతటి కఠిన చర్యలు ఉంటాయో ఈ తీర్పు ద్వారా మరోసారి రుజువైంది. సోషల్ మీడియా ప్రకటనలు, అనుమతులు లేని ప్రీలాంచ్ వెంచర్లను గుడ్డిగా నమ్మి మోసపోవద్దని, రియల్ ఎస్టేట్ లావాదేవీల్లో కొనుగోలుదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఈ ఘటన హెచ్చరిస్తోంది

## అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు

మొదటిపేజీ తరువాయి..

ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించాలని, జిల్లాల్లో అసైన్డ్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించినట్లు సమాచారం.



# అమెరికా ఉగ్రవాదానికి మా ప్రజలు బలి



మొదటిపేజీ తరువాయి..

ఆయుధాలతో జరిగిన బాంబు దాడులలో ఈ పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. వారు అమాయకులు.. అమెరికా, ఇజ్రాయెల్ మాపై దాడి చేసినప్పుడు మాత్రమే ఇరాన్ అత్యంత శక్తితో ఆత్మరక్షణ చేసుకుంది.. మాపై ఆంక్షలు, ఒత్తిడి, బెదిరింపులను పెంచుతున్న కొద్దీ ప్రతిఘటన పెరుగుతుంది.. ఈ విషయాం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలుసుకోవాలి" పెజెష్కియన్ ధిక్కార స్వరం వినిపించారు. ఆంక్షలు, ఒత్తిళ్లు, బెదిరింపులు పెరిగినా ఇరాన్ ప్రజల ప్రతిఘటనే తప్ప తలవంచేది లేదని డొనాల్డ్ ట్రంప్‌నకు తేల్చిచెప్పారు. అంతేకాదు, తమ దేశంపై దాడికి హర్మూజ్ జలసంధిని ఉపయోగించుకోవడానికి అనుమతించబోమని ఉద్ఘాటించారు. ఈ క్రమంలో ఇంధన ధరల పెరుగుదల నేపథ్యాన్ని ప్రస్తావించారు. అయితే, ఇరాన్ అధ్యక్షుడు ప్రసంగిస్తున్న సమయంలో అమెరికా ప్రతినిధి సభ నుంచి బయటకు వెళ్లారు. దీనికి ముందు మంగళవారం నాడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై మరోసారి ఆయన బెదిరింపులకు దిగారు. టెహ్రాన్‌ను ఆర్థికంగాను దెబ్బతీశామని, ఇకపై వారు సరైన నిర్ణయం తీసుకుంటారని అన్న ట్రంప్.. మాట వినకుంటే సర్వనాశనం చేస్తామని హెచ్చరించారు. ఈ బెదిరింపులకు ఇరాన్ అధ్యక్షుడు అమెరికా గడ్డ నుంచే ట్రంప్‌నకు కౌంటర్ ఇవ్వడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు మమ్మల్ని ఉగ్రవాదులుగా అభివర్ణించారు. గత 2 శతాబ్దాలుగా ఇరాన్ ఏ దేశంపైనా, ఏ భూభాగంపైనా దాడి చేయలేదు, కానీ మమ్మల్ని మేం ఎప్పుడూ దృఢంగా రక్షించుకున్నాం. అయితే ఇప్పుడు ఆ ప్రాంతంలో అస్థిరతకు మేమే కారణమని మాపై ఆరోపణలు చేస్తున్నారు. మాపై ఉగ్రవాదం ముద్ర వేస్తున్నారు. వాస్తవానికి మేము ఉగ్రవాద బాధితులం. ఈ పరిణామాల కారణంగా, మమ్మల్ని మేం కాపాడుకునేందుకు ఎంచుకున్న మార్గానికి బలం అవసరమైంది. ఇతరులపై దాడి చేయడానికి లేదా ఆక్రమణకు పాల్పడటానికి మేం ఈ బలాన్ని కోరుకోవటం లేదు. ఆయుధాలతో సమాజాలను బెదిరించడానికి కాకుండా, మా ప్రగతి కోసమే మేం శక్తిని కోరుకుంటున్నాం.

భద్రత విషయంలో అందరితో సహకరించాలని భావిస్తున్నాం. గత 7నెలలుగా మా ప్రజలు తమ మాతృభూమికి మద్దతుగా ప్రతి రాత్రి వీధుల్లోకి వచ్చి ప్రదర్శన చేస్తున్నారు. ఇజ్రాయెల్, అమెరికా ద్వారా ఆయుధాలు, శిక్షణ పొందినవారు మా దేశ భద్రతకు విఘాతం కలిగించకుండా అడ్డుకునేందుకే మా ప్రజలు ఈ నిరసన తెలుపుతున్నారని అన్నారు. ప్రసంగం చివర్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించారు. "అమెరికా, ఇజ్రాయెల్ మాపై దాడి చేసింది. మా ప్రాంతాల్లోకి చొరబడి మా విశ్వవిద్యాలయాలు, మా ఆరోగ్య కేంద్రాలు, మా పాఠశాలలు, మా ఆసుపత్రులు, మా మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఇదంతా అంతర్జాతీయ చట్టానికి విరుద్ధం. బహుళ వార్‌హెడ్‌లు గల ఆయుధాలను ఉపయోగించి యునైటెడ్ స్టేట్స్ ఆ స్పోర్ట్స్ హాల్‌ను లక్ష్యంగా చేసుకుంది. వారు మా శాస్త్రవేత్తలను, పౌరులను హత్య చేశారు. నిజానికి, ఎలాంటి నేరాలు, పాపాలు చేయని అమాయక పిల్లలను బలి తీసుకున్నారు. తన అక్రమ లక్ష్యాలను సాధించడానికి ఒక దేశ జనాభాను బలి ఇవ్వాలని అమెరికా చూస్తోంది. సంప్రదింపులు, దౌత్యం, చర్చలకు సిద్ధంగా ఉన్నాం. బలప్రయోగం, బెదిరింపులను అంగీకరించం. ట్రంప్ సహా మమ్మల్ని బెదిరించాలని చూసే వాళ్లు ఇది అర్థం చేసుకోవాలి" అని అన్నారు.

మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ ఇరాన్‌తో కుదుర్చుకోవాల్సిన ఒప్పందానికి సంబంధించి అమెరికా ప్రత్యేక రాయబారులు ఇరాన్ ప్రతినిధులతో మంగళవారం చర్చలు జరిపారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా వెల్లడించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి బృందం, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి బృందంతో సమావేశమైందని ట్రంప్ స్పష్టం చేశారు. మంగళవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశం అనంతరం ట్రంప్ ఈ వివరాలను వెల్లడించారు. ఇరాన్‌తో ఈ సమావేశం దాదాపు మూడు గంటల పాటు జరిగిందని ట్రంప్ తెలిపారు. ఈ భేటీ అత్యంత సానుకూల వాతావరణంలో, విజయవంతంగా ముగిసిందన్నారు. ఇరాన్ ముందు రెండు మార్గాలు ఉన్నాయని ట్రంప్ చెప్పారు. ఇరాన్ సరైన నిర్ణయం తీసుకోకపోతే ఆ దేశం సర్వనాశనం తప్పదని, ఒకవేళ ఒప్పందానికి అంగీకరిస్తే ప్రపంచంలోనే గొప్ప దేశంగా ఎదిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఏదేమైనా ఇరాన్ అణ్వాయుధాలను కలిగి ఉండటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హర్మూజ్ పునరుద్ధరణ అంశం చర్చకు వచ్చింది. ఈ క్రమంలో హర్మూజ్ రీ ఓపెన్ చేయడానికి టెహ్రాన్ కొన్ని షరతులు విధించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. ఇంతకీ ఇరాన్ షరతులు ఏంటంటే, సముద్ర మార్గంలో విధించిన నావికా దిగ్బంధాన్ని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. విదేశీ బ్యాంకుల్లో స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను తక్షణమే విడుదల చేయాలని, అన్ని విధాలుగా యుద్ధాన్ని పూర్తిగా ముగించాలని ఇరాన్ షరతులు పెట్టింది. వీటికి అంగీకరిస్తే ఏడు రోజుల్లోనే హర్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని ఇరాన్ చెప్పినట్లు ఆ దేశ మీడియా రాసుకొచ్చింది. గత కొన్ని నెలలుగా అమెరికా- ఇరాన్ మధ్య చర్చలు పూర్తిగా స్తంభిపోయి, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లు దెబ్బతింటున్న తరుణంలో ఇరు దేశాల మధ్య చర్చలకు ఐరాస వేదిక మంచి అవకాశాన్ని కల్పించింది. ట్రంప్ తన ప్రసంగంలో ఇరాన్‌తో త్వరితగతిన ఒక ఒప్పందానికి వస్తామని చెప్పారు. కానీ, ఎంతమేరకు సాధ్యమవుతుందన్నది తెలియాల్సి ఉంది.

### డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణానికి ప్రభుత్వం

# కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి..

జాతీయ స్థాయి గుర్తింపు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ (ఎంఏటిఎఫ్) 3వ జాతీయ సదస్సులో ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అత్యుత్తమ అవార్డును అందుకోవడం రాష్ట్ర పోలీసు శాఖకు, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ అనుసరిస్తున్న సమర్థవంతమైన విధానాలకు ఈ జాతీయ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. మాదకద్రవ్యాల మహమ్మారిని అరికట్టడం కేవలం పోలీసు వ్యవస్థ బాధ్యత మాత్రమే కాదని, యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం ప్రతి కుటుంబం, ప్రతి పాఠశాల, ప్రతి సంస్థ, ప్రతి పౌరుడి సమిష్టి బాధ్యత అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. యువతే రాష్ట్రానికి, దేశానికి భవిష్యత్తు అని పేర్కొంటూ, మాదకద్రవ్యాల ప్రభావం నుంచి యువతను రక్షించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, డ్రగ్స్ విక్రయం, వినియోగంపై సమాచారాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. "'నషా ముక్త భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు తెలంగాణ నుంచి బలమైన అడుగు పడాలి. 2029 డిసెంబర్ నాటికి డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మించే దిశగా ఈగల్ ఫోర్స్ మరింత దృఢ సంకల్పంతో పనిచేయాలి" అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. మాదకద్రవ్యాలపై పోరాటాన్ని మరింత విస్తృతం చేస్తూ, యువతను చైతన్యపరచడం, డ్రగ్స్ అక్రమ రవాణా మరియు విక్రయాలపై ఉక్కుపాదం మోపడం, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం ద్వారా సురక్షితమైన, ఆరోగ్యకరమైన, డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## జూరాలకు జల సవ్వడులు

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్న చర్యలు ఫలితానిచ్చాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కీలకమైన జూరాల జలాశయం కింద కృష్ణా జలాలను విడుదల చేయాలని రాష్ట్ర మంత్రుల బృందం విజ్ఞప్తికి కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో మరోసారి భేటీ అయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీటి ఎద్దడిపై వివరించి నారాయణపూర్ నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని కోరారు. మంత్రుల విజ్ఞప్తికి శివకుమార్ అంగీకరించారు. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి కర్ణాటక సీఎంకు ఫోన్ చేసి జూరాల దిగువన ఉన్న అవసరాలను వివరించారు. నీటి నిల్వలు తగ్గిపోయిన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఎగువన ఉన్న ఆలమట్టి, నారాయణపూర్‌ల నుంచి నీటి విడుదలకు ఉన్న అవకాశాలపై చర్చించారు. రాష్ట్రం నుంచి మంత్రుల బృందాన్ని పంపుతున్నట్లు డీకేకు వివరించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా డీకేతో మాట్లాడారు. ఈ పరిణామాల నడుమ మంగళవారం బెంగళూరు వెళ్లిన మంత్రుల బృందం నీటివిడుదలపై కర్ణాటక సీఎంకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మరోసారి భేటీ అవుదామని డీకే సూచనతో మళ్లీ జరిగిన సమావేశంలో సానుకూల నిర్ణయం వెలువడింది. పాలమూరు రైతుల కోసం నీటి విడుదలకు అంగీకరించిన డీకే శివకుమార్‌కు తెలంగాణ ప్రజల తరఫున రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# నెరవేరిన ఉద్యోగుల కల!


మొదటిపేజీ తరువాయి..

సంజయ్ జాజు జరిపిన చర్చల్లో ఈ మేరకు అంగీకారం కుదిరినట్లు సమాచారం. రెండు డీఏల్లో ఒకటి 3.64 శాతం, మరొకటి 2.74 శాతం చొప్పున ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే తుది అధికారిక ఉత్తర్వులకు కేబినెట్ ఆమోదం కావాల్సి ఉంది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా సచివాలయంలో సీఎస్‌తో జరిగిన సమావేశంలో పెండింగ్‌లో ఉన్న డీఏలతో పాటు రెండో పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపు వంటి అంశాలను ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించారు. ఇటీవలి కాలంలో ఉద్యోగ సంఘాలు పెండింగ్ డీఏలు, పీఆర్సీ, బిల్లుల పరిష్కారంపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. మొత్తం 5 పెండింగ్ డీఏలను విడుదల చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరగా.. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 2 డీఏల విషయంలో సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇందులో మొదటి డీఏ 3.64 శాతం, రెండో డీఏ 2.74 శాతంగా ఉంటాయి. దీంతో రెండు డీఏల ద్వారా ఉద్యోగుల వేతనాల్లో కరువు భత్యం భాగం పెరగనుంది. ఈ చర్చల్లో కుదిరిన అవగాహన ప్రకారం.. ఒక డీఏను రాబోయే అక్టోబర్ నెల జీతంతో కలిపి చెల్లించే ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. మరో డీఏను ఉగాది సందర్భంగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు ఉద్యోగ సంఘాల వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ చెల్లింపుల షెడ్యూల్‌కు సంబంధించిన తుది నిర్ణయం అధికారిక ఉత్తర్వులు వెలువడిన తర్వాతే స్పష్టం అవుతుంది.

ప్రస్తుతం రెండు డీఏల విషయంలో ప్రభుత్వ స్థాయిలో అంగీకారం వచ్చినప్పటికీ.. కేబినెట్ ఆమోదం తర్వాతే తుది నిర్ణయం అధికారిక రూపం దాల్చనుంది. అందువల్ల ఉద్యోగులు కేబినెట్ నిర్ణయం.. ఆ తర్వాత జారీ అయ్యే ఉత్తర్వుల కోసం ఎదురుచూడాల్సి ఉంటుంది. ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్లు కేవలం డీఏలకే పరిమితం కాలేదు. రెండో పీఆర్సీని అమలు చేయడం, పీఆర్సీ నివేదికను త్వరగా అందుబాటులోకి తీసుకురావడం, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానంపై నిర్ణయం తీసుకోవడం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల బిల్లులను విడుదల చేయడం వంటి అంశాలను కూడా సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నాయి. గతంలో ఉద్యోగ సంఘాలు కనీసం మూడు పెండింగ్ డీఏలైనా విడుదల చేయాలని కోరినట్లు నివేదికలు వెల్లడించాయి. పీఆర్సీ విషయంలోనూ ఉద్యోగ వర్గాల్లో ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. రెండో పీఆర్సీని 2023 జూలై 1వ తేదీ నుంచి వర్తింపజేయాల్సి ఉందని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. పీఆర్సీ నివేదిక త్వరగా సమర్పించాలని సంఘాల నేతలు ఇప్పటికే కమిషన్ చైర్మన్‌ను కోరారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని ఈ సమావేశం మరోసారి చూపించిందని చర్చల తర్వాత ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిందని.. మిగిలిన అంశాలపైనా పరిష్కార మార్గాలు చూపుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

### ఎల్ నినో కాదు..

# కాంగ్-నినో



మొదటిపేజీ తరువాయి..

దీనిక్కారణమేందో నేను చెప్పే ప్రయత్నం చేస్తాను. కానీ ఒక్కసారి మీకు ముందుగా రాష్ట్రంలోని పరిస్థితి కూడా చెప్పాలి. రాష్ట్రంలోని వివిధ పేపర్లు వాటిలో వచ్చిన రైటప్స్ మీరు చూసినట్లైతే.. ఇది ఆంధ్రజ్యోతి పత్రిక.. "పొద్దున రాత్రి కరెంట్ కోతలు రాష్ట్రమంతటా.. త్రీ ఫేజ్ 2 గంటలు, టూ ఫేజ్ గంటన్నర నిలిపివేత.. రైతులు, సామాన్య ప్రజలు ఇబ్బంది..' మన ఆంధ్రప్రభ.. 'భయపెడుతున్న విద్యుత్ సంక్షోభం, అన్ని రంగాల్లో ఇప్పటికే కోతల మోతా, వ్యవసాయం పైన సౌర్య విద్యుత్ అండ పగటికే' ఈ టైప్‌లో వాళ్లు రాశారన్నారు. ఆ తర్వాత ఈనాడు 'వరి రైతుకు కరెంట్ కోత' అంటూ వ్యవసాయ రంగంలో ఎంత కరెంట్ సంక్షోభం ఉందో చాలా వివరంగా ఈనాడు పత్రికలో ఫొటోలతో సహా వాళ్లు రాశారన్నారు కేటీఆర్. సోషల్ మీడియాలో 1980'ం ట్రెండ్ నడుస్తుంది.. తెలంగాణలో 1980'ం రోజుల్లో కరెంట్ కోతలతో రైతులు అవస్థలు పడినట్లు ఇప్పుడు అవస్థలు పడుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ప్రతి చోట కరెంట్ కోతలు ఉన్నాయని రోజూ పత్రికల్లో వస్తున్నాయి. వీటి మీద సబ్‌స్టేషన్‌ల దగ్గరికి వెళ్లి చెక్ చేస్తే 6 గంటలకు మించి కరెంట్ ఇవ్వడం లేదన్నారు కేటీఆర్. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ వస్తే కరెంట్ ఉండదని అన్నాడు. కానీ తెలంగాణ తెచ్చి 24 గంటలు కరెంట్ ఇచ్చి చూపించాం.. మళ్లీ ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి చెప్పినట్లు రేవంత్ రెడ్డి కరెంట్ లేకుండా చేస్తున్నాడన్నారు.

## ఫీజు చెల్లించలేదని సర్టిఫికేట్స్ అపొద్దు

మొదటిపేజీ తరువాయి..

ఆదేశాలు జారీ చేశారు. జాహ్నవి డిగ్రీ కాలేజీలో చదివిన ఇద్దరు విద్యార్థులు తెలంగాణ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ 2026 రెండో విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనాలని భావించారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను సమర్పించాల్సి ఉంది. అయితే.. ఫీజులు బకాయి ఉన్నాయనే కారణంతో కాలేజీ యాజమాన్యం విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను తిరిగి ఇవ్వలేదని వారు కోర్టును ఆశ్రయించారు. సర్టిఫికెట్లు లేకపోవడం వల్ల ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థుల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై విచారణ సందర్భంగా విద్యార్థుల సర్టిఫికెట్లను తిరిగి ఇవ్వాలని కోర్టు గతంలోనే ఆదేశించిన విషయాన్ని ప్రస్తావించింది. అయితే ఆ ఆదేశాలను కాలేజీ యాజమాన్యం అమలు చేయలేదని విద్యార్థుల తరఫు న్యాయవాది తెలిపారు. కోర్టు ఉత్తర్వులను కాలేజీ యాజమాన్యానికి అందజేసేందుకు రెండు వేర్వేరు సందర్భాల్లో ప్రయత్నించినప్పటికీ.. వారు వాటిని స్వీకరించడానికి, అమలు చేయడానికి నిరాకరించారని కోర్టుకు వివరించారు. మరోవైపు ఉన్నత విద్యాశాఖ తరఫు న్యాయవాది ఈ వ్యవహారంపై కోర్టుకు వివరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్న విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయవద్దని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇప్పటికే కాలేజీలకు సూచనలు జారీ చేసిందని తెలిపారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. ఇద్దరు విద్యార్థుల ఒరిజినల్ విద్యా ధ్రువపత్రాలను తిరిగి ఇవ్వాలని జాహ్నవి డిగ్రీ కాలేజీని ఆదేశించింది. విద్యార్థులు తమ ఉన్నత విద్యా అవకాశాలను కొనసాగించేందుకు అవసరమైన సర్టిఫికెట్లు అందుబాటులో ఉండాల్సిన అవసరాన్ని ఈ కేసు మరోసారి స్పష్టం చేసింది.

## న్యూక్లియర్ ఫ్యూజన్‌లో భారత్ ముందడుగు


మొదటిపేజీ తరువాయి..

పనిచేస్తుంది. టోకామాక్‌లోని అత్యంత వేడి ప్లాస్మాను మరింత వేడి చేయడానికి ఈ కొత్త పరికరం ఉపయోగపడుతుంది. స్టడీ స్టేట్ సూపర్‌కండక్టింగ్ టోకామాక్(సాు-1) అనే పరికరం, నియంత్రిత పద్ధతుల్లో సూర్యుడిపై జరిగే న్యూక్లియర్ ఫ్యూజన్ ప్రక్రియను నిర్వహిస్తుంది. టోకామాక్‌లోని బలమైన అయస్కాంత క్షేత్రం ప్లాస్మాను నియంత్రిస్తుంది. తాజా పరిశోధనల్లో ప్లాస్మా ఉష్ణోగ్రత 20 కోట్ల డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా చేరింది. ఇది సూర్యుడి కేంద్రంలో ఉత్పత్తి అవుతున్న వేడి కన్నా దాదాపు 10-20 రెట్లు ఎక్కువ. గైరో ట్రాన్ అనేది అధిక ఫ్రీక్వెన్సీ మైక్రోవేవ్ శక్తిని ఉత్పత్తి చేసే ప్రత్యేక పరికరం. ఈ శక్తిని టోకామాక్‌లోని ప్లాస్మాలోకి పంపించడం ద్వారా దాని ఉష్ణోగ్రతను మరింత పెంచుతారు. సాు-1లో ఇంతకుముందు 42 గిగాహెర్ట్జ్ జైరోట్రాన్ వ్యవస్థను ఉపయోగించారు. ఇప్పుడు ఏర్పాటు చేసిన 82.6 గిగాహెర్ట్జ్ వ్యవస్థ అధిక సామర్థ్యంతో ప్లాస్మాను వేడి చేయడానికి సహాయపడుతుంది. ఫ్యూజన్ ప్రక్రియలో ప్లాస్మాను అత్యంత వేడికి చేర్చడమే కాకుండా, దానిని తగిన సమయం పాటు స్థిరంగా ఉంచడం కూడా అత్యంత కీలకం. కొత్త గైరో ట్రాన్ ఈ ప్రయోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సైంటిస్టులకు ఉపయోగపడింది. ఫ్యూజన్ (కేంద్ర సంలీన చర్య) ముఖ్యంగా సూర్యుడి వంటి నక్షత్రాల్లో జరుగుతుంది. దీని వల్ల అపారమైన శక్తి వెలువడుతుంది. స్వచ్ఛమైన భారీ స్థాయిలో శక్తిని అందించగల సామర్థ్యం దీని సొంతం. ఇందులో హైడ్రోజన్ ఐసోటోపులను ఇంధనంగా ఉపయోగించే అవకాశం ఉంది. హైడ్రోజన్ ఐసోటోపులు ఢీకొని హీలియంగా మారి, భారీ శక్తి విడుదల అవుతుందిప్రస్తుతం సాంప్రదాయ అణు విద్యుత్ కేంద్రాల్లో జరిగే న్యూక్లియన్ ఫిజన్(కేంద్ర విచ్ఛత్తి చర్య) వల్ల యురేనియం లేదా ప్లూటోనియం ఢీకొట్టుకోవడం వల్ల చిన్న కేంద్రకాలుగా విడిపోతుంది. దీని వల్ల శక్తి విడుదల అవుతుంది. ఫిషన్‌తో పోలిస్తే ఫ్యూజన్ చర్యలో దీర్ఘకాలికంగా నిల్వ చేయాల్సిన రేడియోధార్మిక వ్యర్థాల సమస్య తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. తక్కువ ఇంధనంతో భారీ శక్తిని ఉత్పత్తి చేయవచ్చు. అణు రియాక్టర్లలో న్యూక్లియన్ ఫిషన్ చర్య ఒక విచ్ఛత్తి మరో విచ్ఛత్తికి దారి తీసే చైన్ రియాక్షన్ ఉంటుంది. ఫ్యూజన్‌లో ప్లాస్మా పరిస్థితులు కొనసాగకుంటే ఫ్యూజన్ చర్య వెంటనే స్వయంగా ఆగిపోతోంది. దీని వల్ల పెద్ద ప్రమాదాలు ఉదాహరణకు చెర్నో బిల్ వంటి ప్రమాదాలు ఉండవు. ఫ్యూజన్ చర్యలో విడుదలయ్యే హీలియం రేడియో యాక్టివ్ కాదు. అణు వ్యర్థాల సమస్యే ఉండదు.

## 'ఇంటి ముంగిటకే మీ సేవ సర్వీసులు'

మొదటిపేజీ తరువాయి..

వస్తారని పేర్కొన్నారు. ఇంటి వద్దనే జనన లేదా మరణ ధృవీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస సర్టిఫికెట్లు, ఈసీ కాపీలు, పోలీసు శాఖ సేవలు, ఐజీఆర్ఎస్ రిజిస్ట్రేషన్లు ఇలా మీ సేవ ద్వారా అందించే అన్ని ముఖ్యమైన పౌర సేవల డెలివరీ చేస్తారని మంత్రి వివరించారు. ఇందుకోసం 70 మందికి పైగా మీ సేవ ఏజెంట్లు, మీ సేవ వీఎల్ఈలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. తొలి దశలో క్యూర్ ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తామని మంత్రి వివరించారు.



## శ్రీ శివాజీ మున్నూరు కాపు యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం




మామడ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) : మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో శ్రీ శివాజీ మున్నూరు కాపు యూత్ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామ ప్రజల కోసం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత, భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సేవాభావంతో అన్నదానం నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చే విషయమని తెలిపారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీ శివాజీ మున్నూరు కాపు యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## నిమజ్జనోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా




**మంచిర్యాల, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** గణపతి నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బుధవారం గోదావరిఖని గోదావరి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన పాయింట్‌ను కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి సీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లు, గణేష్ శోభాయాత్ర మార్గం, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, మున్సిపల్, సింగరేణి తదితర ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా డీజేలు వినియోగించడాన్ని పూర్తిగా నిషేధించినట్లు సీపీ స్పష్టం చేశారు. నిమజ్జనోత్సవం సందర్భంగా పోలీసుల సూచనలు, నిబంధనలను గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

గణపతి శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను మత సామరస్యానికి ప్రతీకగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సింగరేణి, మున్సిపల్ శాఖల అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్‌గా రాథోడ్ రమేష్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెం బర్ 23, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా డీఆర్వో రాథోడ్ రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరిం చిన అనంతరం పలువురు జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు రాథోడ్ రమేష్‌ను మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలనలోని వివిధ అంశాలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన కార్యక్రమాలపై అధికారులు ఆయనకు వివరాలు అందజేశారు. కార్యక్రమంలో డీపీఆర్వో విష్ణువర్ధన్, సివిల్ సప్లై డీఎస్ఓ రాజేందర్, డీఎం సుధాకర్, ఏఓ ప్రవీణ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు




**మంచిర్యాల, 23, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డు సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 24, 25 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పత్తి సునీత తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థినులు బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ (ఎంఎస్‌డీఎస్), బీఎస్సీ (బీజెడ్‌సీ), బీఎస్సీ (ఎంజెడ్‌సీ), బీకాం (బీఏ), బీకాం (సీఏ), బీఏ (హెచ్‌ఈపీ) కోర్సుల్లో మిగిలి ఉన్న సీట్లకు నేరుగా కళాశాలలో అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. అడ్మిషన్ కోసం పదో తరగతి మెమో, ఇంటర్మీడియట్ మెమో, 2026 జనవరి తర్వాత పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ జిరాక్స్, ఇంటర్మీడియట్ టీసీ ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని సూచించారు. ఆసక్తి ఉన్న విద్యార్థినులు ఈ నెల 24, 25 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నేరుగా కళాశాలకు హాజరై స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ (దోస్త్) వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## శోభయమానంగా ముగిసిన భైంసా గణేష్ శోభాయాత్ర

- "హిందూ--ముస్లిం భాయ్ భాయ్" నినాదాలతో మారుమ్రోగిన గణేష్ శోభాయాత్ర
- భైంసాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జన శోభాయాత్ర
- భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా భైంసా మండల కేంద్రంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభాయాత్ర మంగళవారం భక్తిశ్రద్ధలు, ఉత్సాహం మధ్య ప్రశాంతంగా ముగిసింది. "హిందూ--ముస్లిం భాయ్ భాయ్" నినాదాలతో మతసామరస్యం, సోదరభావాన్ని చాటుతూ ప్రజలు శోభాయాత్రలో పాల్గొన్నారు.

పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు తరలివచ్చిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల భైంసా పట్టణంలోని శోభాయాత్ర మార్గాలను స్వయంగా పరిశీలిస్తూ భద్రతా ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

శోభాయాత్ర మార్గంలో పోలీసు సిబ్బంది విధులు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలను పరిశీలించిన ఎస్పీ, అధికారులు మరియు సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. నిమజ్జన ఘాట్‌తో పాటు ప్రధాన కూడళ్ళ, శోభాయాత్ర మార్గాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ పోలీసులు విధులు నిర్వహించారు. ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించి నిబంధనలు పాటించడంతో శోభాయాత్ర సజావుగా కొనసాగింది. భైంసా పట్టణంలో మతసామరస్యం, సోదరభావం వెల్లివిరిసేలా ప్రజలు పరస్పరం సహకరించుకోవడం అభినందనీయమని పోలీస్ శాఖ పేర్కొంది. నిమజ్జన బందోబస్తులో విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన భైంసా ప్రజలకు, గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీస్ శాఖ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## వరి ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలి

- డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియలు వెంటనే పూర్తి చేయాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) :** వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని జిల్లాల్లో అధికారులు తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం వ్యవసాయ శాఖ కార్యదర్శి, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులతో హైదరాబాదు నుంచి వరి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు, డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ (ఫార్మర్ ఐడీ నమోదు) ప్రక్రియలపై ఇతర ఉన్నతాధికారులతో కలిసి విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోలుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. తగినన్ని లారీలు, టార్పాలిన్ లు, గన్నీ సంచులు, హమాలీలు, సామాగ్రి సమకూర్చుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు.

ప్రభుత్వం నిర్ణయించిన ఏడు రకాల సన్న వరి వడ్లు పండించిన రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందిస్తామన్నారు. రికార్డుల ప్రకారం 10 లక్షల 50 వేలకు పైగా రైతులు దాదాపు 34 లక్షల 84 వేల ఎకరాల్లో సన్న వరి రకాలు సాగు చేశారని అన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియలు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ ద్వారా రైతులకు వ్యవసాయ సంబంధిత అనేక అంశాల్లో ఉపయోగాలు ఉంటాయన్నారు. డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహణలో గ్రామీణ స్థాయిలో స్థానికంగా వ్యవసాయ అంశాలపై అవగాహన ఉన్న వారిని వాలంటీర్లుగా నియమించుకోవాలని పేర్కొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వేల వివరాలను జిల్లాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.



జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్ పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో ఆయన మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

జిల్లాలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ వివరాలను సమీక్షించారు. మిగిలిన రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే ను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు.

ఈ వీసీలో జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, వ్యవసాయ అధికారి సుజాత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ నిర్వహణపై ఫిర్యాదు



- లేఅవుట్, డీటీసీపీ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారంటూ ఆరోపణలు
- గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చినా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్న
- విద్యుత్ కనెక్షన్ మంజూరుపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ నిర్వహణపై మండల కేంద్రానికి చెందిన మండోకర్ అనిల్ గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫంక్షన్ హాల్‌కు అవసరమైన అనుమతులు, లేఅవుట్, డీటీసీపీ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారంటూ ఆరోపిస్తూ గ్రామపంచాయతీ సర్పంచ్ సతీష్, కార్యదర్శి శివకుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

**గతంలో రెండుసార్లు నోటీసులు**? : సదరు ఫంక్షన్ హాల్ విషయంలో గతంలోనే గ్రామపంచాయతీ అధికారులు రెండుసార్లు నోటీసులు జారీ చేసినట్లు అనిల్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం లేదా నిర్వహణ ఉన్నట్లు గుర్తించి నోటీసులు ఇచ్చినట్లయితే, ఆ తర్వాత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారనే విషయం స్పష్టం చేయాలని కోరారు. నోటీసులు జారీ చేసినా ఫంక్షన్ హాల్ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లయితే, గ్రామపంచాయతీ అధికారులు ఎందుకు తదుపరి చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

**అనుమతులు లేకపోతే విద్యుత్ మీటర్ ఎలా? :** ఫంక్షన్ హాల్‌కు అవసరమైన అనుమతులు లేవని తాము ఆరోపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ కనెక్షన్ మంజూరైన విధానంపైనా విచారణ జరపాలని అనిల్ కోరారు. విద్యుత్ మీటర్ మంజూరు సమయంలో ఏ పత్రాలు సమర్పించారు? సంబంధిత శాఖల అనుమతులు పరిశీలించారా? స్థానిక సంస్థ అనుమతులు ఉన్నాయా? అనే అంశాలను అధికారులు పరిశీలించాలని కోరారు. కేవలం విద్యుత్ కనెక్షన్ ఉండటం వల్ల భవన నిర్మాణానికి లేదా ఫంక్షన్ హాల్ నిర్వహణకు అన్ని అనుమతులు ఉన్నట్లుగా భావించరాదని, ప్రతి శాఖ పరిధిలోని నిబంధనలను అధికారులు పరిశీలించాలని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలి ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ నిర్మాణం, నిర్వహణకు సంబంధించి గ్రామపంచాయతీ రికార్డులు, లేఅవుట్ అనుమతులు, డీటీసీపీకి సంబంధించిన పత్రాలు, నిర్మాణ అనుమతులు తదితర అంశాలను అధికారులు పరిశీలించాలని అనిల్ కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం లేదా నిర్వహణ జరుగుతున్నట్లు అధికారుల విచారణలో తేలితే సంబంధిత బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రజలకు సమాధానం చెప్పాలి :** గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు ఫంక్షన్ హాల్‌పై తీసుకున్న చర్యలేమిటో గ్రామపంచాయతీ అధికారులు ప్రజలకు తెలియజేయాలని అనిల్ కోరారు. నోటీసుల అనంతరం సమస్య పరిష్కరించబడిందా? అనుమతులు పొందారా? లేకపోతే తదుపరి చర్యలు ఎందుకు తీసుకోలేదు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జాతీయ రహదారి పక్కన ఫంక్షన్ హాల్ నిర్వహణకు సంబంధించి రహదారి భద్రత, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు, పార్కింగ్, ప్రజల భద్రత తదితర అంశాలను కూడా సంబంధిత అధికారులు పరిశీలించాలని కోరారు. ఫంక్షన్ హాల్‌కు వచ్చే వాహనాల కారణంగా జాతీయ రహదారిపై ఎలాంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయో కూడా అధికారులు పరిశీలించాలని పేర్కొన్నారు.

**ఫంక్షన్ హాల్‌ను ఎప్పుడు తొలగిస్తారు? :** అనుమతులు లేవని అధికారులు నిర్ధారిస్తే, గతంలో ఇచ్చిన నోటీసుల ఆధారంగా తదుపరి చర్యలు ఎప్పుడు చేపడతారో స్పష్టం చేయాలని అనిల్ ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం ఉన్నట్లయితే దానిని తొలగించే చర్యలు ఎప్పుడు చేపడతారో గ్రామపంచాయతీ అధికారులు వెల్లడించాలని కోరారు. నోటీసులు ఇచ్చి కాలం గడుస్తున్నా చర్యలు లేకపోవడంతో ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.

ఈ వ్యవహారంపై గ్రామపంచాయతీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని అనిల్ కోరారు. అలాగే అవసరమైతే డీటీసీపీ, విద్యుత్, రెవెన్యూ తదితర సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పూర్తి స్థాయి పరిశీలన చేపట్టాలని డిమాండ్ చేశారు. అయితే ఫంక్షన్ హాల్‌కు సంబంధించిన అనుమతులు, విద్యుత్ కనెక్షన్ మంజూరు విధానం, గతంలో జారీ చేసిన నోటీసులపై అధికారిక రికార్డులు మరియు ఫంక్షన్ హాల్ నిర్వాహకుల వివరణ వెలువడిన తర్వాతే పూర్తి వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## సింగరేణి లాభాల్లో విశ్రాంత ఉద్యోగులకు వాటా ఇవ్వాలి

యాజమాన్యానికి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్



**మంచిర్యాల, 23, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) :** సింగరేణికి 2025--26 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో బొగ్గు పెన్షనర్లకు కూడా వాటా చెల్లించాలని తెలంగాణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఈ మేరకు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, మృత్యువు గృహాలుగా భావించే బొగ్గు గనుల్లో 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రాణాలను సైతం పణంగా పెట్టి, తమ యవ్వనాన్ని, శక్తిసామర్థ్యాలను సింగరేణి తల్లికి ధారపోసి సంస్థ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన విశ్రాంత ఉద్యోగులను విస్మరించరాదన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు కృషి చేసి, సింగరేణి సంస్థ నేడు వేల కోట్ల రూపాయల లాభాలు ఆర్జించే స్థాయికి చేరుకోవడంలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు.

సింగరేణి అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసి పదవీ విరమణ పొందిన బొగ్గు పెన్షనర్లకు కూడా 2025--26 ఆర్థిక సంవత్సరంలో సంస్థ ఆర్జించిన లాభాల్లో వాటా అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి, డైరెక్టర్ (ఫైనాన్స్) గౌతమ్ పొట్రు, సింగరేణిలోని ఐదు జాతీయ కార్మిక సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం "జై సింగరేణి.. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి.. సింగరేణి అమరవీరులకు జోహార్లు" అంటూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, ఉపాధ్యక్షులు ఏ. గంగయ్య, బూర్ల జ్ఞాని, నాయకులు పి. రాంరెడ్డి, ఏ. అంజన్న, సత్యనారాయణరావు, గుజ్జ చందు, సంగెం రాంచందర్, గజెల్లి సుదర్శన్, బ్రహ్మచారి, రాజలింగు, కాటం లక్ష్మణ్, ఎన్. సదాశివచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ఆయుర్వేదం ఎంతో దోహదం

అదనపు కలెక్టర్ చంద్రయ్య ఐఏఎస్



**మంచిర్యాల, 23, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఆయుర్వేద వైద్య విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య సూచించారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఆయుర్వేద వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఆయుర్వేద ఆసుపత్రుల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయుర్వేద మందులతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, "ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఆయుర్వేదంతో" అనే నినాదంతో జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం జీవనశైలిలో వచ్చిన మార్పుల కారణంగా బీపీ, షుగర్, క్యాన్సర్, జీర్ణాశయ సంబంధిత వ్యాధులతో పాటు అనేక అసంక్రమణ వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. ఇటువంటి వ్యాధుల నివారణ, నియంత్రణలో ఆయుర్వేద విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మన చుట్టుపక్కల సహజంగా లభించే ఔషధ మొక్కలు, పదార్థాలతో ఆయుర్వేద వైద్య విధానాన్ని మన ఋషులు అందించారని వివరించారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పౌష్టికాహారం తీసుకోవడం, క్రమబద్ధమైన జీవన విధానాన్ని పాటించడం, ప్రతిరోజూ వ్యాయామం, యోగా, ధ్యానం చేయడం, మంచి అలవాట్లను అలవర్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

అధికారులు మాట్లాడుతూ అల్లోపతి వైద్యంతో పాటు అవసరమైన సందర్భాల్లో ఆయుర్వేద వైద్య సేవలను కూడా ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలోని 12 ఆయుర్వేద ఆసుపత్రుల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయుర్వేద వైద్య విధానం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, వృద్ధులు, చిన్నారులు ప్రయోజనం పొందవచ్చని పేర్కొన్నారు. అయితే ఆయుర్వేద మందులను వైద్యుల సలహా మేరకే వినియోగించాలని సూచించారు. మన పెద్దలు అందించిన ఆయుర్వేద వైద్య విధానాన్ని పరిరక్షించడంతో పాటు, ప్రజల్లో దీనిపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయుర్వేద వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాస్, జిల్లా ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ నీరజ, జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్ రాథోడ్, వైద్యులు డాక్టర్ సంజయ్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శృతి, వైద్య సిబ్బంది, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా సదరం క్యాంపులో సికిల్ సెల్ ఎనీమియా పరీక్షల కోసం వచ్చిన వారికి, వారి తల్లిదండ్రులకు ఆయుర్వేద వైద్య విధానం, దాని ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.



## ఎంబిబిఎస్ సీటు సాధించిన వెన్నెల

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23:
జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం తూముకుంట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబనికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు చిట్టెం కిష్టన్న లలిత కుమార్తె చిట్టెం వెన్నెల తన ప్రతిభతో సత్తా చాటింది.ఇటీవల నిర్వహించిన నీట్ వైద్య విద్య ప్రవేశ



పరీక్షలో 4459 స్టేట్ ర్యాంక్ సాధించి,మొదటి దశ కౌన్సెలింగ్‌లో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు,ఎన్నో కష్టాలు ఎదురైనా చదువులో వెనుకడుగు వేయకుండా పట్టుదలతో ముందుకు సాగిన వెన్నెల ఈ విజయాన్ని సాధించింది.తన కృషితో వైద్య విద్యలో అడుగుపెట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆడపిల్లల చదువుపై ఉన్న సామాజిక ఆలోచనలను అధిగమిస్తూ వెన్నెల సాధించిన విజయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. భవిష్యత్తులో ఎంబిబిఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసి,గ్రామీణ నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.

## జూరాల నీటి కోసం బీఆర్ఎస్ పోరాటం ఫలించింది!

### రైతుల ఆందోళనతో కుడి కాలువలకు సాగునీటి విడుదల
### బాసు హనుమంతు నాయుడు

గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23:
జూరాల ప్రాజెక్టు కుడి కాలువ నుంచి రైతులకు సాగునీరు విడుదల చేయడంపై బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పోరాటం ఫలితంగానే ప్రభుత్వం నీటిని విడుదల చేసిందని ఆయన పేర్కొన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బాసు హనుమంతు నాయుడు



మాట్లాడుతూ..జూరాల నుంచి నీరు అందక పంటలు ఎండిపోతున్న పరిస్థితుల్లో రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటానికి దిగిందన్నారు.వేలాది మంది రైతులతో ఆందోళనకు సిద్ధమైన తనను పోలీసులు గృహనిర్బంధం చేసినప్పటికీ,పార్టీ శ్రేణులు,మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల ఆధ్వర్యంలో రైతులు దాదాపు ఆరు గంటల పాటు రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారని తెలిపారు.
"పోరాటం నేపథ్యంలో ప్రభుత్వం జూరాల కుడి కాలువలకు నీటిని విడుదల చేసిందని, ఇది రైతుల విజయమని అన్నారు. రైతుల హక్కుల కోసం ప్రశ్నించేది,తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడేది బీఆర్ఎస్ పార్టీనే అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, అల్లపాడు ప్రతాప్, చక్రిధర్ రెడ్డి,వెంకటేష్ నాయుడు,మోనేష్ మరోజు,శ్రీ రాములు, డ్యామ్ శ్రీను,మాలిక్, వెంకటేష్ యాదవ్, గంగాధర్,అరవింద్, రవి,వీరేష్,భాస్కర్, మహేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలంపూర్‌కు 14 కొత్త రేషన్ షాపులు డీలర్ల నియామకం

### పూర్తి లబ్ధిదారులకు మరింత చేరువ కానున్న రేషన్ సేవలు
### రేషన్ కోసం ఇక దూరం వెళ్లాల్సిన అవసరం లేదు

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23:
అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు రేషన్ సరుకుల పంపిణీని మరింత సులభతరం





చేసేందుకు 14 కొత్త రేషన్ షాపులను ఏర్పాటు చేసి డీలర్ల నియామక ప్రక్రియను పూర్తి చేసినట్లు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్‌కుమార్ తెలిపారు.సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో చర్చించి ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా కొత్త రేషన్ షాపుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.నియామక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించిన అనంతరం ఎంపికైన డీలర్లకు బుధవారం శాంతినగర్‌లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.కొత్త రేషన్ షాపుల ఏర్పాటుతో నియోజకవర్గంలోని రేషన్ లబ్ధిదారులకు సరుకుల పంపిణీ మరింత సులభతరం కానుందని తెలిపారు.

## జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

అలంపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి): శ్రీ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల గోడపత్రిక,ఆహ్వాన పత్రికను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆవిష్కరించారు.అలంపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ,శ్రీ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలను ఈ నెల 11 నుంచి 20వ,తేదీ వరకు వైభవంగా నిర్వహించను న్నట్లు తెలిపారు.ఉత్సవాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.



అలంపూర్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులపై గోడపత్రికలను ఏర్పాటు చేయడంతోపాటు కర్నూలులోనూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానంలో తగిన సంఖ్యలో మహిళా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, భక్తులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు.దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ జోగుళాంబ అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుడు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లమ్మకుంట రిజర్వాయర్‌కు గ్రామసభలు నిర్వహించాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### భూసేకరణ వేగవంతం చేసి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

గద్వాల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి): నెట్టెంపాడు,గట్టు ఎత్తిపోతల పథకాలతోపాటు



మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వేగవంతం చేసి,పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.ప్రాజెక్టులు పూర్తయితే పూర్తిస్థాయి ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి మండలాల వారీగా చేపట్టాల్సిన భూసేకరణ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భూసేకరణకు ఎలాంటి ఇబ్బందులు లేని ప్రాంతాల్లో సంబంధిత రైతులకు నిబంధనల మేరకు అవార్డు పాస్ చేసి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి రైతులతో గ్రామసభలు నిర్వహించి,ప్రాజెక్టు ఆవశ్యకతపై వారికి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున,అందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు.జూరాల ప్రాజెక్టు కుడి కాలువ పరిధిలో వరి సాగు చేసిన రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు నీటిని విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు.సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,ఆర్డీవో శ్రీనివాసరావు,ఇరిగేషన్ ఎస్ఈ కేశవరావు,సర్వే ఏడీ నూకరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక శిబిరానికి హాజరుకాలేనివారు ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవచ్చు: కలెక్టర్

### అర్హులైన దివ్యాంగులందరికీ సదరం ధ్రువపత్రాలు

గద్వాల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
అర్హత కలిగిన దివ్యాంగులందరికీ నిబంధనల ప్రకారం సదరం ధ్రువపత్రాలు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



తెలిపారు.ప్రత్యేక శిబిరానికి హాజరుకాలేకపోయిన దివ్యాంగులు నిర్దేశిత సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలోనూ వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని చెప్పారు.సెర్ప్ సహకారంతో గద్వాలలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో మానసిక సమస్యలున్న దివ్యాంగులకు రెండు రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక మెగా సదరం శిబిరాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా వైద్యులు,అధికారులతో మాట్లాడి శిబిరం నిర్వహణపై పలు సూచనలు చేశారు.

శిబిరానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్..
పలువురు దివ్యాంగుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.శిబిరానికి హాజరైన



వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.శిబిరం రెండో రోజు ప్రత్యేకంగా దివ్యాంగ చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.వైద్య పరీక్షల్లో అర్హత సాధించిన వారందరికీ నిబంధనల మేరకు సదరం ధ్రువపత్రాలు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీఆర్డీవో ముషాహిదా బేగం,డీపీఎం అరుణ,ఏపీఎం భీమన్న తదితరులు ఉన్నారు.

## 43,419 మంది విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు

### ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ కార్డు.. 24 నుంచి ప్రత్యేక కార్యక్రమం

గద్వాల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):
విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించే లక్ష్యంతో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఆరోగ్య పరీక్షలు,హెల్త్ ప్రొఫైల్ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 24వ,తేదీ గురువారం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ సంధ్యా కిరణ్మయి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ప్రభుత్వ పాఠశాలలు,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు,గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 6వ,తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న మొత్తం 43,419 మంది విద్యార్థులకు దశలవారీగా సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి,వారి ఆరోగ్య వివరాలను నమోదు చేయనున్నారు.

సమగ్ర వైద్య పరీక్షలు:



వైద్య పరీక్షల్లో భాగంగా విద్యార్థుల ఎత్తు,బరువు,బీఎంఐ,రక్తపోటు,పల్స్ రేట్, హీమోగ్లోబిన్ శాతం,బ్లడ్ గ్రూప్‌తో పాటు క ంటి, చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ),గుండె, చర్మం,నాడీ వ్యవస్థ,ఊపిరితిత్తుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తారు.దీర్ఘకాలిక వ్యాధులు,పోషకాహార లోపాలు తదితర ఆరోగ్య సమస్యలను గుర్తించి,అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోనున్నారు.బాలికల ఆరోగ్యానికి సంబంధించి రుతుస్రావం,ఇతర సంబంధిత ఆరోగ్య అంశాలను నమోదు చేసి,అవసరమైన ఆరోగ్య అవగాహన,వైద్య సలహాలు అందించనున్నారు.

ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్:
వైద్య పరీక్షల ద్వారా సేకరించిన వివరాల ఆధారంగా ప్రతి విద్యార్థికి ప్రత్యేక హెల్త్ ప్రొఫైల్ కార్డును రూపొందించనున్నారు.ఇందులో విద్యార్థి ఆరోగ్య చరిత్ర,గుర్తించిన ఆరోగ్య సమస్యలు,అందించిన వైద్య సేవలు తదితర వివరాలను నమోదు చేస్తారు. భవిష్యత్తులో విద్యార్థికి ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు గత ఆరోగ్య వివరాలను పరిశీలించి తగిన వైద్య సేవలు అందించేందుకు ఈ ప్రొఫైల్ ఉపయోగపడుతుంది.

పాఠశాలల వారీగా వైద్య బృందాలు:
ఆర్‌బీఎస్‌కే వైద్య బృందాల సహకారంతో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖకు చెందిన వైద్య సిబ్బంది పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకోసం మండలాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి ఆరోగ్య వివరాలను నమోదు చేస్తారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రారంభ దశలోనే ఆరోగ్య సమస్యలను గుర్తించి,అవసరమైన వారికి తదుపరి పరీక్షలు,చికిత్స,రిఫరల్ సేవలు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.కార్యక్రమానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పాఠశాలల సిబ్బంది వైద్య బృందాలకు సహకరించాలని కోరారు.

## పాదయాత్ర కరపత్రాలు రిలీజ్

ఆలంపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్. అండ్. బి గెస్ట్ హౌస్ ముందు మేడికొండ చౌరస్తానందు ఈ కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు వై రామ్మోహన్ సార్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రైతాంగం ఎన్నో ఆందోళనతో సాధించుకున్న ఎక్కువ నీరు పారుతుందని ప్రభుత్వానికి తెలుసు ముఖ్యమంత్రికి నీటి పారుదల మంత్రికి ఇంకా బాగా తెలుసు డిండి మూసి ప్రాజెక్టులు నాగార్జున్ సాగర్ ఎడమ కాలువ ఎలిమినేటి మాధవరెడ్డి లిస్టు పూర్తి కాబోయే ఎస్ఎల్బీసీ ఉండగా అక్కడ పాలకవర్గాలు పార్టీలు ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తూ పనులను చేయించుకుంటున్నాయి దిండి లిఫ్టు ఒక తప్పుడు ఇంజనీరింగ్



ఆర్డీఎస్ (1958) జూరాల (1981) భీమా కోయిల్ సాగర్ కల్వకుర్తి నెట్టెంపాడు (2005) ప్రాజెక్టులు లిస్టు పథకాలు ఒకటి పూర్తి చేయలేదు. ప్రభుత్వాలు ఏర్పడిన పరిస్థితి మారలేదు కృష్ణా నది జలసాధన కోసమే ఈ నేలన తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటం పుట్టింది
తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 13 ఏళ్లు కావస్తున్న కేంద్ర ప్రభుత్వం నీళ్లు పంచలేదు ఇక్కడ కేసీఆర్ ఎంపీగా ఉండగా తెలంగాణ వచ్చింది ఆయనే ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్లు పరిపాలించిండు కుర్చీ వేసుకొని పనిచేస్తారు అనుకుంటే నిజమే అనుకున్నాం కానీ ఆ కుర్చీ అధికారం కోసమని వనరులు తరలింపు కోసమే అని తేలిపోయింది అదేవిధంగా స్థానికుడే ముఖ్యమంత్రి అవుతారని ఎక్కువ సీట్లలో గెలిపించిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు పైగా నీళ్లు లేని మహబూబ్నగర్ రంగారెడ్డి జిల్లాల రైతాంగం పోరాడి సాధించుకున్న నీటిని అడ్డదారిలో అక్రమంగా నల్లగొండకు తరలించే దిండి లిఫ్టు పనులను వేగం పెంచారు తెలంగాణకు అనుభవంలో ఉన్న కృష్ణానది నీటిలో నల్లగొండ జిల్లాలోని అని బాధితుల మీద బండలు వేసే విధానం అని జలచౌర్యమని రాజ్యాంగ వ్యతిరేకమని అన్యాయమని ఎన్ని విధాలుగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వాలు మౌనంగా ఈ ద్రోహానికి పాల్పడుతూ పనులు కానిస్తున్నాయి అల్లంపూర్ నియోజకవర్గం రైతుల హక్కు అయినటువంటి ఆర్డీఎస్15.7 టీఎంసీల నీరు మరియు 87 500 ఎకరాలు సాగునూరు లేక తాగునీరు లేక గొంతు ఎండుకు పోతుంది★ ప్రభుత్వానికి మా డిమాండ్ ఈ సుంకేసులను బ్యారేజీ చేసినట్టు అలాగే ఆర్డీఎస్ ని కూడా బ్యారేజ్ నిర్మించాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల రైతులు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ వై రామ్మోహన్ , యు. గోపాల్ రెడ్డి జె.ఎసి వైస్ చైర్మన్, బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగరదొడ్డి వెంకట రాములు, భోజన రాజ్యసమితి నాయకులు వినోద్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు , రియల్ ఎస్టేట్ హనుమంతు , జేఏసీ కన్వీనర్, ఉప్పల దేవన్న, ఉత్తనూర్ సంజన, లెనిన్ బాబు నక్క నరేష్, శ్రీకాంత్, తుప్పత్రాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## బీచుపల్లి ఆయిల్ మిల్లులో ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్

★ ఫ్యాక్టరీ లేఅవుట్ పరిశీలన,త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభం

గద్వాల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని ఆయిల్ మిల్లులో ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన ఫ్యాక్టరీ సింగ్ యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరలో పూర్తి చేసి,ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని బృందం వెల్లడించినట్లు రాజ్‌కుమార్



లేఅవుట్‌ను టీజీ ఆయిల్‌ఫెడ్,హైదరాబాద్‌కు చెందిన సాంకేతిక బృందం బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు.టీజీ ఆయిల్‌ఫెడ్‌కు చెందిన టి.సుధాకర్‌రెడ్డి,జె.సత్యనారాయణ (మేనేజర్–మార్కెటింగ్),శ్రీకాంత్‌రెడ్డి(మేనేజర్–ప్లాంట్స్ అండ్ ప్రాజెక్ట్స్),ఆకుల బాలకృష్ణ(మేనేజర్–టెక్నికల్)తదితరులతో కూడిన సాంకేతిక బృందం బీచుపల్లి ఆయిల్ మిల్లును పూర్తిగా పరిశీలించినట్లు తెలిపారు.ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు,యంత్రాల ఏర్పాటు,ఉత్పత్తి ప్రక్రియకు అనుగుణంగా ఫ్యాక్టరీలోని వివిధ విభాగాలను బృందం పరిశీలించినట్లు రాజ్‌కుమార్ వివరించారు.ముఖ్యంగా సీడ్ హౌస్‌లో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన నమూనా లేఅవుట్‌ను ఖరారు చేసినట్లు తెలిపారు.ఖరారు చేసిన లేఅవుట్‌కు అనుగుణంగా తదుపరి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సాంకేతిక బృందం తెలిపిందన్నారు.ప్రాసె తెలిపారు.ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి వస్తే జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు మరింత ప్రోత్సాహం లభించడంతోపాటు రైతులకు గెలల సేకరణ,తూకం,రవాణా, ప్రాసెసింగ్ సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

వెంకటాపురంలో గెలల సేకరణ కేంద్రం పరిశీలన:
అనంతరం అయిజ మండలం వెంకటాపురం స్టేజి వద్ద ఏర్పాటు చేయనున్న ఆయిల్‌పామ్ గెలల సేకరణ కేంద్రాన్ని సాంకేతిక బృందం పరిశీలించింది.కేంద్రంలో వెయ్‌బ్రిడ్జి, రైతు సేవా కేంద్రం తదితర సౌకర్యాల ఏర్పాటుకు నిధులు,అనుమతులు మంజూరైనట్లు రాజ్‌కుమార్ తెలిపారు.రైతులకు సులభంగా గెలల సేకరణ,తూకం, రవాణా సౌకర్యాలు అందేలా పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నరేష్ (సివిల్ ఇంజనీర్,టీజీ ఆయిల్‌ఫెడ్),ఉద్యాన శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి:జిల్లా ఎస్పీకి వినతి

★ జర్నలిస్టుపై దాడిని ఖండించిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ


గద్వాల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.గద్వాల రూరల్ పరిధిలోని సంఘాల చెరువు సమీపంలో రిపోర్టర్ నర్సింహులుపై జరిగిన దాడిని కమిటీ తీవ్రంగా ఖండించింది.దాడిలో గాయపడిన జర్నలిస్ట్ నర్సింహులును టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు.అనంతరం జిల్లా ఎస్పీని కలిసి



వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బి.గిరిబాబు మాట్లాడుతూ,నిన్న రాత్రి సుమారు 7 గంటల సమయంలో సంఘాల చెరువు సమీపంలో పాత కక్షల నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులు జర్నలిస్ట్ నర్సింహులుపై దాడి చేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు.భవిష్యత్తులో జర్నలిస్టులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలోని పలు ప్రాంతాల్లో వార్తల విషయంలో అవగాహన లేకుండా కొందరు ప్రజాప్రతినిధులు జర్నలిస్టులను బెదిరింపులకు గురిచేసిన ఘటనలు కూడా ఉన్నాయని గిరిబాబు పేర్కొన్నారు.జర్నలిస్టులు ప్రచురించే వార్తలపై వాస్తవాలను తెలుసుకున్న తర్వాతే స్పందించాలని,జర్నలిస్టుల విధులకు ఆటంకం కలిగించకుండా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు,ఉపాధ్యక్షులు సురేష్,శ్రీనివాసులు,కేబీ తిమ్మప్ప, టి.వీరన్న, మహబూబ్,వరప్రసాద్,ఇలియాస్, విష్ణువర్ధన్ గౌడ్,సత్యం,రవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రత్యేక సెషన్‌కు గద్వాల కలెక్టర్‌కు ఆహ్వానం

గద్వాల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌ను కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఈ నెల 24న న్యూఢిల్లీలో నిర్వహించనున్న ప్రత్యేక సెషన్‌కు ఆహ్వానించింది.ఈ సందర్భంగా 'బెస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్' అంశంపై జిల్లా కలెక్టర్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.దేశంలోని వివిధ ప్రాంతాల్లో అమలు చేస్తున్న ఉత్తమ నీటి నిర్వహణ విధానాలు,వాటి ద్వారా సాధించిన ఫలితాలు,అనుభవాలను ఈ కార్యక్రమంలో పంచుకోనున్నారు.ఇతర



ప్రాంతాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను తెలుసుకోవడంతోపాటు,వాటిని జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు, ముఖ్యంగా పీఎండీఎస్‌కేవై కింద చేపడుతున్న కార్యక్రమాలకు అన్వయించుకునే అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు.జాతీయ స్థాయి వేదికపై జోగులాంబ గద్వాల జిల్లా తరఫున ఉత్తమ నీటి నిర్వహణ విధానాలపై ప్రజెంటేషన్ ఇచ్చే అవకాశం లభించడం జిల్లాకు గుర్తింపు తీసుకురానుందని పేర్కొన్నారు.

## విన‌య్‌భాస్కర్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలి..

**హనుమకొండ జిల్లా సర్పంచుల జేఏసీ అధ్యక్షుడు సనత్‌కుమార్.**



**పరకాల, సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం విన‌య్‌భాస్కర్ ఎంజీఎం ఆసుపత్రి సందర్శనకు వెళ్లిన సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా సర్పంచుల జేఏసీ అధ్యక్షుడు సనత్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి సందర్శనకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో విన‌య్‌భాస్కర్ కాలు, చేతికి గాయాలై రక్తం కారిందని సనత్‌కుమార్ తెలిపారు. పేదల కోసం ఎంజీఎంలోని సమస్యలను పరిశీలించేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యేను అడ్డుకోవడం సరికాదన్నారు. ఎంజీఎంలో సరిపడా పడకలు లేకపోవడం, భవనం పైకప్పులు పెచ్చులూడటం, అంబులెన్సుల కొరత తదితర సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పేదలకు కనీస వైద్యం అందని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజల ప్రాణాలకు సంబంధించిన సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. విన‌య్‌భాస్కర్‌కు జరిగిన ఘటనపై పోలీసులు వెంటనే క్షమాపణ చెప్పాలని సనత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**– మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**
**– పెద్దమడూరులో పలు బాధిత కుటుంబాలకు పరామర్శ**



**దేవరుప్పుల, సెప్టెంబరు 23 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ గనుపాక శ్రీనివాస్, పానుగంటి సాయిలు, గోడిశాల సుశీల, గనుపాక ఐలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్యామల సుధాకర్‌రెడ్డి, రేగుల స్వామిదాస్, రుద్రోజు యాదగిరి, నాగిళ్ల జాశివలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, ఏల సోమసుందర్, చింత రవి, నల్ల ఉమేష్, దిగోజు కిషోర్‌కుమార్, మండల యువజన అధ్యక్షుడు బానోత్ నవీన్‌నాయక్, గ్రామ సర్పంచ్ పానుగంటి గిరిబాబు, గ్రామ అధ్యక్షుడు రాములు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదంతో ఆరోగ్య పరిరక్షణ..

**– 312 మందికి ఉచిత వైద్య పరీక్షలు..**
**– హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..**



**హనుమకొండ, సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** భారతీయ ఆయుర్వేద వైద్య విధానం ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైనదని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. ప్రపంచ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హనుమకొండ టీచర్స్ కాలనీ ఫేజ్–1లోని ప్రగతిమిత్ర కమ్యూనిటీ హాల్‌లో ఆయుర్వేద మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతీయ ఆయుర్వేద వైద్య విధానంలోని అనేక చికిత్సా పద్ధతులు ప్రజల విశ్వాసాన్ని పొందాయని తెలిపారు. ముఖ్యంగా కరోనా విపత్కర పరిస్థితుల్లో ఆయుర్వేద వైద్య విధానం ప్రాధాన్యత, విశిష్టత, మానవాళికి అందించిన సేవలు ఎంతో గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. సంప్రదాయ వైద్య విధానాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

మెగా వైద్య శిబిరంలో సుమారు 312 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆయుర్వేద మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే యోగా ద్వారా వివిధ రోగాలను నియంత్రించుకోవడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపై యోగా ఇన్‌స్ట్రక్టర్లు ప్రజలకు అవగాహన కల్పించారు.

ఆయుష్ విభాగం ప్రాంతీయ ఉప సంచాలకులు డాక్టర్ ప్రమీలా దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, జిల్లా ఆయుష్ ఇన్‌చార్జి డాక్టర్ ఎస్. మహేంద్రకుమార్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ పి. వీరారెడ్డి, కాలనీ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, సీనియర్ వైద్యులు డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ జయప్రకాశ్, డాక్టర్ అల్లం సర్వేశం, డాక్టర్ మాధవి, డాక్టర్ కుమార్, డాక్టర్ కోక్య, ఆయుష్ విభాగం ఫార్మసిస్టులు, యోగా ప్రచారకులు, ఎస్ఎన్ఓలు, యోగా ఇన్‌స్ట్రక్టర్లు ప్రభు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవలో చెరగని ముద్ర..

- డాక్టర్ సిరంగి సౌందరయ్యకు ఘన నివాళి..
- బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 25వ వర్ధంతి.





**పరకాల, సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** పేద, సామాన్య ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజా సేవలో చెరగని ముద్ర వేసిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ సిరంగి సౌందరయ్య 25వ వర్ధంతి సందర్భంగా బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కుమారుడు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ బీజేపీ పట్టణ కార్యాలయంలో సౌందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ సిరంగి సౌందరయ్య కేవలం వైద్యుడిగానే కాకుండా ప్రజా సేవకుడిగా పరకాల ప్రాంత ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. పేదలు, సామాన్య ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందించిన ఆయన సేవలను ప్రజలు నేటికీ స్మరించుకుంటున్నారని తెలిపారు. డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. తన తండ్రి ప్రజా సేవను వృత్తిలో భాగంగా కాకుండా బాధ్యతగా భావించి పనిచేశారని గుర్తుచేశారు. పరకాల ప్రాంత ప్రజలకు అందించిన ఆయన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. 2001 సెప్టెంబర్ 23న నక్సలైట్ హింసలో డాక్టర్ సౌందరయ్య హత్యకు గురయ్యారని, ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రతి ఏటా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రజల కోసం పనిచేసిన వ్యక్తుల త్యాగాలను సమాజం మరచిపోకూడదని, వారి సేవా స్ఫూర్తిని యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్పీ జయంతిలాల్, దేవునూరి మేఘనాథ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చందుపట్ల చిన్న జంగారెడ్డి, బూచి ప్రభాకర్ రెడ్డి, నాయకులు ముత్యాల దేవేందర్, దంచనాదుల కిరణ్, కుంటమల్ల గణేష్, రాజు, రంతు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు పట్టణ సమగ్రాభివృద్ధికి

# ప్రణాళికాబద్ధంగా చర్యలు

- మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
- 15 కోట్లతో అథ్లెటిక్ స్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదనలు
- జిల్లాలో పర్యాటక, వైద్య, రవాణా సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- లక్ష్మీనగర్‌లో 5.95 కోట్లతో నిర్మించిన ఈస్ట్ రోడ్డును ప్రారంభించిన మంత్రి సీతక్క







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి) :** ములుగు పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు లక్ష్మీనగర్‌లో 5.95 కోట్ల పంచాయతీ రాజ్ శాఖ నిధులతో నిర్మించిన ఈస్ట్ రోడ్డును జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు పట్టణ విస్తరణకు అనుగుణంగా రహదారులు,తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తున్నట్లు తెలిపారు. బృందావనం కాలనీ,లక్ష్మీ నగర్ కాలనీల్లో నివాసాలు విస్తరించడంతో స్థానికుల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గతంలో మంజూరైన రహదారి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు.

ములుగు గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో మంజూరైన అభివృద్ధి పనులతోపాటు మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత పెరిగిన అవసరాలకనుగుణంగా కొత్త ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ములుగు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ట్యాంకులు, తోపుకుంట మినీ ట్యాంక్‌బండ్,అంతర్గత రహదారులు, స్మశాన వాటిక అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం సమర్పించిన వినతులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆయా పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా సమగ్రాభివృద్ధికి వివిధశాఖల సమన్వయంతో నిరంతరం పనులు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు.మంజూరైన పనులను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయడంతో పాటు కొత్తగా అవసరమైన పనులకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించి ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.యువత

లోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ములుగులో 15 కోట్లతో అథ్లెటిక్ స్టేడియం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు మంత్రి తెలిపారు.నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ఇటీవల ప్రారంభించుకున్నామని, జిల్లా ఎస్పీ కార్యాలయ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.ములుగు పరిసర ప్రాంతాల్లో పర్యాటక రంగంలో సదుపాయాలను విస్తరించేందుకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం పరిసరాల్లో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మల్లూరు క్షేత్ర అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను నిర్మాణ నిపుణులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర అంచనాలు రూపొందించనున్నట్లు తెలిపారు. అవసరమైన మిగతా పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు.మేడారం సమ్మక్క--సారలమ్మ గుడి పరిసరాల్లో భక్తులు, స్థానికులకు మెరుగైన సేవలు అందించేందుకు 30 పడకల ఆసుపత్రి, రహదారులు భవనాల శాఖ అతిథిగృహం,అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.జాతర ప్రాధాన్యం,భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసరమైన మౌలిక సదుపాయాలను దశల వారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మారుమూల గ్రామాలకు అనుసంధానంగా రహదారులు,గ్రామాల్లో సీసీ రోడ్లు,తాగునీటి సదుపాయాలు,వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణ,తాగునీటి వసతులు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని సూచించారు.రైతుల ధాన్యం నిల్వ సమస్య పరిష్కారానికి ప్రతి మండలంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో గోదాం నిర్మించేందుకు వ్యవసాయ శాఖకు నివేదికలు సమర్పించినట్లు వెల్లడించారు.

ప్రతిపాదనల పరిశీలన అనంతరం గోదాముల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ములుగు జిల్లా అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులపై సూచనలు,సలహాలు అందించాలని తెలిపారు. మంజూరైన పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, స్థానిక కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ యూపీహెచ్సీలో ఆయుష్ వైద్య శిబిరం నిర్వహణ



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకల్లో భాగంగా జనగామ పట్టణంలోని యూపీహెచ్సీలో బుధవారం ఆయుష్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వాణిశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆయుష్ వైద్యం, ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్యకర జీవనశైలి విధానాలపై అవగాహన కల్పించారు. శిబిరంలో మొత్తం 520 మంది రోగులు పాల్గొని, వైద్య సేవలను పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా.మమత, డా.సరిత, డా.ప్రియదర్శిని, డా.జునైద్, డీపీఎం కుమార్, డా.అనురాధ, ఇతర ఆయుష్ వైద్యులు, యూపీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**పరకాల, సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** హనుమకొండ జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరకాల పరిధిలో ఖాళీగా ఉన్న 13 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో స్వాతి తెలిపారు. ఖాళీల్లో పరకాల మండలంలో ఒకటి, శాయంపేటలో రెండు, ఆత్మకూర్‌లో రెండు, దామెరలో ఏడు, నడికూడలో ఒక పోస్టు ఉన్నట్లు తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు 2026 అక్టోబర్ 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హతలు, వయస్సు, ఎంపిక విధానం, ఇతర నిబంధనలు, ఖాళీలకు సంబంధించిన పూర్తి వివరాలను https://wdcw.tg.nic.in లో పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్ న్యాయ రిమాండ్‌కు తరలింపు

**పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం దాడులకు పాల్పడడం వంటి చట్టవిరుద్ధ చర్యలను సహించేది లేదు : కొడకండ్ల ఎస్సై చింత రాజు**



**కొడకండ్ల, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని కొడకండ్ల పోలీసులు అరెస్ట్ చేసి, న్యాయ రిమాండ్‌కు తరలించారు. కొడకండ్ల ఎస్సై చింత రాజు తెలిపిన వివరాల ప్రకారం (22న) మంగళవారం డయల్ 112 ద్వారా అందిన సమాచారంపై స్పందించి, కొడకండ్ల శివార్లలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్స్ సిబ్బంది కానిస్టేబుల్లు సుంకరి రాకేష్, కె.వెంకటేష్‌లను హక్య తండాకు చెందిన వాంకుడోతు ప్రకాష్ అనుమానాస్పదంగా వెళ్తున్న ట్రాక్టర్‌తో ఢీకొట్టి తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. అంతేకాకుండా, పోలీసు అధికారుల పట్ల అత్యంత దుర్భాషలాడుతూ వారి విధులకు ఆటంకం కలిగించాడు. ఈ ఘటనపై వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టి, నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ప్రజా రక్షణ కోసం, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రింబవళ్లు శ్రమిస్తున్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం, విధుల్లో ఉన్న పోలీసులపై దాడులకు పాల్పడడం వంటి చట్టవిరుద్ధ చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, పోలీసులతో ఘర్షణకు దిగే నేరస్థులపై చట్టప్రకారం అత్యంత కఠినమైన చర్యలు తీసుకోబడతాయని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# ఎంజీఎంలో పెచ్చులు ఊడుతున్నా.. ప్రభుత్వానికి చలనం లేదా?

- ఎంజీఎం ఘటనపై ప్రభుత్వానికి నన్నపనేని నరేందర్ సూటి ప్రశ్నలు
- "ప్రజా ప్రతినిధినే అడ్డుకుంటారా?"
- వినయ్ భాస్కర్‌పై పోలీసుల తీరును ఖండించిన మాజీ ఎమ్మెల్యే
- ఎంజీఎం దుస్థితిపై కలెక్టర్‌కు ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేదని ఆరోపణ
- ఆసుపత్రిని ప్రక్షాళన చేయాలి.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వెంటనే అందుబాటులోకి తేవాలి



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో వరుసగా చోటుచేసుకుంటున్న పైకప్పు పెచ్చులూడే ఘటనలు, రోగుల ఇబ్బందులపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పాలని తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ డిమాండ్ చేశారు. బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌ను పోలీసులు అడ్డుకోవడం, అనంతరం జరిగిన తోపులాటలో ఆయన గాయపడటం దురదృష్టకరమన్నారు. బుధవారం శివనగర్ లో గల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ.. పేదల ప్రాణాలకు భరోసా ఇవ్వాల్సిన ఎంజీఎంలో పెచ్చులు ఊడిపడుతున్నాయి. సమస్యను పరిశీలించేందుకు వెళ్లిన ప్రజా ప్రతినిధిని మాత్రం పోలీసులు అడ్డుకుంటున్నారు. అసలు ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. ఎంజీఎం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా తగిన స్థాయిలో స్పందన కనిపించలేదని నరేందర్ ఆరోపించారు. "ఫిర్యాదులు స్వీకరించడమే కాదు.. వాటిపై చర్యలు తీసుకున్నట్లు ప్రజలకు కనిపించాలి. ఎంజీఎం పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం మేలుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది" అని అన్నారు. ఎంజీఎంలో కనీస మౌలిక వసతులు కూడా సరిగా లేవని నరేందర్ ఆరోపించారు. ఔట్‌పేషెంట్ విభాగంలో స్టేషనరీ కొరత ఉందని, అవసరమైన పరికరాలు అందుబాటులో లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. "రోగులకు వైద్యం అందించాల్సిన ఆసుపత్రిలో కాగితాల కోసం కూడా ఇబ్బంది ఉంటే దాన్ని పాలన అంటారా? పైకప్పులు ఊడిపడుతున్నా అధికారులు మేలుకోకపోవడం ఏంటి?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపించాలని, రోగులను ప్రైవేటు పరీక్షా కేంద్రాలకు పంపుతున్నారనే ఆరోపణలపైనా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్‌లో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నరేందర్ డిమాండ్ చేశారు. ఆసుపత్రి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయని అన్నారు. ఎంజీఎంను కేవలం అప్పుడప్పుడు తనిఖీలు చేసి వదిలేయకుండా కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని, అవసరమైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, సాంకేతిక సిబ్బంది, వైద్య పరికరాలను సమకూర్చాలని కోరారు. "ఘటన జరిగినప్పుడు హడావుడి చేయడం కాదు.. ప్రమాదాలు జరగకుండా ముందే చర్యలు తీసుకోవాలి. ఎంజీఎం పేదల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఆసుపత్రి. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి" అని నరేందర్ అన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నించే ప్రజా ప్రతినిధుల పట్ల పోలీసుల వ్యవహారశైలిపై కూడా ప్రభుత్వం సమీక్ష చేయాలని కోరారు. వినయ్ భాస్కర్ ఘటనకు బాధ్యులైన పోలీసులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్‌ను డిమాండ్ చేశారు. "ప్రజల ప్రాణాలకు సంబంధించిన ఎంజీఎం సమస్యలను ప్రభుత్వం తేలికగా తీసుకుంటే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని నరేందర్ హెచ్చరించారు. ఎంజీఎం వంటి కీలక ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంతటి దుర్భర పరిస్థితులు నెలకొన్నా స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడంపై నరేందర్ ప్రశ్నలు సంధించారు. నియోజకవర్గ ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. ఆసుపత్రిలో పైకప్పులు పెచ్చులూడి రోగులు గాయపడుతున్నా, వైద్య సదుపాయాల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా స్థానిక ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ప్రజల ఓట్లతో గెలిచి పదవిలోకి వచ్చిన నాయకులు ప్రజా సమస్యలపై స్పందించకపోతే వారి ప్రాతినిధ్యం వల్ల ప్రయోజనం ఏమిటని నిలదీశారు. నియోజకవర్గంలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నప్పుడు రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. "మీసాలు తిప్పుతూ మాట్లాడితే నాయకులు కారు" అని నరేందర్ వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలు ఎదురైనప్పుడు ముందుండి పోరాడేవారే నిజమైన నాయకులని అన్నారు. కేవలం స్వలాభాల కోసం పెద్దపెద్ద మాటలు చెప్పడం, మీసాలు తిప్పుతూ వీరంగం చేయడం వల్ల ప్రజల విశ్వాసం పొందలేరని పేర్కొన్నారు. ఎంజీఎం వంటి ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన సమయంలో మౌనం వహించే నాయకులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రజల కోసం నిలబడే ధైర్యం, సమస్యలపై పోరాడే నిబద్ధత ఉన్నప్పుడే నాయకత్వానికి విలువ ఉంటుందని నరేందర్ అన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి

### సెప్టెంబర్ 30లోగా నమోదు చేసుకోవాలి..

### రైతులకు ఏవో ప్రీతమ్ కుమార్ సూచన

గరిడేపల్లి,సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి): డిసెంబర్ 1, 2025 నుంచి ఆగస్టు 13, 2026 వరకు కొత్తగా భూమి పట్టాదారు పాస్‌పుస్తకా లు పొందిన రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడీ) చేయించుకోవాల ని మండల వ్యవసాయ అధికారి (ఏవో) ప్రీతమ్ కుమార్ సూచించారు.రైతుల సౌకర్యార్థం సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక ఫార్మర్ ఐడీ నమోదు క్యాంపెయిన్ నిర్వహి స్తున్నట్లు తెలిపారు ఇప్పటివరకు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఫార్మర్ ఐడీ నమోదు కోసం ఆధార్ కార్డు,పట్టాదారు పాస్‌పుస్తకం,ఆధార్‌కు అనుసంధాన మైన మొబైల్ ఫోన్ తీసుకుని సమీపంలోని రైతు వేదికలోని ఏఈఓలను లేదా మీ-సేవ కేంద్రాన్ని సంప్రదించా లని సూచించారు.ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, రైతులకు అందించే వివిధ సేవలను మరింత సులభంగా,పారదర్శకంగా అందించేందుకు ఫార్మర్ ఐడీ నమోదు కీలకమని ఏవో ప్రీతమ్ కుమార్ పేర్కొన్నారు.మండలంలోని అర్హులైన ప్రతి రైతు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకునేలా ఏఈఓలు రైతులకు అవగాహన కల్పిస్తూ చర్యలు చేపడుతున్నారని తెలిపారు.రైతులంద రూ సెప్టెంబర్ 30లోగా ఫార్మర్ ఐడీ నమోదు చేసుకుని ప్రభుత్వ సేవలు, వ్యవసాయ పథకాల ప్రయోజనాలను పొందాలని ఏవో ప్రీతమ్ కుమార్ కోరారు.



## దేవరకొండ నియోజకవర్గంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్, కేతావత్ భీల్యానాయక్


గుడిపల్లి, సెప్టెంబర్ 23,( ప్రజా జ్యోతి) : దేవరకొండ నియోజకవర్గం గుడిపల్లి మండల పరిధిలోని గుడిపల్లి, వాలిపోల్, గణేపల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో శ్రీ వినాయక చవితి పూజా కార్యక్రమాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ



రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, కేతావత్ భీల్యానాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయా గ్రామాల్లోని గణపతి మండపాలను సందర్శించిన నాయకులు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. ఆ విఘ్నేశ్వరుని కృపాకటాక్షా లతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తూ, ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఇలాంటి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని వారు పేర్కొన్నారు.గ్రామాల్లో పండగ వాతావరణం ఉట్టిపడేలా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ స్థానిక ముఖ్య నాయకులు, దేవరకొండ పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను ఘనంగా విజయవంతం చేశారు.

## చందంపేట మండలంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు

చందంపేట, సెప్టెంబర్ 23,( ప్రజా జ్యోతి) : చందంపేట మండలంలో వినాయక చవితి నవరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక వాతావర ణంలో ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని తెల్





దేవర్ పల్లి, మొత్య తండ, మరియు గుంటిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన గణనా థునికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నేనావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ – ఆ విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుఖసంతోషా లతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రైతన్నలకు పంటలు సమృద్ధిగా పండి పచ్చని పంటలతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. యువత అంతా ఉత్సాహంగా, ప్రశాంతమైన వాతావరణంలో, సమైక్యతతో ఈ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లంబోదర లడ్డుకు రూ. 25 016 రూపాయలు

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి ): నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం కొండపాక ని గూడెం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన ఘననాధుని లడ్డుకు బుధవారం వేలంపాట నిర్వహించిన వేలం పాటలో కాలనీ వాసులు భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తీవ్ర పోటి నడుమ సాగిన ఈ వేలం పాటల స్వామి వారి ప్రసాద లడ్డును కొమ్మన బోయిన మల్లేష్ యాదవ్ ( జెడ్పి మల్లేష్ యాదవ్) – లింగమ్మ, చిన్న గణపతి వద్ద ఏర్పాటు చేసిన



లడ్డును ఆగు స్వామి యాదవ్ 13 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సన్మానించి, డిజె సౌండ్ల మధ్య ఊరేగింపుగా వారి ఇంటి వరకు సాగనింపారు.

# వినాయక నిమజ్జనం లొ టపాసులు పేలి ఇల్లు దగ్ధం

### మంటల్లో,6లక్షలు నగదు కాలి బూడిద

భువనగిరి,సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో టపాసుల,నిప్పురవ్వతో ఓ ఇల్లు పూర్తిగా



దగ్ధమైంది. ఘటనలో ఇంట్లో ఉన్న వస్తువులు,పూర్తిగా దగ్ధం అయ్యాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.భువనగిరి మున్సిపాలిటీ కేంద్రం లోని 33వ వ వార్డు విద్య నగర్ లొ తెల్లవారుజామున సుమారు,4:30 గంటల సమయంలో వినాయక నిమజ్జనం ఊరేగింపు ఇంటి ముందు నుంచి వెళ్తుండగా భారీగా టపాసులు కాల్చారు.ఈ క్రమంలో టపాసుల నుంచి ఎగిరిన నిప్పురవ్వ ఇంటి వెంటి లేటర్ ద్వారా లోపలికి వెళ్లి వెనుక గదిలో పడటంతో మంటలు అంటు కున్నాయని బాధితుడు షర్ఫుద్దీన్ తెలిపారు. మంటలు,పొగ బయటకు రావడంతో కుటుంబ సభ్యులు,అప్రమ త్తమై గ్యాస్ సిలిండర్లతో పాటు కొన్ని వస్తువులను బయటకు తీసుకొచ్చారు. అల్లా దయవల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగకపో యినా.ఆస్తి నష్టం మాత్రం భారీగా జరిగిందని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది.ఇంటి నిర్మాణ పనుల కోసం ఉంచిన సుమారు 5 నుంచి 6 లక్షల రూపాయల నగదు కాలిపోయిందని కన్నీటి పర్యంతం అయ్యారు.

ఇటీవల జరిగిన తమ్ముడి వివాహానికి సంబంధించిన కట్నకానుకలు,కొత్త ఫ్రిజ్ వాషింగ్ మెషీన్,వాటర్ డిస్పెన్సర్,ఫర్నిచర్, అల్మారాలు,లైట్లు,ఫ్యాన్లతో పాటు సర్టిఫికెట్లు, ఆస్తి పత్రాలు,ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్లు కూడా పూర్తిగా కాలిపోయాయని ఇంట్లో వస్తువులు దగ్ధం అవుతున్న సందర్భంలో ఫోన్ చేసిన తర్వాత ఫైర్ సిబ్బంది ఆలస్యంగా చేరుకున్నారని,వచ్చిన వాహనంలో నీరు సరిపోక మరో ఫైర్ ఇంజిన్‌ను రప్పించాల్సి వచ్చిందని బాధితులు ఆరోపించారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకునే సమయానికి ఇల్లు దాదాపు పూర్తిగా కాలిపోయిం దని ఆవేదన వ్యక్తం చేశారు.

తమకు జరిగిన భారీ ఆస్తి నష్టాన్ని జిల్లా కలెక్టర్



మరియు ప్రభుత్వం విచారణ జరిపి ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత కుటుంబం కోరుతోంది అలాగే నిమజ్జనం ఊరేగింపుల్లో టపాసుల కారణంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవా లని వారు విజ్ఞప్తి చేశారు.

## గర్భిణీ లు బాలింతలు పోషకాలు గల ఆహారాన్ని సేవించాలి: ఏసీడిపో యామిని

భువనగిరి,సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని బంజా రాహిల్స్‌లో నిర్వహించిన పోషకాహార వారోత్స వాల కార్యక్రమం ఉత్సాహంగా



జరిగింది.ఈ కార్యక్రమానికి 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కౌన్సిలర్ మాట్లాడుతూ ఆరోగ్య కరమైన సమాజానికి పునాది మంచి పోషకా హారమేనని అన్నారు. ముఖ్యంగా చిన్నారులు గర్భిణీలు,బాలింతలు మహిళలు సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. రోజువారీ ఆహారంలో కూరగాయలు, ఆకు కూరలు,పప్పు ధాన్యాలు పండ్లు, పాలు గుడ్లు చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు.చిన్నారుల శారీరక,మానసిక వికాసంలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని,పిల్లలకు సరైన సమయంలో సరైన పోషకాహారం అందించడం తల్లిదండ్రులతో పాటు సమాజం



మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు.అంగన్ వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు,ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు పోషకాహారం,పరిశుభ్రత ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో చేస్తున్న సేవలను అభినం దించారు.

ప్రతి కుటుంబంలో పోషకాహారంపై అవగాహన పెరగాలి:అదే విధంగా ఏసీడీపీఓ యామిని మాట్లాడుతూ,చిన్నా రులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందేలా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఎదుగుదలకు అవస రమైన పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లపై తల్లిదండ్రు లకు నిరంతరం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమం లొ బానోత్ జ్యోతి అంగన్‌వాడీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### పలు వినాయక మండపాలు, ఆలయాల్లో గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

### 11వ వార్డులో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే

దేవరకొండ, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి) : వినాయక నిమజ్జన వేడుకల సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కొలువుదీరిన గణనాథు లను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో, ఆయురా



రోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.

**పలు ఆలయాల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలు:**

దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు సాయిబాబా దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని అనంతరం శివాలయంలో కొలువైన గణనాథుడిని, 11వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడిని, కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద కొలువైన గణనాథుడిని ఎమ్మెల్యే బాలు నాయక్ దర్శించు కున్నారు.

అనంతరం కొండమల్లేపల్లి శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌ ళీశ్వర స్వామి దేవాలయంలో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్న వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండమ ల్లేపల్లి కన్యకా పరమేశ్వరి ఆలయంలోని వినాయకుడిని తిరుమలనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకు న్నారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని పాత రామాల యంలోని వినాయకుడిని 1వ వార్డులోని ముత్యాలమ్మ గుడి వద్ద కొలువైన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**11వ వార్డులో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే**

దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో కొలువైన గణనాథు డిని దర్శించుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు తన చిన్ననాటి జ్ఞాపకాలను కమిటీ సభ్యులతో పంచుకున్నారు. మేము చిన్నతనంలో ఈ ప్రాంతంలో, ఇదే కాలనీలో చదువుకునే రోజుల్లో వినాయక చవితి సందర్భంగా ఇక్కడే గణపతిని ఏర్పాటు చేసుకునేవాళ్లం. అప్పటి రోజులు, నాటి మిత్రులు, వినాయక ఉత్సవాల జ్ఞాపకాలు ఇప్పటికీ గుర్తున్నాయి. అంటూ అక్కడి కమిటీ సభ్యులతో తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకున్నారు. చిన్ననాటి నుంచి వినాయక చవితి పండుగతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, అప్పటి ఉత్సవాల జ్ఞాపకాలను కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే బాలు నాయక్ పంచుకోవడంతో అక్కడి వాతావరణం ఆత్మీయంగా మారింది.

**ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలి. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలి. ప్రతి కుటుంబంలో ఆనందం, అష్టైశ్వర్యాలు వెల్లివి రియాలి. నియోజకవర్గ ప్రజలందరికీ గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



వినాయక నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని భక్తులకు సూచిం చారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించి గణపయ్య వద్ద నవరాత్రులు పూజలో ఉన్న లడ్డును వేలంలో దక్కించుకున్న భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**భక్తులతో సందడిగా వినాయక మండపాలు:**

ఎమ్మెల్యే బాలు నాయక్ పలు వినాయక మండపాలు, ఆలయాలను సందర్శించిన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో భక్తులు, యువత, కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, దూదిపాల వేణుధర్ రెడ్డి, వేమన్ రెడ్డి, వాంకునావత్ బిక్కు నాయక్, దొండేటి మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, కిన్నెర హరికృష్ణ, తేరా సత్యం రెడ్డి, రవి నాయక్, బాబురామ్ నాయక్, సేవా నాయక్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గంగిడి విష్ణువర్ధన్ రెడ్డి మృతి బాధాకరం

### మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

డిండి, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి) : నల్గొండ జిల్లా డిండి మండలం దాసరి నెమిలిపూర్ గ్రామానికి చెందిన గంగిడి విష్ణువర్ధన్ రెడ్డి మృతి చెందడం అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు.బుధవారం హైదరాబాద్‌లో విష్ణువర్ధన్ రెడ్డి భౌతికకాయాన్ని రమావత్ రవీంద్ర కుమార్



సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, విష్ణువర్ధన్ రెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విష్ణువర్ధన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ తీవ్ర శోకంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వెంట ఎర్రగుంటపల్లి సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఉప్పుగంటి ప్రశాంత్ రావు, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో వైభవంగా వినాయక చతుర్థి వేడుకలు

దేవరకొండ, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి) : దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీతో పాటు దేవరకొండ మండలం అచ్చమ్మ కుంట తండాలో వినాయక చతుర్థి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణపతి మండపాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ బుధవారం ప్రత్యేకంగా సందర్శించారు.మండపాలకు విచ్చేసిన కిషన్ నాయక్‌కు నిర్వాహకులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు





నిర్వహించారు. అనంతరం వేద పండితులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆయనకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నేనావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ.విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లో భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులను నిర్వహించడం మన సంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనం. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, ఆధ్యాత్మిక చింతనతో ఈ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకో వాలి అని ఆయన పిలుపునిచ్చారు.

## వినాయక మండపాలను సందర్శించిన ఏలే చంద్రశేఖర్

వలిగొండ సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి న్యూస్): గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వలిగొండ మండల కేంద్రంతో పాటు మల్లేపల్లి,గోకారం,జాలు కాలువ గ్రామాలలోని వినాయక మండపాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్,బీజేపీ నాయకులతో కలిసి గణేష్ మండపాలు సందర్శించి గణనాధు లకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మండపాల నిర్వాహకులు ఏలే



చంద్రశేఖర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం వలిగొండ మండల కేంద్రంలోని అన్నదాన కార్యక్రమం, మల్లేపల్లిలో శ్రీరామ్ యూత్ గణనాథుడి శోభాయాత్రలో పాల్గొన్నారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్,ఉపాధ్యక్షుడు మందల నాగరాజు,వార్డు సభ్యులు మైసొల్ల రామ నర్సు,దంతూరి వరుణ్,మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మత్స్యగిరి,బుగ్గపట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువును పరిశీలించిన ఇరిగేషన్ ఏఈ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 23** ఇందల్వాయి: మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో ఉన్న పెద్ద చెరువును ఇరిగేషన్ ఏఈ ఎస్.కె. సుమీర్ పరిశీలించారు. చెరువు పరిస్థితి, అవసరమైన అభివృద్ధి పనులపై ఆయన గ్రామస్థులతో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ



సర్పంచ్ సుజాత శ్రీనివాస్, ఉప సర్పంచ్, వీసీడీసీ అధ్యక్షులు, గ్రామ పెద్దలు ఏఈతో కలిసి చెరువు పరిస్థితిని పరిశీలించారు. చెరువు అభివృద్ధి, మరమ్మతు పనులకు సంబంధించిన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని వారు కోరారు. ఇందుకు అవసరమైన అంచనా (ఎస్టిమేట్)ను త్వరగా సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని ఏఈని కోరారు. అనంతరం సర్పంచ్ సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ.. పెద్ద చెరువు అభివృద్ధికి సంబంధించిన పనులపై అధికారులు త్వరగా స్పష్టమైన సమాచారం అందించాలని కోరారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## జీకే తండాలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 23** ఇందల్వాయి: మండలంలోని జీకే తండ గ్రామపంచాయతీ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 8 గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పూజా కార్యక్రమాలు ముగియడంతో బుధవారం గణపతి విగ్రహాలను భక్తుల సమక్షంలో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీకే తండ గ్రామ సర్పంచ్ శిరీష మహిపాల్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎలాంటి సమస్యలు, ఆపదలు లేకుండా వినాయకుడు జీకే తండ గ్రామాన్ని ఎల్లవేళలా కాపాడాలని కోరారు. అలాగే భగవంతుని ఆశీస్సులు జీకే తండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వీసీడీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



### వినాయకుడి శోభాయాత్రకు
## అధికారులు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** నగరంలో వినాయకుడి శోభాయాత్రకు అధికారులు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధికారులకు సూచించారు. బుధవారం నగరంలోని దుబ్బ చౌరస్తా నుంచి లలితా మహల్,గాంధీ గంజ్, నెహ్రూ పార్క్,గాంధీ చౌక్,పవన్ టాకీస్,గాజుల్ పేట్, పెద్ద బజార్, గోల్ హనుమాన్ మీదుగా వినాయకుల బావి వరకు శోభాయాత్ర రూట్ మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందూరులో నిర్వహించే గణపతి శోభాయాత్ర ఎంతో ప్రత్యేకమైనది అన్నారు. సుమారు వందేళ్లుగా అనంత చతుర్దశి (ఈ నెల 25న)న ప్రత్యేక రథంలో వినాయకుడి శోభాయాత్ర కొనసాగుతుందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని, విద్యుత్,



కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్, పోలీసు శాఖల సమన్వయంతో పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా విద్యుత్ దీపాల ఏర్పాటు, రోడ్లపై గుంతల పూడ్చివేత, అవసరమైన చోట బీటీ రోడ్ల నిర్మాణం, వినాయకుల బావి వద్ద సౌకర్యాలు పరిశీలించడం జరిగిందన్నారు. మండప నిర్వాహకులు శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి,కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ తిరుపతి, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ,పసునూరి రాము, జగదీష్ కులకర్ణి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, జ్యోతి మురళి, నాయకులు పంచరెడ్డి శ్యామ్, శ్రీనివాస్, మరావర్ కృష్ణ, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ మండలంలో పంటల వివరాల సేకరణ



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 23** ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన పంటల వివరాల సేకరణ డిజిటల్ క్రాఫ్ట్ ద్వారా సర్వేను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించినట్లు వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంతోష్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు ఈ వివరాలు ప్రామాణికంగా ఉపయోగపడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా సర్వే నిర్వహించాలని సూచించారు మంగళవారం లింగంపేట మండలంలోని పరమల్ల, శెట్టిపల్లి, సంగారెడ్డి, గ్రామాల్లో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ప్రక్రియ పరిశీలించి ఆయన రైతులకు సర్వేయర్లకు పలు సూచనలు చేశారు, రైతుల సర్వే నంబర్ల వారిగా వారు సాగు చేస్తున్న పంటలు ఎలాంటి పొరపాట్లు లేకుండా కచ్చితంగా నమోదు చేయాలని అన్నారు సర్వేయర్లు ఆన్ లైన్ పంట వివరాలు నమోదు చేసిన అనంతరం రైతు మొబైల్ కు సాధారణ మెసేజ్ వస్తుందని తమ సర్వే నెంబర్లు నమోదు చేసిన పంటల వివరాలు తప్పులు ఉంటే మెసేజ్ వచ్చినా 72 గంటలకు సంబంధిత విస్తీర్ణ అధికారిని సంప్రదించాలన్నారు రైతులు గ్రామాల్లోకి వచ్చే సర్వేయర్లను సర్వేలకు సహకరించి తమ సర్వే నంబర్ల పంట వివరాలను సరిగ్గా నమోదు చేసుకోవాలని సూచించారు,గ్రామాల వారీగా సర్వేయర్ల పేర్లు పరమల్ల గ్రామానికి ఈర్ల సాయిలు, శెట్టిపల్లి గ్రామానికి చెక్కరి దేవదాస్, సంగారెడ్డి గ్రామానికి మార్గం ఏసు, ఉన్నట్లు తెలిపారు

### ఇందల్వాయి ఎస్సీ
## కాలనీలో అన్నదాన కార్యక్రమం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 23** ఇందల్వాయి: మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ ఎస్సీ కాలనీలో కుల పెద్దమనుషులు, దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, కాలనీ ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పెద్దమనుషులు మాట్లాడుతూ.. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు, కార్యక్రమాన్ని నిర్వహించిన పెద్దమనుషులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్, సదర్ పెద్దమనిషి సత్తయ్య, తుప్ప సాయిబాబా, కె.పి. గంగారాం, పాశం చిన్న నర్సింలుతో పాటు పలువురు కుల పెద్దమనుషులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## డోంగ్లీ మండలంలో పలు గ్రామంలో వర్షం



**డోంగ్లీ సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలంలోని,మోఘు, లింబూర్, చిన్న టాక్లి, సిర్పూర్ గ్రామాల్లో బుధువారం మధ్యాహ్నం వర్షం కురిసింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండగా మధ్యాహ్నం వర్షం ప్రారంభమైంది. దీంతో వాతావరణం చల్లబడింది. వర్షంతో పంటలకు అవసరమైన తేమ లభించడంతో వ్యవసాయ పనులకు అనుకూలంగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## నవ సమాజ నిర్దేశకులు గురువులు

♦ పటాన్‌చెరులో ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

♦ 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం




**పటాన్‌చెరు(ప్రజాజ్యోతి)** దేశ భవిష్యత్తు నిర్మాణం తరగతి గదుల్లోనే జరుగుతుందని, ప్రతి విద్యార్థిని భావిభారత పౌరుడిగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమాన్ని బుధవారం పటాన్‌చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని కొనియాడారు. విద్యార్థులకు విద్యాబోధనతోపాటు నైతిక విలువలు, కుటుంబ బంధాలు, సామాజిక బాధ్యతలను తెలియజేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో అధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలను ప్రభుత్వంతోపాటు ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థల మధ్య నెలకొన్న పోటీతో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని, విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని అభినందించారు.



పటాన్‌చెరు నియోజకవర్గానికి ప్రతి రంగంలోనూ పేరు తీసుకొచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు.

**25 ఏళ్లుగా గురుపూజోత్సవం**

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను గురుపూజోత్సవం సందర్భంగా గత 25 ఏళ్లుగా



సన్మానించుకోవడం తనకు ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించడం సమాజ బాధ్యత అన్నారు.

**మొబైల్ వినియోగంపై అప్రమత్తత**

ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లు వినియోగం ప్రమాదకరంగా మారుతోందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతికతను అభివృద్ధికి ఉపయోగిస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని, దుర్వినియోగం చేస్తే సమాజానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల చదువుతోపాటు వారి ప్రవర్తన, మానసిక స్థితిపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన 93 మంది రైతులకు ఇళ్ల పట్టాలు

♦ కొండాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో పట్టాల పంపిణీ

**కొండాపూర్ ప్రజా జ్యోతి** భూములు కోల్పోయిన 93 మంది రైతులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని కొండాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులకు సిడీసీ, ఆత్మ కమిటీ చైర్మన్, తాసిల్దార్‌ల చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందించడం ద్వారా వారికి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు, పేద కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ.. భూములు




కోల్పోయిన 93 మంది లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టాలు అందిస్తున్నామని చెప్పారు. ఇళ్ల పట్టాలు పొందిన కుటుంబాలు వాటిని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం అందించే ఇతర సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మల్లారెడ్డి ,సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, తాసిల్దార్ అశోక్, తోగర్ పల్లి సర్పంచ్ దివ్య వాణి, అలియాబాద్ సర్పంచ్ లక్ష్మి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్, ప్రభుదాస్, నర్సింలు, సునీల్, గోపాల్, నాగేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, రెవెన్యూ సిబ్బంది కార్యకర్తలు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.








## వీ హబ్‌ను సందర్శించిన గీతం విద్యార్థినులు

♦ వ్యవస్థాపకత, స్టార్టప్‌లపై అవగాహన – మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో పారిశ్రామిక సందర్శన

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థినులు బుధవారం హైదరాబాద్‌లోని వీ హబ్ ను సందర్శించారు. గీతం మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పారిశ్రామిక సందర్శనలో విద్యార్థినులకు వ్యవస్థాపకత, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారత సెల్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ పర్యవేక్షణలో



నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థినులు, ఐదుగురు మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే రాష్ట్ర స్థాయి నోడల్ సంస్థగా పనిచేస్తున్న వీ హబ్ కార్యకలాపాలు, అక్కడ అందుతున్న పారిశ్రామిక సహకారం, మార్గదర్శకత్వం, నెట్‌వర్కింగ్, ఆవిష్కరణలు, వ్యాపార అభివృద్ధి అవకాశాలను విద్యార్థినులు తెలుసుకున్నారు. తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను వాస్తవ ప్రపంచ పారిశ్రామిక విధానాలతో అనుసంధానించుకునే అవకాశం ఈ సందర్శన ద్వారా లభించిందని విద్యార్థినులు తెలిపారు. ముఖ్యంగా మహిళా నాయకత్వం, వ్యవస్థాపకత, సృజనాత్మక ఆలోచనలు, సమస్యల పరిష్కారం, వ్యాపార అవకాశాలను గుర్తించడం వంటి అంశాలపై అవగాహన పెరిగిందన్నారు. విద్యార్థుల్లో ఉద్యోగ అవకాశాల అన్వేషణతోపాటు స్వయం ఉపాధి, స్టార్టప్‌ల స్థాపన దిశగా ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి పరిశ్రమల ఆధారిత కార్యక్రమాలు దోహదపడతాయని అధ్యాపకులు పేర్కొన్నారు. ఈ సందర్శన విద్యార్థినుల వృత్తిపరమైన, వ్యక్తిగత



అభివృద్ధికి ఉపయోగపడే అనుభవాత్మక అభ్యాసంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సీఎస్‌ఎస్ఈ విభాగం నుంచి జ్యోతి బంకాపల్లి, డాక్టర్ అపర్ణ, ఆర్కిటెక్చర్ విభాగం నుంచి డాక్టర్ సౌపూర్ణి పాల్, మనస్తత్వశాస్త్ర విభాగం నుంచి డాక్టర్ దుర్గేష్ నందిని తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# అందని ద్రాక్షలా పల్లె దవాఖాన

◆ ప్రారంభానికి నోచుకోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్



**చిన్నకోదూరు, సెప్టెంబర్23, (ప్రజాజ్యోతి):-** పల్లె ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం కాగితాలకే పరిమితమవుతోంది. హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసినా ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడంతో పల్లె దవాఖాన ప్రజలకు అందని ద్రాక్షలా మారింది. మండల కేంద్రమైన చిన్నకోదూరులో 20 లక్షల రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన సబ్ సెంటర్ ప్రారంభానికి నోచుకోక దిష్టిబొమ్మలా దర్శనమిస్తుంది. దీంతో ప్రభుత్వ వైద్య సేవలు తమకు అందుబాటులోనే అందుతాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగులుతోంది. జిల్లా పరిషత్ పాఠశాల వద్ద నిర్మించిన పల్లె దావఖానపై పట్టింపు కరవడంతో వృద్ధులు, గర్భిణీలు, ఇతరత్రా వైద్య సేవలు కావలసిన గ్రామస్తులు ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఎదురయింది. అయితే ఇక్కడి సబ్ సెంటర్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దూరం కావడంతో గ్రామ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అత్యవసర పరిస్థితుల్లో సాధారణ అనారోగ్య సమస్యలకు ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పకతప్పదు. ప్రజలకు నేరుగా ఉపయోగపడాల్సిన వైద్య కేంద్రం నేటికి ప్రారంభం కాకపోవడానికి గల కారణాలు వైద్యాధికారులు ప్రజలకు స్పష్టం చేయాల్సిన ఎంతైనా అవసరం ఉంది. ఇప్పటికీ ఎప్పుడో ప్రారంభమై ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన సెంటర్‌ను ఇకనైనా ఆలస్యం చేయకుండా ప్రారంభించి, వైద్య సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించడంతో పాటు అవసరమైన మందులు, వైద్య పరికరాలను అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

# మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ

– బీఆర్ఎస్ తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతులనే ప్రతిష్టించాలని, విగ్రహం ఎంత పెద్దదనేది ముఖ్యం కాదని, మట్టి గణపతి కి ప్రాధాన్యత ఇవ్వాలని బీఆర్ఎస్ తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి సూచించారు. పర్యావరణహిత సంప్రదాయానికి వెంకట్రావుపేట యువత శ్రీకారం కుట్టినట్లు ప్రతి గ్రామం మట్టి గణపతుల గ్రామంగా మారాలన్నారు. మండలంలోని వెంకట్రావుపేట నిమ్మతోటలో యువకులు బెజ్జనమైన నవీన్, గడ్డమీది నవీన్ లు స్వయంగా మట్టితో గణపతి విగ్రహాన్ని తయారు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామ సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ తో కలిసి రాంరెడ్డి గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని కుర్మ సంఘం వారు కొన్నేళ్లుగా మట్టి గణపతులను ఏర్పాటు చేసుకుంటున్నారని, అదే స్ఫూర్తితో నిమ్మతోట యువకులు 15 రోజుల పాటు శ్రమించి స్వయంగా విగ్రహాన్ని తయారు చేయడం అభినందనీయమన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాల నిమజ్జనం వల్ల జల కాలుష్యం, పర్యావరణానికి నష్టం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. విగ్రహం పెద్దదిగా ఉండటమే గొప్పతనం కాదని, సంప్రదాయాన్ని కాపాడుతూ పర్యావరణహితంగా మట్టి గణపతులను ఏర్పాటు చేయడం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి తమ గ్రామాలను మట్టి గణపతుల గ్రామాలుగా మార్చేందుకు ముందుకు రావాలని రాంరెడ్డి కోరారు. ఈ సందర్భంగా మట్టి విగ్రహాన్ని స్వయంగా తయారు చేసిన యువకులను అభినందించారు.

### ముద్రలోన్ ద్వార

# రజకులకు వాషింగ్ మిషన్ మంజూరు



**తొగుట, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** ముద్ర లోన్ ద్వార రజకులకు వాషింగ్ మిషన్ లు మంజూర అయినట్లు బుదవారం లబ్ధిదారులు ఒక ప్రకటనలో తెలిపారు. తొగుట గ్రామంలో పీఎం విశ్వకర్మ యోజన కింద గ్రామానికి చెందిన కొందరే రజకులకు గత రెండు నెలల క్రితం యువతకు ఉపాధి శిక్షణ సిద్దిపేట జిల్లా కేంద్రంలో శిక్షణ ఇచ్చి లాండ్రి షాప్ కు ముద్ర లోన్ అందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో ఎంపికైన ముగ్గురికి రజక కులస్తులైన గౌరవరం నాగరాజు గౌరారం సత్తయ్య అభి, యాదయ్య లకు వాషింగ్ మిషన్ లను ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరైనా రజకుల్లో యువకులు నిరుద్యోగులుగా ఉన్నవారికి శిక్షణ ఇచ్చి వారికి కూడా ఇలాంటి పరికరాలు అందజేస్తారని, తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వెంకట్రాముల బాల్ రెడ్డి, పాగాల రాజిరెడ్డి, చిక్కుడు నరేందర్ లు పాల్గొన్నారు.

# వెలికట్టలో 118 మందికి నోటీసులు



**కొండపాక సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి ):-** కొండపాక మండలం వెలికట్ట శివారులోని 271 సర్వే నంబర్ లో గల ప్రభుత్వ భూమిని అధికారులు సర్వే చేపట్టిన విషయం తెలిసిందే. కాగా గతంలో ఈ భూమిని పొందిన వారికి అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. బుధవారం 118 మందికి నోటీసులు అందజేశారు. ఎవరైతే ఈ సర్వే నెంబర్ భూమిలో ఉన్నారో వారి భూమికి సంబంధించిన ఆధారాలను చూపించాలని నోవదుసులు జారీ చేయడంతో సదరు రైతులు అధికారులకు తమ ఆధారాలను అందివ్వడంలో నిమగ్నమయ్యారు. ఆధారాలు చూపించిన వారి భూములకు అధికారులు హద్దులు నిర్ణయించారు. బుధవారం 45 ఎకరాల్లో పలువురు రైతుల భూమి హద్దులు ఏర్పాటు చేశారు . ఈ సర్వే నంబర్ లోని మొత్తం 327 ఎకరాల భూమి వివరాలు సేకరించి హద్దులు ఏర్పాటు చేయనున్నారు.

### లబ్ధిదారులకు రేషన్ కార్డులను

# పంపిణీ చేసిన సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్



**దౌల్తాబాద్,సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి):** ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్. బుధవారం మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే ప్రజాపంపిణీ వ్యవస్థలోని సరుకులు, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామస్థాయిలో సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునైనా రాణి, జీపీఓ రాఘవేందర్, ఉపసర్పంచ్ శామవ్వ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో వైభవంగా పూజలు

◆ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు ◆ భక్తిశ్రద్ధలతో మహాగణపతి ఊరేగింపు





**కొమురవెల్లి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):-** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న మహాగణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. వైదిక, ఆగమ శాస్త్రోక్త సంప్రదాయాల ప్రకారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మల్లికార్జున స్వామివారి ప్రాతఃకాల పూజ అనంతరం క్షేత్రపాలక పూజ నిర్వహించారు. అనంతరం మహాగణపతి స్వామివారి సన్నిధిలో గణపతి పూజ, గౌరీ పూజ, దీప పూజ, జగద్గురు పంచాచార్య పూజ, నవగ్రహ పూజ, దిక్పాలక పూజ, ప్రధాన కలశ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మహాగణపతి స్వామివారికి షోడశోపచార పూజలు, ఉత్తర పూజతో పాటు కూష్మాండ బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**వైభవంగా మహాగణపతి ఊరేగింపు**

మహాగణపతి స్వామివారిని పల్లకిలో అధిష్ఠింపజేసి ఆలయ అర్చకులు, ఆగమ పాఠశాల విద్యార్థుల వేదఘోషలు, భజనలు, మేళతాళాలు, ఒగ్గు పూజారుల డమరుక ధ్వనుల నడుమ ఆలయ పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.



అనంతరం శ్రీ స్వామివారి పుష్కరిణి కోనేరు వద్ద గంగా పూజ నిర్వహించి, త్రిశూల స్నానం, నిమజ్జనం, కంకణ విసర్జన కార్యక్రమాలను వైదిక సంప్రదాయాల ప్రకారం నిర్వహించారు.

**మల్లన్న స్వామికి రుద్రాభిషేకం**

పుష్కరిణి కోనేరు నుంచి వెండి కుంభంలో పవిత్ర జలాన్ని తీసుకువచ్చి గర్భాలయంలోని శ్రీ మల్లికార్జున స్వామివారికి ప్రత్యేకంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం మహానీరాజనం, మహామంత్ర పుష్ప సమర్పణ చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, ఒగ్గు పూజారులు, ఆగమ పాఠశాల విద్యార్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. మహాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# 'సోషల్ వాలా' వెబ్‌సైట్ ఆవిష్కరణ

◆ వెబ్ సైట్ రూపొందించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సుద్దాల రంజిత్ కుమార్

◆ వినూత్న కార్యక్రమాలతో సిద్దిపేట సోషల్ ఫోరం ఆదర్శంగా నిలుస్తోంది ◆ రమేశ్, డీఈఓ సిద్ధిపేట జిల్లా



**నంగునూరు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):** విద్యార్థుల్లో సాంఘిక శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించి బోధన, అభ్యసన ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు సిద్దిపేట జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఫోరం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర విద్యార్థుల కోసం సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన సుద్దాల రంజిత్ కుమార్ రూపొందించిన 'సోషల్ వాలా' వెబ్‌సైట్‌ను జిల్లా విద్యాధికారి (డీఈఓ) సిహెచ్.రమేశ్ బుధవారం ఆవిష్కరించారు. సుద్దాల రంజిత్ కుమార్ ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ధూళిమిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. సిద్దిపేట జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం జిల్లా అధ్యక్షుడు మామిడి పూర్ణచంద్రరావు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ధూళిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుద్దాల రంజిత్ కుమార్ ఈ వెబ్‌సైట్‌ను రూపొందించారు. సాంఘిక శాస్త్రాన్ని విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా, అవసరమైన విద్యా సమాచారాన్ని ఒకే డిజిటల్ వేదిక ద్వారా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో 'సోషల్ వాలా' వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు సుద్దాల రంజిత్ కుమార్ తెలిపారు. సాంఘిక శాస్త్రానికి సంబంధించిన వివిధ అంశాలను విద్యార్థులకు సులభంగా చేరువ అయ్యేలా చేయడం, పాఠ్యాంశ బోధనలో ఉపాధ్యాయులకు సహాయపడేలా డిజిటల్ వనరులను అందించడం వంటి లక్ష్యాలతో ఈ వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను విద్యారంగంతో అనుసంధానం చేయడంలో భాగంగా ఈ ప్రయత్నం చేపట్టారు. వెబ్‌సైట్ ఆవిష్కరణ సందర్భంగా సిద్దిపేట డీఈఓ సిహెచ్.రమేశ్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయుల ఫోరమ్‌లలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం వినూత్నంగా, సృజనాత్మకంగా కార్యక్రమాలను చేపడుతోందని అభినందించారు. కొత్త ఆలోచనలతో విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను రూపొందిస్తూ సాంఘిక శాస్త్ర ఫోరం ఇతర సబ్జెక్టు ఫోరమ్‌లకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సాంకేతికతను వినియోగించుకుని విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వనరులను అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మామిడి పూర్ణచంద్రరావు, 'సోషల్ వాలా' వెబ్‌సైట్ రూపకర్త సుద్దాల రంజిత్ కుమార్ లను అభినందించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా కొనసాగుతున్నాయని ఫోరం ప్రతినిధులు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సాంఘిక శాస్త్ర బోధనను మరింత ఆసక్తికరంగా, ప్రభావవంతంగా మార్చేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మామిడి పూర్ణచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రాంగోపాల్ రెడ్డి, పలువురు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వినాయకుడికి ప్రత్యేక పూజలు

◆ పిఎస్‌సి ఎస్ డైరెక్టర్ నల్ల ఆంజనేయులు



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి** గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వినాయక నవరాత్రుల సందర్భంగా లంబోదరునికి ప్రత్యేక పూజలను నిర్వహించిన పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ నల్ల ఆంజనేయులు దంపతులు. బుధవారం మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ నల్ల ఆంజనేయులు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండే వర్షాలు సమృద్ధిగా కురిసే పాడిపంటలు బాగా పండాలని లంబోదరునికి ప్రత్యేక పూజలను నిర్వహించామన్నారు.

### తెలంగాణ హౌసింగ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ ఐఏఎస్ గౌతమ్ మర్యాదపూర్వక కలిసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ గౌతమ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి. బుధవారం హైదరాబాదులోని తెలంగాణ హౌసింగ్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ ను కలిసి ఇందిరమ్మ గృహాలను ఎల్ త్రీ ఉన్న గృహాలకు సవరించాలని నిరుపేదలకు గృహాలను మంజూరు చేయాలని కోరేమన్నారు. దౌల్తాబాద్, రాయపోల్, మండలాలకు సంబంధించిన లబ్ధిదారులు ను గుర్తించి ఎల్ త్రీ లో ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలని తెలియజేశామన్నారు వారు వెంబడే స్పందించి ఎల్ త్రీలో ఉన్న లబ్ధిదారులకు గృహాలను త్వరలోనే మంజూరు చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బోర్రోల్ల స్వామి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బాల శేఖర్ రెడ్డి, నవీన్, స్వామి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

### పాలమాకుల అంగన్వాడీ

# కేంద్రంలో పోషణ మాసోత్సవాలు





**నంగునూరు, సెప్టెంబరు 23 (ప్రజా జ్యోతి):-** మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఏసీడీపీఓ హరిత, గ్రామ సర్పంచ్ ఓజాలు ప్రారంభించి మాట్లాడారు. అందుబాటులో ఉన్న ఆకుకూరల్లో మంచి పోషకారాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం గర్భవతులకు ప్రత్యేకంగా పోషకాహారాలు ఉచితంగా అందజేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు. గర్భిణులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించగా, చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ రజిత, స్థానిక ఏఎన్ఎం పద్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, హెల్త్ అసిస్టెంట్ మహేందర్, అంగన్వాడీ టీచర్లు రజిత, నర్సమ్మ, రెహనా బేగం, ఆశ వర్కర్లు గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చు

## సదరం కేంద్రం ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):** శారీరక లోపం ఎదుగుదలకు అడ్డంకి కాదని, పట్టుదలతో ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రూ.10 లక్షల సెర్ప్ నిధులతో ఏర్పాటు చేసిన వికలత్వ నిర్ధారణ పరీక్ష (సదరం) కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ సదరం శిబిరానికి వచ్చే దివ్యాంగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం సర్టిఫికెట్ అందేలా చర్యలు తీసుకోవాలని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన వసతులు, సిబ్బంది వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రేబిస్‌పై నిర్లక్ష్యం వద్దు అప్రమత్తతే రక్షణ

- సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు అవగాహన వారోత్సవాలు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే సుధాకర్ లాల్



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** రేబిస్ వ్యాధి ప్రమాదంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు రేబిస్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.సుధాకర్ లాల్ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు రేబిస్ నివారణ, జంతువుల కాటు అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కుక్క లేదా ఇతర జంతువులు కరిచినప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని డీఎంహెచ్ఓ సూచించారు. జంతువు కరిచిన వెంటనే గాయాన్ని ప్రవహించే నీరు, సబ్బుతో కనీసం 15 నిమిషాల పాటు శుభ్రంగా కడగడం అత్యంత ముఖ్యమైన ప్రాథమిక చికిత్స అని తెలిపారు. గాయంపై పసుపు, మిరపపొడి, నూనె, మట్టి వంటి పదార్థాలను రాయడం వల్ల ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుందని, వాటిని ఉపయోగించరాదని సూచించారు. గాయం అయిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యుల సూచన మేరకు రేబిస్ నిరోధక టీకాలు తీసుకోవాలని తెలిపారు. అవసరాన్ని బట్టి రేబిస్ ఇమ్యునోగ్లోబులిన్ (ఆర్ ఐ జి) కూడా ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. చికిత్సలో ఆలస్యం చేస్తే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. పెంపుడు కుక్కలు, ఇతర జంతువులకు క్రమం తప్పకుండా రేబిస్ టీకాలు వేయించడం యజమానుల బాధ్యత అని తెలిపారు. వీధి కుక్కల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నారులను వాటికి దూరంగా ఉంచేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సరైన సమయంలో వైద్య చికిత్స పొందడం ద్వారా రేబిస్‌ను పూర్తిగా నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు.

# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరే లక్ష్యం

- నీటిని పొదుపుగా వినియోగించాలి
- సర్పంచ్ జుట్టు రామస్వామి
- హర్ ఘర్ జల్--జల్ అర్పణ్ దివస్‌లో విద్యార్థులకు అవగాహన








**చేవెళ్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించడంతోపాటు నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అంతారం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి అన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో హర్ ఘర్ జల్--జల్ అర్పణ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈ హారిక, ఏఈ మనీషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తాగునీటి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటితోపాటు బోర్‌వెల్, మినరల్ వాటర్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. నీటి వనరుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలి. ఇంటి వద్ద నీటి లీకేజీలను వెంటనే అరికట్టాలి.

వర్షపు నీటిని సంరక్షించాలి. భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి అని సర్పంచ్ సూచించారు. స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంటేనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, గ్రామ అభివృద్ధికి కూడా ఇది ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు నీటి సంరక్షణపై అవగాహన పెంచుకుని, తమ కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ కావలి వెంకటేష్ బాబు వార్డు సభ్యులు బాలకృష్ణ జుట్టు సుధాకర్ జుట్టు జయమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువు పొడిగించాలి

## కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**తాండూరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'చేయూత పెన్షన్ పథకానికి దరఖాస్తులు సమర్పిం చడానికి మరింత గడువు పెంచా లని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేదలు, దళితులు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేయడం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణాలు చేసిన సమయానికి కావలసిన సర్టిఫికెట్లు సమకూర్చుకోలేని పరిస్థితి ఉందన్నారు. అర్హులైన అందరికీ చేయూత పెన్షన్ అందిస్తామన్న ప్రభుత్వ లక్ష్యాన్ని ఇంకా చేరుకోలేదని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దరఖాస్తు గడువును పెంచడంతోపాటు స్థానికంగా హెల్ప్ డెస్క్‌లు కూడా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాళ్లపూర్ రైతుల భూ పోరాటానికి బీఆర్ఎస్ అండ..





- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డికి గ్రామస్తుల ఘన సన్మానం
- రైతుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని హామీ

**పరిగి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** కాళ్లపూర్ గ్రామ రైతుల భూ సమస్య పరిష్కారం కోసం కొనసాగుతున్న ఉద్యమానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకత్వానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల భూముల పరిరక్షణ కోసం చేపట్టిన పోరాటానికి మద్దతు తెలిపిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులను కాళ్లపూర్ గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.

గ్రామ సర్పంచ్ పులేందర్, మాజీ సర్పంచ్ జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డికి శాలువా కప్పి, పూలమాలలతో సన్మానించిన అనంతరం మాట్లాడుతూ గ్రామ భూ సమస్యను రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యగా భావించి తమకు అండగా నిలిచినందుకు గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

కాళ్లపూర్ గ్రామ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యపై గత కొంతకాలంగా వివిధ స్థాయిల్లో ఆందోళనలు, వినతిపత్రాల సమర్పణ, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ క్రమంలో తమ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, రైతుల పక్షాన నిలబడి పోరాటానికి మద్దతు ఇవ్వడంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు.

ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల భూములు, జీవనోపాధికి సంబంధించిన అంశాలు అత్యంత ప్రాధాన్యత కలిగినవని అన్నారు. రైతుల హక్కులను కాపాడేందుకు అవసరమైతే ఏ స్థాయిలోనైనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. కాళ్లపూర్ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రైతుల భూములకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని, ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను గౌరవించి సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని ఆయన కోరారు.

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, రైతు ప్రతినిధులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు అలాగే గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం గ్రామ ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని, తమ హక్కుల సాధన కోసం చట్టబద్ధమైన మార్గాల్లో పోరాటాన్ని కొనసాగించాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు.

# శివ ఎన్‌క్లేవ్‌లో సమస్యల పరిశీలన మాజీ కార్పొరేటర్ ముద్దం







**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని శివ ఎన్‌క్లేవ్‌లో నెలకొన్న పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ సమస్యలను మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అభివృద్ధి, మౌలిక వసతుల పనులను చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మధు గౌడ్, బలవంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సోమేష్, హనుమంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నింటిలో కన్నా అన్నదానమే గొప్పదానం







- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కొత్తూరు మున్సిపాలిటీలో పలు వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- హాజరైన సీఐ నాగార్జున రెడ్డి, ఎమ్మార్వో ముంతాజ్ బేగం, మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి
- పాల్గొన్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

**కొత్తూరు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** అన్నింటిలో కన్నా అన్నదానమే గొప్పదానమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు వినాయక మండపాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు. అనంతరం కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్ నగర్ కాలనీలో బాల వినాయక యూత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిలకమర్రి నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున రెడ్డి,ఎమ్మార్వో ముంతాజ్ బేగం,మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, సర్పంచులు ఎర్రోళ్ల జగన్, దయానంద్ గుప్తా,గబ్రు చౌహాన్,బాసు నాయక్,మాజీ సర్పంచ్ జగన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ గౌడ్,ఎమ్మె సత్తయ్య,ఇందూరి శ్రీనివాస్,జంగ నరసింహ,పీర్లగూడెం మహేష్ గౌడ్,కర్రోల్ల సురేందర్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నవీన్ చారి, చింత సాయి తేజశ్వర్,రవీందర్ యాదవ్,ఎస్ బి పల్లి సురేష్,రాజు యాదవ్,గోవిందు నాయక్,పాశం కృష్ణ, బబ్లు,పెంటయ్య యాదవ్,కొండారెడ్డి సుమన్, నరసింహ గౌడ్,కృష్ణ,తీగాపూర్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యమకారుల హామీల అమలుకు రిలే నిరాహార దీక్షలు

## అల్వాల్‌లో 7వ రోజుకు చేరుకున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ దీక్షలు



**అల్వాల్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అల్వాల్ సర్కిల్ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉద్యమకారులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. 7వ రోజు రిలే నిరాహార దీక్షలో పుట్నాల కృష్ణ, సత్తయ్య కూర్చున్నారు. ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ మరియు సీనియర్ జర్నలిస్టు శ్రీరాములు పాల్గొని ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పటోళ్ల సురేందర్ రెడ్డి, ఏ.డి.దయాకర్, ఢిల్లీ పరమేష్, మల్లేష్, నగేష్, సంగమేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని జేఏసీ ప్రతినిధులు తెలిపారు.

# సహోద్యోగి కుటుంబాన్ని ఆదుకున్న పీఆర్‌టీయూ సభ్యులు



**పరిగి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని రంగంపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్, కొడంగల్ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందడంతో, వారి కుటుంబానికి పీఆర్‌టీయూ పరిగి అలాగే దోమ మండల శాఖల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దోమ అమర్‌నాథ్ మాట్లాడుతూ, పీఆర్‌టీయూ కుటుంబ సభ్యులను తమ కుటుంబ సభ్యులుగానే భావించి ఆర్థిక చేయూత అందించడం అభినందనీయమైన పరిణామమని తెలిపారు. సమాజంలో ఎవరికైనా ఆపద సంభవించినప్పుడు ఇదే విధంగా స్పందించాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామాంజనేయులు, గిరిమోని గోపాల్, బుగయ్య, దోమ మండల శాఖ అధ్యక్షుడు కేశవులు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సింగ్, పరిగి మండల శాఖ అధ్యక్షుడు మంచనపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి.మనోహర్, జీహెచ్‌ఎం బాలయ్య, జిల్లా నాయకులు శ్రీశైలం, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్, ఆదిశంకర్, వీరప్ప, మహేందర్, సాయిలు, సతీష్, రమేష్, సత్తయ్య, బీమ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మృతుని తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారు.

# సూర్యనగర్‌లో భక్తి సందడి.. ప్రజా భద్రతపై అవగాహన

## గణేష్ పూజతో పాటు డ్రగ్స్, సైబర్ మోసాలపై పోలీసుల హెచ్చరిక



**అల్వాల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** సూర్యనగర్ కాలనీలో భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎ.హెచ్.ఓ. సుజాత, ఎస్.ఐ. రాఘవేంద్ర రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, దొంగతనాలు, మనీ స్కామ్‌లు, సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు లేదా మోసాలకు సంబంధించిన ఘటనలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ఉదయ్ ప్రకాష్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు జగదీష్, భూపతి రెడ్డి, రవీందర్, నవీన్, సంతోష్, మనోజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి కార్యక్రమంతో పాటు ప్రజా భద్రత, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో విమాన ఇంజిన్ నిర్వహణ సేవలను విస్తరించేందుకు జీఎంఆర్ ఏరో టెక్నిక్, స్టాండర్డ్ ఏరో భాగస్వామ్యం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలోని ప్రముఖ విమానాల నిర్వహణ, మరమ్మతు మరియు సమగ్ర పరిశీలన సేవల సంస్థ జీఎంఆర్ ఏరో టెక్నిక్ ప్రపంచంలోని ప్రముఖ స్వతంత్ర ఏరోస్పేస్ ఇంజిన్ అనంతర మార్కెట్ మరియు విమాన నిర్వహణ, మరమ్మతు, సమగ్ర పరిశీలన సేవల సంస్థల్లో ఒకటైన స్టాండర్డ్ ఏరోతో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో విమానంలోనే ఇంజిన్ నిర్వహణ మరియు సాంకేతిక సహాయ సేవలను అందించే అధీకృత సేవా కేంద్రంగా జీఎంఆర్ ఏరో టెక్నిక్‌ను ఏర్పాటు చేసే దిశగా కీలక ముందడుగు పడింది.

ఈ భాగస్వామ్యం ద్వారా ఇంజిన్ అనంతర మార్కెట్ సేవల్లో స్టాండర్డ్ ఏరోకు ఉన్న విస్తృత నైపుణ్యం, జీఎంఆర్ ఏరో టెక్నిక్ అభివృద్ధి చేస్తున్న విమాన నిర్వహణ, మరమ్మతు మరియు సమగ్ర పరిశీలన సామర్థ్యాలు, అలాగే భారతదేశంలోని దాని వ్యూహాత్మక స్థానం ఒకటిగా కలవనున్నాయి. ప్రతిపాదిత సేవా కేంద్రం ద్వారా ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని విమానయాన సంస్థలు మరియు విమాన ఆపరేటర్లకు ప్రత్యేక విమాన ఇంజిన్ నిర్వహణ, సాంకేతిక సహాయ సేవలను అందించనున్నారు. తద్వారా విమానాలు సేవలకు దూరంగా ఉండే సమయాన్ని తగ్గించడంతో పాటు, కార్యకలాపాల సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

జీఎంఆర్ ఏరో టెక్నిక్ అధ్యక్షుడు అశోక్ గోపీనాథ్ మాట్లాడుతూ ఆసియా-పసిఫిక్ ప్రాంతానికి అధునాతన ఇంజిన్ సహాయ సామర్థ్యాలను అభివృద్ధి చేసే దిశగా జీఎంఆర్ ఏరో టెక్నిక్ ప్రయాణంలో స్టాండర్డ్ ఏరోతో మా భాగస్వామ్యం ఒక ముఖ్యమైన మైలురాయి. ఇంజిన్ అనంతర మార్కెట్ సేవల్లో స్టాండర్డ్ ఏరోకు ఉన్న ప్రపంచస్థాయి నైపుణ్యాన్ని మా మౌలిక సదుపాయాలు మరియు ప్రాంతీయ ఉనికితో కలపడం ద్వారా విమానయాన సంస్థలు మరియు ఆపరేటర్లకు మరింత విలువను అందించే వేగవంతమైన విమాన ఇంజిన్ నిర్వహణ సహాయ సేవల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ భాగస్వామ్యం విమాన నిర్వహణ, మరమ్మతు మరియు సమగ్ర పరిశీలనతో పాటు ప్రత్యేక విమానయాన సేవలకు భారతదేశాన్ని ప్రముఖ కేంద్రంగా నిలపాలన్న మా దృష్టిని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.




ఈ ప్రకటనపై స్టాండర్డ్ ఏరో తరపున స్పందిస్తూ ప్రపంచ విక్రయాల సీనియర్ ఉపాధ్యక్షురాలు రెబెక్కా లేన్ మాట్లాడుతూ జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో ఈ కొత్త భాగస్వామ్యం ద్వారా భారతదేశంలోని ఆపరేటర్లకు మేము ఇప్పటికే అందిస్తున్న సహాయ సేవలను మరింత బలోపేతం చేయడం పట్ల స్టాండర్డ్ ఏరో సంతోషంగా ఉంది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య విమానయాన మార్కెట్లలో భారత్ ఒకటి అన్నారు. దేశం నిర్దేశించుకున్న ప్రతిష్ఠాత్మక ప్రాంతీయ అనుసంధాన లక్ష్యాలను సాధించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న ఆపరేటర్లకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు స్టాండర్డ్ ఏరో కట్టుబడి ఉంది. ఇండోనేషియాలోని జీఎంఎఫ్ ఏరోఏషియాతో గతంలో ప్రకటించిన భాగస్వామ్యానికి ఏడాది కూడా పూర్తికాకముందే జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో ఈ కొత్త భాగస్వామ్యం ఏర్పడటం, ప్రపంచస్థాయిలో స్థానిక సహాయ సేవలను అందించేందుకు స్టాండర్డ్ ఏరోకున్న నిబద్ధతను మరింత స్పష్టంగా తెలియజేస్తోంది అన్నారు.

# అమ్మను మించిన దైవం ఉన్నదా?

- డాక్టర్ రఘు మాతృమూర్తి పుష్పలత ద్వాదశ దిన కర్మకు తరలి వచ్చిన అన్ని పార్టీల నాయకులు
- పుష్పలతకు ఘన నివాళులు..
- రఘు కుటుంబాన్ని పరామర్శించిన రాజకీయ, సామాజిక ప్రముఖులు

కోరుట్ల, సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి
తల్లి ప్రేమకు మించిన అనుబంధం లేదని, తల్లి స్థానాన్ని మరెవరూ భర్తీ చేయలేరని పలువురు పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు మాతృమూర్తి చిట్నేని పుష్పలత ఇటీవల పరమపదించడంతో బుధవారం మెట్ పల్లి పట్టణంలో వెల్లుల రోడ్ విదిల్ రెడ్డి గార్డెన్‌లో ద్వాదశ దిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై పుష్పలతకు నివాళులర్పించారు.

**– పుష్పలత మృతి పట్ల సంతాపం**

పుష్పలత మృతి పట్ల పలువురు నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, పుష్పలత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కుటుంబంలో తల్లికి ఉన్న స్థానం ఎంతో గొప్పదని, తల్లిని కోల్పోవడం పూడ్చలేని లోటని అన్నారు. పుష్పలత కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు.

**– రాజకీయాలకు అతీతంగా తరలివచ్చిన నేతలు**

డాక్టర్ రఘు మాతృమూర్తి ద్వాదశ దిన కర్మ కార్యక్రమానికి నియోజకవర్గంలోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరు కావడం ప్రత్యేకంగా నిలిచింది. రాజకీయ భేదాలను పక్కనపెట్టి నాయకులు ఒకే





వేదికపైకి వచ్చి పుష్పలతకు నివాళులర్పించారు.కోరుట్ల నియోజకవర్గంలో వివిధ రాజకీయ, సామాజిక వర్గాలతో డాక్టర్ రఘుకు ఉన్న పరిచయాలు, సంబంధాలకు ఈ కార్యక్రమంలో హాజరైన జనసందోహం నిదర్శనంగా నిలిచింది. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.

**– భావోద్వేగ వాతావరణంలో కార్యక్రమం**

ద్వాదశ దిన కర్మ సందర్భంగా విదిల్ రెడ్డి గార్డెన్‌లో విషాదభరిత వాతావరణం నెలకొంది. పుష్పలతను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు భావోద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమానికి వచ్చిన పలువురు ప్రముఖులు డాక్టర్ రఘును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.తల్లి తన పిల్లల జీవితానికి మార్గదర్శకురాలిగా నిలుస్తుందని, కుటుంబాన్ని ప్రేమానురాగాలతో ముందుకు నడిపించే తల్లి లేకపోవడం ఎప్పటికీ పూడ్చలేని లోటని పలువురు పేర్కొన్నారు. పుష్పలత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

**– డాక్టర్ రఘు కుటుంబానికి అండగా నిలిచిన నియోజకవర్గ ప్రజలు**

పుష్పలత మృతి వార్త వెలువడిన నాటి నుంచి డాక్టర్ రఘు కుటుంబాన్ని వివిధ వర్గాల ప్రజలు పరామర్శిస్తూ వచ్చారు. ద్వాదశ దిన కర్మ సందర్భంగా కూడా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తల్లి మృతితో విషాదంలో ఉన్న కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**– అమ్మను మించిన దైవం ఉన్నదా?**

తల్లి ప్రేమ, త్యాగం, ఆప్యాయతలకు సాటిగా ప్రపంచంలో మరేదీ లేదని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. పిల్లల ఎదుగుదలలో తల్లి పాత్ర మరువలేనిదని, జీవితంలో ఎన్నో విజయాలు



సాధించినా తల్లి లేని లోటు ఎప్పటికీ తీరదని అన్నారు. పుష్పలత భౌతికంగా దూరమైనప్పటికీ ఆమె అందించిన ప్రేమ, ఆప్యాయతలు, కుటుంబానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఆమె జ్ఞాపకాలు కుటుంబ సభ్యుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.

**– పుష్పలతకు ఘన నివాళులు**

విదిల్ రెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన ద్వాదశ దిన కర్మ కార్యక్రమం పుష్పలతకు ఘన నివాళి కార్యక్రమంగా కొనసాగింది. వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో తాము భాగస్వాములమని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సామాజికవేత్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్లకు క్షేత్రస్థాయి పరిశీలన

### ఇంటింటికీ వెళ్లి అర్హతలపై అధికారుల ఆరా?

ఎండపల్లి, సెప్టెంబరు 23, ప్రజాజ్యోతి,
తెలంగాణలో చేయూత పథకం కింద కొత్త పెన్షన్ల మంజూరుకు సంబంధించి ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభమైంది. వెరిఫికేషన్ అధికారి, మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ ఆధ్వర్యంలో సర్పంచ్



గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, పాలకవర్గం సమన్వయంతో అధికారులు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు.కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ వనరులు, జీవనోపాధి, సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిశీలిస్తూ దరఖాస్తుల్లో పేర్కొన్న సమాచారం వాస్తవ పరిస్థితులతో సరిపోల్చి చూస్తున్నారు. అర్హతల నిర్ధారణ ప్రక్రియ కొనసాగుతుండటంతో కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి.

## జగన్ కుటుంబానికి వి.హెచ్.ఆర్ భరోసా

### పిల్లల చదువుల కోసం రూ.2 లక్షల ఆర్థిక సాయం,



ఎండపల్లి, సెప్టెంబరు 23 ,ప్రజా జ్యోతి
ఇటీవల మృతి చెందిన మండలంలోని గుల్లకోట కు చెందిన ఎండపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సింహాచలం జగన్ కుటుంబాన్ని వి.హెచ్.ఆర్వ్యాల్ల హరీష్ రెడ్డి పరామర్శించి అండగా నిలిచారు. జగన్ పిల్లల చదువుల కోసం తన తరఫున రూ.లక్ష, అమెరికాలోని తన ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ మిత్రుల తరఫున మరో రూ.లక్ష.. మొత్తం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు,అలాగే మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ, ఎండపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గణేశుడికి అడిషనల్ డీసీపీ..సీఐ ప్రత్యేక పూజలు

కరీంనగర్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):
కరీంనగర్ ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ, ఆదర్శనగర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, త్రీటౌన్ సీఐ తిరుమల్ గౌడ్ హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు గణేష్ నిమజ్జన కార్యక్రమానికి



సంబంధించి నిర్వాహకులకు పలు సూచనలు,సలహాలు అందించారు.నిమజ్జన ఊరేగింపు సందర్భంగా పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భక్తులు,యువత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.పోలీసు అధికారుల రాకతో ఆదర్శనగర్‌లో భక్తి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు,యూత్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గోపు నరేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



చొప్పదండి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):
చొప్పదండి మండలం చాకుంట గ్రామంలో మాజీ ఎంపీటీసీ గోపు నరేందర్ రెడ్డి మంగళవారం పిడుగుపాటుకు మృతి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నరేందర్ రెడ్డి అకాల మరణం తనను తీవ్రంగా కలచి వేసిందని, పిడుగుపాటుతో నరేందర్ రెడ్డి ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని సుంకె పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయని తెలిపారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని కోరారు. పిడుగుపాటు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల భద్రతకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సుంకే రవిశంకర్ డిమాండ్ చేశారు.

## డీజే లు వద్దు బాజా నే ముద్దు

కొనరావుపేట,సెప్టెంబర్.23(ప్రజాజ్యోతి)
డీజే లు వద్దు బాజా నే ముద్దు అని కొనరావుపేట ఎస్ ఐ బి రామ్మోహన్ కోరారూ. వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై బి. రామ్మోహన్ మాట్లాడుతూ డీజే వద్దు.. బాజానే ముద్దు అంటూ నిమజ్జన వేడుకల్లో శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండాలని సూచించారు. నిమజ్జనం రోజున మధ్యాహ్నం నుంచే గణపతులను నిమజ్జనానికి తరలించాలని, నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీజేలకు ఎలాంటి అనుమతి ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనవద్దని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను నిర్వహించాలని సూచించారు. మండలంలోని 28 గ్రామాల ప్రజలు, గణపతి మండపాల నిర్వాహకులు పోలీసు, రెవెన్యూ అధికారులకు సహకరించి నిమజ్జన వేడుకలను విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై కోరారు.




## ప్రజలు ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిమజ్జన వేడుకలు నిర్వహించాలి

- భక్తిశ్రద్ధలతో వేములవాడలో వినాయక నిమజ్జనోత్సవం
- పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహం ఏర్పాటు..

వేములవాడ,సెప్టెంబర్,23:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలో వినాయక నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగి, బుధవారం నిమజ్జనోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తొమ్మిది రోజుల పాటు బ్రాహ్మణోత్తములు, వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించిన విఘ్నేశ్వరుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలిస్తున్నారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి నిమజ్జన వేడుకల్లో పాల్గొని స్వయానా జీపు నడిపారు.. అనంతరం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లతో కలిసి సరదాగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించారని తెలిపారు. నిమజ్జనోత్సవ సందర్భంగా భక్తులు విఘ్నేశ్వరుడిని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ ప్రాంత ప్రజలను చల్లగా చూడాలని, ఎలాంటి కీడు, విఘ్నాలు కలగకుండా ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ ప్రతికూల ప్రభావాలు ఈ ప్రాంతంపై పడకుండా చూడాలని గణనాథుడిని వేడుకున్నారు.



నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గుడి చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారనీ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకున్న మన్నారు. దేశవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలు, మహానగరాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో మంటపాల నిర్వాహకులు, భక్తులు ప్రభుత్వ అధికారులు, పోలీసులు, రెవెన్యూ, స్థానిక పాలకవర్గాలు సూచించిన నిబంధనలు, సలహాలను పాటించాలని కోరారు. భక్తి భావంతో పాటు క్రమశిక్షణ, ప్రశాంతతను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.విఘ్నేశ్వరుడి సంపూర్ణ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని విప్ ఆకాంక్షించారు.

## వాణినికేతన్ హై స్కూల్లో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు



ఇల్లంతకుంట సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్లో బుధవారం రోజు వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన వినాయకుడు తొమ్మిది రోజులపాటు ఉపాధ్యాయుల, విద్యార్థుల పూజలను అందుకున్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థులు కోలాటం, దాండియా చేస్తూ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.
శోభాయాత్రలో విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గ్రామ సమీపంలోని ఎర్రకుంటలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధిల తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులకుఉచితబ్యాగుల పంపిణీ

వేములవాడ,సెప్టెంబర్,23:ప్రజాజ్యోతి.
వేములవాడప్రభుత్వజూనియర్ కళాశాల, వేములవాడలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచి తంగా బ్యాగుల పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేఆది శ్రీనివాస్,చేతులమీదుగావిద్యార్థులకుఉచితబ్యాగులను అంద జేశారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో, వారి విద్యాభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచితంగా బ్యాగులను అందజేసిన ఆది శ్రీ నివాస్ ప్రభుత్వ జూనియర్ క ళాశాల,వేములవాడప్రిన్సిపాల్ ,అధ్యాపక బృందం విద్యార్థుల తరపున హృదయపూర్వక కృ తజ్ఞతలు, ప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆ



నందం వ్యక్తం చేస్తూ, తమకు అవసరమైన బ్యాగులను ఉచితంగాఅందజేసినందుకుఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికిఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొన సాగాలని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఆకాంక్షించారు

## స్వచ్ఛత హి సేవలో భాగంగా ప్లాస్టిక్ రహిత సంచుల పంపిణీ

ఇల్లంతకుంట సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)
స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ రహిత సంచులను ఎంపీడీవో శశికళ, ఎంపీఓ వహీద్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ ఏం.రాజు, పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏం పి డి ఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఇల్లంతకుంటను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించకుండా ప్రత్యామ్నాయ సంచులను ఉపయోగించాలని సూచించారు ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛమైన గ్రామం కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముగు నాగరాజు శర్మ వార్డు సభ్యులు మామిడి సుశీల శ్రీకాంత్ గౌడ్ సెక్రటరీ చంద్రశేఖర్ వెంకన్న రవితేజ మహేష్ మహిళా సంఘాల సభ్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు



## ఇంటి నిర్మాణానికి అడ్డంకులు.. బండి రాధిక రామ్మోహన్ ఆవేదన

### అధికారులు న్యాయం చేయాలి

సుల్తానాబాద్, సెప్టెంబరు 23( ప్రజా జ్యోతి):
మున్సిపల్ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణానికి అనుమతులు తీసుకున్నప్పటికీ కొందరు అడ్డంకులు సృష్టిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని గణేష్‌నగర్‌కు చెందిన బండి రాధిక రామ్మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. పైసా పైసా కూడబెట్టుకుని 2024లో సర్వే నంబర్ 940/ఈ/1/1/1/1/1లో 250.50 గజాల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ నిబంధనల మేరకు ఆన్‌లైన్‌లో అనుమతి పొందిన అనంతరం ఇంటి నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు.అయితే పట్టణానికి చెందిన ఓ వ్యక్తి తన పలుకుబడిని ఉపయోగించి నిర్మాణ పనులను అడ్డుకుంటున్నారని రాధిక రామ్మోహన్ ఆరోపించారు. ఇప్పటికే మున్సిపల్ నిబంధనల ప్రకారం సెట్‌బ్యాక్ వదిలినప్పటికీ మరింత స్థలం కావాలంటూ కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని నిలిపివేశారని తెలిపారు. ఈ



విషయంపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు.పేదలకు ఒక నిబంధన, పలుకుబడి ఉన్నవారికి మరో నిబంధన అన్నట్లుగా వ్యవహరించడం సరికాదని రాధిక రామ్మోహన్ అన్నారు. తన భర్త రామ్మోహన్ చికెన్ సెంటర్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం నిర్మిస్తున్న ఇంటి పనులను అడ్డుకోకుండా అధికారులు వాస్తవాలను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. బెదిరింపుల నేపథ్యంలో తమకు రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను, సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను విజ్ఞప్తి చేశారు.

## భక్తి శ్రద్దల మధ్య ఘనంగా వినాయక నిమర్జనం...

-ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లిన మున్సిపల్ పాలకవర్గ సభ్యులు అధికారులు...

వేములవాడ,సెప్టెంబర్,23:ప్రజాజ్యోతి.
మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుమాట్లాడుతూ మొట్టమొదటిసారిగా మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాని ఏర్పాటు చేయడం జరిగిందని తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఈ





రోజు ట్యాంక్ బండ్ పైన నిమర్జనం చేయడం జరిగిందని పట్టణ ప్రజలు కూడా శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ ట్యాంక్ బండ్ పైన నిమర్జనం చేసుకోవాలని నిమర్జనం చేసుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెరువు కట్ట పైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందనిఅన్నారు. ఈ సందర్భంగా ఆ గణనాథుని ఆశీస్సులు మనందరిపై ఉండి చేసే పనులలో విఘ్నాలు తొలగి విజయాలు కలగాలని పాడిపంట సమృద్ధిగా పండి రైతుల ఇంట ఎప్పుడు పండుగ వాతావరణం ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ లోకేష్, వైస్ చైర్మన్ నరాల శేఖర్, గౌరవ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,నాయకులు ప్రతాప రామకృష్ణ, నాయకులు, ప్రముఖులు, అధికారులు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాల దృష్ట్యా నేడు, రేపు పాఠశాలలకు సెలవులు

* జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబరు 23 ,(ప్రజా జ్యోతి) బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, విద్యార్థుల భద్రత దృష్ట్యా జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెప్టెంబర్ 23, 24 తేదీల్లో రెండు రోజులు సెలవులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేదా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్ని మండలాల ఎం ఈ ఓ లు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు , సంబంధిత ఆర్ సి ఓ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాల నేపథ్యంలో సంబంధిత అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు,అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు.

## సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి: సిఐటియు



కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి) కొత్తగూడెం కార్పొరేషన్ మున్సిపాలిటీ కార్యాలయాలలో పనిచేసే స్వచ్ఛ భారత్ కార్మికులు, హరితహారం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ కు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ బుధవారం వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా దొడ్డ రవికుమార్ మాట్లాడుతూ ఒకే ప్రాంతంలో ఒకే కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్నా కార్మికుల వేతనాల్లో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని ఇది సరైన విధానము కాదని సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం తీర్పుకు విరుద్ధంగా వున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు హరిత హారం కార్మికులతో పని చేపించేది మున్సిపాల్టీ ఎస్సై, అని జవాన్లు అని వేతనాలు మాకు సంబంధం లేదు పబ్లిక్ హెల్త్ డి ఈ చూడాలంటున్నారని అన్నారు, ఆయనకు 3 మున్సిపాలిటీల ఛార్జ్ ఉ ఒడటంతో సమయానికి అందుబాటులో ఉండాలని ఒకవేళ ఉ న్నప్పటికీ మాట్లాడే తీరిక ఉండదని ,వీరి పని మొత్తం శానిటేషన్ లో ఉన్నప్పటికీ సబ్బులు, కొబ్బరినూనె, చెప్పులు, యూనిఫామ్, గ్లౌజు లు ఇవ్వడం లేదని దాంతో వీరు ఆనారోగ్యాల పాలవుతున్నారని అని అన్నారు వీరికిచ్చే వేతనం 10000 మాత్రమే అని వీరి వేతనాలు రెండు నెలలు ఇంకా పెండింగ్ ఉన్నాయ నీ, స్వచ్ఛ భారత్ వాహనాలలో పనిచేసే వాళ్ళ పరిస్థితి దారుణంగా ఉందన్నారు , కార్మికులు ఇంటింటికి చెత్త సేకరణ కు వెళతారని ఈ మధ్యనే వేతనాలు ఇస్తున్నారని ఈ వేతనాలు కూడా అరకొరగానే ఉన్నాయని వీరికికూడా మున్సిపల్ కార్మికులకిచ్చే ఏ సౌకర్యాలు ఇవ్వడం లేదని, అదనంగా తరచు బండ్లు మరమ్మతు లకు గురి కావడం వాటిని మరమ్మతులు చేపించకుండా రోజుల తరబడి పక్కన పెట్టడం తో చెత్త సేకరణకు ఆటంకం రావడం తో ఏరియోల కార్పొరేటర్లు ప్రజలతో వీరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నార నీ మేయర్ కు వివరించారు, కార్మికుల సమస్యలు గుర్తించి కార్పొరేషన్ కౌన్సిల్ తీర్మానం చేసి వీరి వేతనాలను కార్పొరేషన్ లో పని చేసే ఇతర కార్మికుల వేతనాలతో సమానంగా ఇవ్వాలని, వారికిచ్చే ప్రతి సౌకర్యం ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అమలు చేయని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి కె సత్య, కార్మిక సంఘం నాయకులు కోళ్ల ప్రవీణ్, పార్వతి, కమాటం వెంకన్న, పెట్టా అఖిల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## సకల జనావళి కొలిచి, పూజించే దేవుడు గణేషుడు

* గణేష్ నిమజ్జనం శోభాయాత్రలో పాల్గొన్న కొత్వాల



కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి) సకల జనావళి కొలిచి, పూజించే దేవుడు గణేషుడు అని డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్,రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా బుధవారం పాల్వంచలోని ప్రాంతాల్లో జరిగిన శోభాయాత్రలో కొత్వాల తో పాటు పాత పాల్వంచ 46 డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొని పూజలు చేశారు. పాత పాల్వంచ లో జిడికె యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఊరేగింపులో పాల్గొని నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఆదిదేవుడు వినాయకుడు ఆశీస్సులు, అందరికీ ఉంటాయని అన్నారు. అదేవిధంగా పాత పాల్వంచ గడియకట్టలో గణేషుని పూజల్లో కొత్త వాళ్ళ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమాల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి నిలయంలో దొండపాటి అనీషా జన్మదిన వేడుకలు

* మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించిన అనీషా కుటుంబ సభ్యులు
* మానసిక వికలాంగులకు సేవ చేయడం అభినందనీయం
* సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, రావినూతల గ్రామ సర్పంచ్ భూక్యా బద్రునాయక్, రావినూతల ఉపసర్పంచ్ దొండపాటి సత్యనారాయణ



బోనకల్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు, ప్రస్తుత ఆ గ్రామ ఉపసర్పంచ్ దొండపాటి సత్యనారాయణ కుమార్తె దొండపాటి సత్యనారాయణ స్వరూపల దంపతుల కుమార్తె అనీషా పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో గల శాంతి నిలయంలోనే మానసిక వికలాంగుల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనీషా కేక్ ను కట్ చేసింది. అనంతరం మానసిక వికలాంగులకు అనీషా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కేక్ ను కట్ చేసి మానసిక వికలాంగులకు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా అనీషా పెదనాన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు ,రావినూతల గ్రామ సర్పంచ్ భూక్యా బద్రు నాయక్, దొండపాటి సత్యనారాయణ మాట్లాడుతూ... మానసిక వికలాంగుల కేంద్రంలో అనీషా పుట్టినరోజు వేడుకలు నిర్వహించటం అభినందనీయమన్నారు. మానసిక వికలాంగులకు శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫీ, ఆమె మిత్ర బృందం అందిస్తున్న సేవలకు విలువ కట్టలేమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను శాంతి నిలయంలో వదిలేసి వెళ్తుంటే ఆల్ఫీ బృందం వారికి సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం కూడా ఇటువంటి సేవా సంస్థలకు ఆర్థికంగా సహకారం అందించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా మానసిక వికలాంగులకు ఆల్ఫీ బృందం సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో చేయూతనందించాలని కోరారు. అనీషా పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయంలోనే మానసిక వికలాంగుల మధ్య జరుపుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రావినూతల మాజీ సర్పంచ్ గోగులోత్ పంతు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోత్ నరేష్, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మూడావత్ సైదా, బి ఆర్ ఎస్ యువజన నాయకులు తుడుం మహేష్, తెలంగాణ రైతు సంఘం రావినూతల గ్రామ అధ్యక్ష కార్యదర్శులు షేక్ నన్నే సాహెబ్, ఎర్రగాని నాగరాజు, రావినూతల గ్రామ పంచాయతీ కార్యదర్శి దామాల వినోద్, సిపిఎం నాయకులు కొంగర గోపి, కొమ్మినేని పిచ్చయ్య, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ మండల అధ్యక్షుడు మరీదు పుల్లయ్య, ఏఎన్ఎం ఎర్రగాని కృష్ణవేణి, శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫీ, ఆమె బృందం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

* కౌన్సిలర్ దోర్నాల శిరీష
* మధిర మున్సిపాలిటీలో ఘనంగా పోషణ మాసం వేడుకలు
* జిలుగుమాడు అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్‌ల పంపిణీ





మధిర ప్రజాజ్యోతి మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంగనవాడి కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు,బాలింతలకు అందుతున్న పౌష్టికాహారంపై స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు నూతన యూనిఫామ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కౌన్సిలర్ దోర్నాల శిరీష మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యకర ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లులంతా అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అన్నపూర్ణ, అంగన్వాడీ టీచర్ సూజాత,ఆశ వర్కర్ లక్ష్మీదేవి, అంగన్వాడీ ఆయా దివ్య, మాజీ ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి చిన్నారులు వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'ఆయుర్వేద మెగా వైద్య శిబిరం

* 436 మందికి ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ



ఖమ్మం ప్రతినిధి నిది ప్రజా జ్యోతి నేషనల్ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం,సెప్టెంబర్ 23న ప్రభుత్వ ఆయుర్వేద,హోమియో,యూనానీ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత "ఆయుర్వేద మెగా వైద్య శిబిరం" నిర్వహించారు. ఈ శిబిరంలో దీర్ఘకాలిక సమస్యలైన బిపి, షుగర్, కీళ్ల నొప్పులు,వాత రోగాలు, చర్మ సంబంధిత, ఇతర వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ డి .రామారావు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం యొక్క విశిష్టతను రోగులకు వివరించారు.మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ప్రతి ఒక్కరి జీవితంలో యోగా అత్యంత ముఖ్యమైన భాగమని, యోగా, ఆయుర్వేద ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 436 మంది రోగులు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకుని,మందులు పొందారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యులు, డాక్టర్ కె .పద్మావతి (సీనియర్ మెడికల్ ఆఫీసర్), డాక్టర్ వై .ఉపేందర్ (సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఌ నోడల్ ఆఫీసర్), డాక్టర్ బి .సుధాకర్ (మెడికల్ ఆఫీసర్,డిప్యూటీ నోడల్ ఆఫీసర్), డీపీఎం బాబు నాయక్‌తో పాటు ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది,యోగా ఇన్స్ట్రక్టర్లు విజయవంతం చేశారు. అలాగే మాజీ కౌన్సిలర్ జోగుపర్తి ప్రభాకర్ రావు పాల్గొని మాట్లాడారు.

## ఎమ్మార్పీఎస్ తిరుమలాయపాలెం మండల ఉపాధ్యక్షుడిగా మాగి వెంకన్న

* ఏకగ్రీవంగా ఎన్నిక.. జిల్లా స్థాయి నాయకుల సమక్షంలో బాధ్యతల స్వీకరణ
* చిన్ననాటి నుంచే విద్యార్థి సమస్యలపై పోరాటాల్లో చురుకైన పాత్ర
* 1995 నుంచి ఎమ్మార్పీఎస్ ఉద్యమ కార్యక్రమాల్లో నిరంతర భాగస్వామ్యం
* మాదిగల హక్కులు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడి



తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 23: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) తిరుమలాయపాలెం మండల ఉపాధ్యక్షుడిగా హస్నాబాద్ గ్రామానికి చెందిన మాగి వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా స్థాయి నాయకుల సమక్షంలో ఆయనను మండల ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాగి వెంకన్న చిన్ననాటి నుంచే విద్యార్థుల సమస్యలపై స్పందిస్తూ పలు కార్యక్రమాలు, పోరాటాల్లో పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. 1995 సంవత్సరం నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించిన వివిధ ఉద్యమాలు, కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటూ వచ్చారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, మాదిగల హక్కులు, సామాజిక సమస్యలకు సంబంధించిన ఉద్యమాల్లో భాగంగా నిర్వహించిన కురుక్షేత్ర మహాసభ, ధర్మయుద్ధం, సైకిల్ యాత్ర తదితర కార్యక్రమాల్లో వెంకన్న పాల్గొన్నారని తెలిపారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయడంలో తన వంతు పాత్ర పోషించారని పేర్కొన్నారు.మండల స్థాయిలో కొత్త బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో మాదిగ జాతి అభ్యున్నతి, సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని మాగి వెంకన్న తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు వెంకన్నను అభినందించారు.

## సహకార బ్యాంకు ద్వారా రైతులకు రుణ సదుపాయం

* పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల





కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 23 ,(ప్రజా జ్యోతి) పాల్వంచ మండలంలోని రైతులకు కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) ద్వారా రుణ సదుపాయం కల్పించనున్నారని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో పాలకవర్గం సభ్యులు, సహకార బ్యాంక్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ డీసీసీబీ ద్వారా రైతులకు దీర్ఘకాలిక రుణాలు (ఎల్.టి. లోన్స్) ఏకరానికి 5.00 లక్షల వరకు 10.5 శాతం వడ్డీపైన ఇవ్వనున్నారని అన్నారు. దీర్ఘకాలిక రుణాలలో (ట్రాక్టర్లు, గేదెలు, మేకలు, గొర్రెలు, వంటి వాటికి ఇవ్వనున్నారాన్నారు. మండలంలోని (రూరల్) రైతులకు 30.00 లక్షల రూ॥లు వరకు, గృహ నిర్మాణాలకు 11.00 శాతం వడ్డీపై రుణాలు ఇవ్వనున్నారని అన్నారు. ఈ మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ సమావేశంలో డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ ఎ. స్వప్న, సూపర్వైజర్ ఎస్. పూర్ణచందర్ రావు, ఎఫ్.ఎల్.సి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు బుడగం రామమోహన్ రావు, కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావు, సొసైటీ సి.ఇ.ఓ. జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి





సత్తుపల్లి సెప్టెంబర్23(ప్రజా జ్యోతి) పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ గణేష్ మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని జవహర్ నగర్ సింగరేణి కోలర్స్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథునికి పూజలు చేశారు. అనంతరం గాంధీనగర్ లో గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కూసంపూడి మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.వినాయకుని ఆశీస్సులతో సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీవీఎన్ఆర్ కాలనీలో గణేష్ను దర్శించుకున్న ఐఎన్‌టీయూసీ కోటి



సత్తుపల్లి సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి) సింగరేణి వీవీఎన్ఆర్ కాలనీలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉ త్సవాల్లో భాగంగా 9వ రోజు నిర్వహించిన గణేష్ పూజా కార్యక్రమంలో,సత్తుపల్లి ఏరియా ఐ.ఎన్.టీ.యూ.సీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, కాలనీవాసులందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని గణేశుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న, కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావుకు శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంద్రశేఖర్,మల్లేష్, నాగప్రకాష్, రఘువీర్,షణ్ముఖ చారి, దాసరి శీను,సందీప్, సతీష్,లక్ష్మణ్,రఘుపతి, నరేందర్,రాజేందర్,గోనె సతీష్ కుమార్ తదితరులతో పాటు కాలనీవాసులు,మహిళలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

* అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు
* మంత్రి పొంగులేటి





కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి) పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం భద్రాచలం అంబ సత్రం మార్గంలోని కాలనీలో లబ్ధిదారు మామిడి మౌనిక నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంతింటి భరోసా కల్పించి వారి జీవితాల్లో ఆనందం నింపాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ మూడో విడతలో, అవసరమైతే నాలుగో విడతలోనూ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ 275 కోట్లతో భద్రాద్రి ఆలయం అభివృద్ధి

**సీఎంఆలోచనలకు అనుగుణంగా భద్రాద్రి ఆలయాన్ని ప్రణాళిక**

**శ్రీరామనవమికి ముందే భద్రాచలం ఆలయ పనులు పూర్తి చేయాలి**

**దేవుడికి కూడా ద్రోహం చేసిన చరిత్ర టిఆర్ఎస్ ది**

**రెవెన్యూ ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

**భద్రాద్రి సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి**

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధిని ప్రణాళికబద్ధంగా రూపొందించాలని రెవెన్యూ ,గృహ నిర్మాణ ,సమాచార శాఖ మంత్రి పొంగిలేని శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు, మంత్రి పొంగులేటి జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం పాల్వంచలోని పలు గణేష్ ఉత్సవ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం మంత్రి నేరుగా భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి ఆలయానికి చేరుకున్నారు, ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి కి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ,ఆలయ ఈవో లు ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం మంత్రి సీతారామచంద్రస్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వదించి శేష వస్త్ర ప్రసాదాలను అందజేశారు, అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజులతో కలిసి మంత్రి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఉత్తర ద్వారం వద్ద ఉన్న దమ్మక్క విగ్రహం ప్రాంతం నుంచి పరిశీలన ప్రారంభించి, వివిధ నిర్మాణ పనుల పురోగతి, ప్రస్తుత దశ, పూర్తికి అవసరమైన సమయం, మానవ వనరులు, నిర్మాణ సామగ్రి తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లిఫ్టులు, స్లాబ్‌లు, రాతి పనులు, రహదారుల అభివృద్ధి, నిర్మాణ సామగ్రి లభ్యత, సిబ్బంది సమీకరణ, అదనపు నిధులు, సాంకేతిక సమన్వయం తదితర అంశాలపై పనుల వారీగా పురోగతిని పరిశీలించారు. ప్రతి విభాగానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించి, వారంవారీ ప్రణాళిక ప్రకారం పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.275 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. గత ప్రభుత్వం భద్రాద్రి ఆలయ అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోలేదని, దేవుడికి కూడా ద్రోహం చేసిన చరిత్ర టిఆర్ఎస్ గాని అన్నారు , సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కోట్ల రూపాయలతో ఆలయాన్ని





అభివృద్ధి చేస్తున్నామన్నారు ,ఇప్పటికే పనులు వేగం పుంజుకున్నాయని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేసేందుకు అధికారులు సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని తెలిపారు. శ్రీరామనవమికి ముందుగానే ప్రధాన పనులు పూర్తయ్యేలా రివర్స్ ప్లానింగ్ రూపొందించుకోవాలని, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయం, మాడ వీధులు, అంతర్గత ప్రాకారం, బాహ్య ప్రాకారం తదితర ప్రాంతాల్లో చేపడుతున్న పనులను ముందుగానే పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. లిఫ్ట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి ప్రతి మూడు రోజులకు ఒక లిఫ్ట్ పనిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన మానవ వనరులను పెంచుకోవాలని, సిబ్బంది కొరత వల్ల పనులు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నిర్మాణ సామగ్రి అందుబాటులో లేక పనులకు అంతరాయం కలగకుండా సెంటరింగ్ తదితర సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని, అవసరమైన చోట బూమ్ పంపులు, ఇతర యంత్ర పరికరాలను వినియోగించి పనుల సామర్థ్యాన్ని పెంచాలని తెలిపారు. స్లాబ్ పనుల్లో ఒక దశ పూర్తయ్యే వరకు తదుపరి దశకు సంబంధించిన ఏర్పాట్లు ఆలస్యం కాకుండా సమాంతరంగా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. పనుల మధ్య ఖాళీ సమయం తగ్గించి నిరంతరాయంగా నిర్మాణ కార్యకలాపాలు కొనసాగేలా సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ప్రతి పనికి వారంవారీ లక్ష్యాలను నిర్దేశించి, ఆ లక్ష్యాల మేరకు పురోగతి లేకపోతే కారణాలను వెంటనే గుర్తించి పరిష్కరించాలన్నారు. రాతి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన నిపుణులు, సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించి రోజువారీ లక్ష్యాలతో పనులు నిర్వహించాలని తెలిపారు. చివరి దశలో రాతి పనులు పెండింగ్‌లో ఉండకుండా ముందుగానే పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. గతంలో చేపట్టిన భారీ ఆలయ, జాతర ప్రాంతాల నిర్మాణ పనుల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. ఆలయ నిర్మాణంలో నాణ్యతతో పాటు శాస్త్రోక్తతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ఆలయ సంప్రదాయాలు, నిర్మాణ విధానాలకు అనుగుణంగా పనులు సాగుతున్నాయా అనే అంశాన్ని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. నిర్మాణ నాణ్యతలో ఎలాంటి లోపాలకు తావులేకుండా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు.

ఆలయ పరిసర రహదారుల అభివృద్ధికి సంబంధించి సుమారు రూ.25 కోట్ల ప్రతిపాదనను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను సమన్వయంతో అభివృద్ధి చేయాలని సూచించారు. ఆలయ పనుల పురోగతిపై ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని తెలిపారు. నిర్ణీత గడువులు, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ సమన్వయంతో పనిచేసి పనులను సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, ఇంజనీరింగ్ అధికారులు, ఆర్కిటెక్ట్‌లు, సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ ఘటనపై స్పందించిన ప్రభుత్వం

### రిమ్స్ అగ్ని ప్రమాద మృతు ల కుటుంబాలకు రూ.5 ల క్షల ఎక్స్‌గ్రేషియా

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి): రిమ్స్ ఘటనపై ప్రభుత్వం స్పందించింది. ప్రమాద బా ధితులకు నష్టపరిహారం ఎ క్స్‌గ్రేషియా చెల్లించాలని ఆదేశించింది.ఆదిలాబాద్ రిమ్స్‌లో జరిగిన అగ్ని ప్ర మాద ఘటనలో మృతి చెం దిన చిన్నారుల కుటుంబా లకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అం దించాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలి పారు. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ పరిహారాన్ని అందించనున్న ట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శా ఖ మంత్రి



దామోదర్ రాజన ర్సింహ ప్రకటించారని కలెక్ట ర్ పేర్కొన్నారు.జిల్లాలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆ రోగ్య పరిస్థితిపై మంత్రి అ ధికారులను అడిగి తెలుసు కున్నారని తెలిపారు. అవస రమైతే చిన్నారులను హైద రాబాద్‌లోని కార్పొరేట్, ప్ర భుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్య చికిత్స అం దించాలని మంత్రి అధికారు లను ఆదేశించినట్లు వెల్ల డించారు.అదేవిధంగా రి మ్స్‌లో 150 పడకల సామ ర్థ్యంతో మాతా శిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపది కన ప్రారంభించనున్నట్లు మంత్రి ప్రకటించారని కలెక్టర్ తెలిపారు. అత్యాధునిక వై ద్య సదుపాయాలతో ఎంసీ హెచ్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. చిన్నా రులకు మెరుగైన వైద్య సేవ లు అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని ని రంతరం పర్యవేక్షించాలని సంబంధిత వైద్యాధికారు ల ను ఆదేశించినట్లు కలెక్టర్ తె లిపారు.

## రిమ్స్ ఆసుపత్రి ఘటన

మొదటిపేజీ తరువాయి..

ఎమర్జెన్సీ తరలింపు, మెయింటెనెన్స్, సెక్యూరిటీ ఏర్పాట్లపై నివేదిక ఇవ్వాలని ఆదేశం ఇచ్చింది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లు, సహాయక చర్యలపై పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 27వ తేదీకి వాయిదా వేసింది.

# తెలంగాణకు సునీల్ భన్సల్

మొదటిపేజీ తరువాయి..

లాల్ సింగ్ ఆర్య, రాజేంద్ర సింగ్, పింకీ కుష్వాహాలను కో ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సునీల్ బన్సల్‌కు సంస్థాగత వ్యవహారాలు, ఎన్నికల నిర్వహణలో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో పలు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత బలోపేతంలో ఆయన పనిచేశారు. తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వ్యవహారాలను కూడా గతంలో ఆయన పర్యవేక్షించారు. దీంతో తాజా నియామకాల్లోనూ ఆయనకు రెండు రాష్ట్రాల బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. బెంగాల్ గడ్డపై తొలిసారి కాషాయ జెండాను ఎగురవేయడంలో సునీల్ బన్సల్ వ్యూహాలు ఉన్నాయి. 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుంది. మొత్తం 294 స్థానాలున్న అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 148 సీట్లు అవసరం కాగా.. బీజేపీ అందుకు మించి స్థానాలు సాధించింది. తృణమూల్ కాంగ్రెస్ 80 స్థానాలకు పరిమితమైంది. దీంతో బెంగాల్‌లో బీజేపీ తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బెంగాల్‌లో బీజేపీ సాధించిన ఫలితాల నేపథ్యంలో సునీల్ బన్సల్ సంస్థాగత వ్యూహాలపై పార్టీ వర్గాల్లో చర్చ జరిగింది. అయితే ఎన్నికల ఫలితాలకు ఒక్క నాయకుడి వ్యూహమే కారణమని నిర్ధారించడం కంటే.. పార్టీ ప్రచారం, స్థానిక నాయకత్వం, అభ్యర్థుల ఎంపిక, కేంద్ర నాయకత్వ ప్రచారం వంటి అనేక అంశాలు ఉన్నాయి. బెంగాల్‌లో సునీల్ బన్సల్ ఆధ్వర్యంలో బీజేపీ తన సంస్థాగత వ్యవస్థను బూత్ స్థాయి వరకు విస్తరించడంపై దృష్టి పెట్టింది. పోలింగ్ కేంద్రాల పరిధిలో పార్టీ కార్యకర్తలను చురుకుగా పనిచేసేలా చేయడం, స్థానిక సమస్యలను గుర్తించడం, ఓటర్లతో నేరుగా సంబంధాలు పెంచుకోవడం వంటి అంశాలు ఎన్నికల నిర్వహణలో భాగంగా ఉన్నాయి. అభ్యర్థుల ఎంపిక, స్థానిక రాజకీయ సమీకరణాలు, ప్రాంతాల వారీగా పార్టీ బలాబలాల విశ్లేషణ, ప్రచార నిర్వహణ వంటి అంశాల్లోనూ డేటా ఆధారిత విధానాలను బీజేపీ ఉపయోగించింది. ఈ ప్రక్రియలో సునీల్ బన్సల్‌తో



పాటు పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు తమ తమ బాధ్యతలను నిర్వహించారు. బెంగాల్ బాధ్యతను కొనసాగిస్తూనే తెలంగాణ వ్యవహారాలను కూడా సునీల్ బన్సల్ పర్యవేక్షించనున్నారు. ఆయనకు సహాయకులుగా అబయ్ పాటిల్, రేఖా శర్మ నియామకం కావడంతో రాష్ట్రంలో పార్టీ సంస్థాగత కార్యకలాపాలను మరింత సమన్వయంతో నిర్వహించే అవకాశం ఉంది. సునీల్ బన్సల్ నియామకంపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అభినందనలు తెలిపారు. పార్టీని రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేసేందుకు నాయకత్వంతో కలిసి పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా సునీల్ బన్సల్, కొత్త కోఇన్‌చార్జ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ సంస్థాగత మార్పుల్లో భాగంగా పలు రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జ్‌లు, కో ఇన్‌చార్జ్‌లను నియమించింది. ఆంధ్రప్రదేశ్‌కు అరవింద్ భదౌరియా ఇన్‌చార్జ్‌గా, వనతి శ్రీనివాసన్ కో ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. ఉత్తరప్రదేశ్‌కు వినోద్ తావ్డే.. మహారాష్ట్రకు బైజయంత్ జయ్ పాండా.. తమిళనాడుకు రామ్ మాధవ్, గుజరాత్‌కు తరుణ్ చుగ్ వంటి నేతలకు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణలో సునీల్ బన్సల్ కొనసాగింపు, ఇద్దరు కో ఇన్‌చార్జ్‌ల నియామకం ఇప్పుడు రాష్ట్ర బీజేపీ సంస్థాగత వ్యవహారాల్లో ముఖ్యమైన పరిణామంగా మారింది. రాబోయే రోజుల్లో రాష్ట్ర పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత విస్తరణ, రాజకీయ కార్యాచరణలో ఈ కొత్త టీమ్ ఎలా పనిచేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. తెలంగాణలో పాగా వేయాలని చూస్తున్న కాషాయ పార్టీ.. బెంగాల్‌లో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేయాలని ఉవ్విళ్లూరుతోంది.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రిమ్స్ లో పసికందుల మృతి

**సీఎంకు ఫుట్బాల్ ఆడే స మయం ఉంటుంది కానీ రి మ్స్ ను సందర్శించే సమ యం లేదా?**

**ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయి సిబ్బందిని నియమిం చాలి**

**ప్రభుత్వం ఆరోగ్య శ్రీ బకా యిలు తక్షణమే చెల్లించాలి**

**గిరిజన గ్రామాలకు రోడ్ల సౌ కర్యం కల్పించాలి**

**ప్రభుత్వం స్పందించకపోతే జిల్లాను ఘేరావ్ చ్చేస్తాం**

**తెలంగాణ రక్షణ సేనా చీఫ్ కల్వకుంట్ల కవిత**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి): ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఆదిలాబాద్ రిమ్స్ లో వి ద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఏసీ రేడియేటర్ ఫేలి ఐదు గురు చిన్నారులు





మరణిం చారని, తెలంగాణ రక్షణ సే నా చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. అదిలాబాద్ సురక్ష చిల్డ్రన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రి మ్స్ ఎన్ఎస్ సియు అగ్ని ప్రమాదవ ప్రమాద బాధిత శిశువుల తల్లిదండ్రులను బుదవారం కవిత పరామర్శించారు. ఈ సందర్బంగా కవిత మీడియాతో మాట్లా డుతూ ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నామన్న ముఖ్యమంత్రి మీరు దత్తత తీసుకున్న జిల్లాలో ఐదు మంది పసిపిల్లలు చనిపోతే వచ్చి చూసేందుకు తీరిక లే దా అని ప్రశ్నించారు. ఫుట్ బాల్ ఆడేందుకు, విదేశాలు తిరిగేందుకు ముఖ్యమంత్రి కి సమయం ఉంటుంది కానీ మైనర్ ఆదివాసి పసిపిల్లలు చనిపోతే చూసే టైం కూడా లేదా అని నిలదీశారు. ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక నెల రోజుల కాలం ఇస్తున్నా మని, ఆ లోపు పెండింగ్ లో ఉన్న హెల్త్ బిల్లులు చెల్లిం చాలని, గ్రామీణ ప్రాంతాల కు రోడ్ల సౌకర్యం కల్పించా లని, కేంద్రం నుంచి ఎన్ని ని ధులు వచ్చాయో లెక్కలు అన్ని బయటపెట్టాలని ఆ మె డిమాండ్ చేశారు. ఆ లో పు ఆసుపత్రులకు నిధులు విడుదల కాకపోయినా, గ్రామీణ ప్రాంత రోడ్లు బాగు పడకపోయినా ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లాను ఆదివాసి గిరిజనులతో ఘేరావ్ చేస్తా మని ఆమె హెచ్చరించారు. తాము అదిలాబాదుకు ఆ షామాషిగా వచ్చి వెళ్లిపోయే టూరిస్టులము కాదని అ న్నారు. ప్రభుత్వ ఆసుపత్రు ల్లో సగం మంది స్టాఫ్, డాక్ట ర్లు, శానిటేషన్ సిబ్బంది లేర ని, కనీసం చీపుర్లు, ఫినా యిల్, మందులు కొనుగోలు చేయడానికి కనీసం మెయిం టెనెన్స్ బడ్జెట్ కూడా లేద న్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఆరోగ్య శ్రీ భకాయిలు రూ 500 కోట్లు ఉన్నాయం టే పూర్తిగా ప్రభుత్వ నిర్ల క్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అనిఅన్నారు. రిమ్స్ లో ఏసీ పేలి ఇంత ఘోరం జరిగింది కానీ ఆసుపత్రిలో దాదాపు 150 ఏసీలు ఉంటే వాటి బా గోగులు చూసు కోడానికి ఒ క మెకానిక్ కూడా లేరని మండిపడ్డారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీ సుకొని, ముఖ్యమంత్రిరిమ్స్ ను సందర్శించాలని ఆమెడి మాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో టిఆర్ఎస్ నాయకు లు, మాజీ ఎమ్మెల్యేలు బోడ జనార్ధన్, రాథోడ్ బాపూ రా వు తదితరులు ఉన్నారు.

## రిమ్స్ ఘటన తెలంగాణ ప్రజలను కలిచివేసింది

### బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి: మాజీ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజాజ్యోతి) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని రిమ్స్ ఆసుపత్రిలో చో టుచేసుకున్న ఘటన యావ త్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ను కలిచి వేసిందని మాజీ ఎ మ్మెల్సీ సత్యవతి రాథోడ్ అ న్నారు. ప్రజా సంక్షేమంతో పాటు వైద్యం, ఆరోగ్య రం గాలను ప్రజలకు దూరం చే సే విధంగా కాంగ్రెస్ ప్రభు త్వం వ్యవహరిస్తోందని ఆ మె విమర్శించారు. ప్రజారో గ్యంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఈ ఘటనతో బ యటపడిందని పేర్కొన్నా రు.బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆ సుపత్రిలో ఘటన జరిగిన ప్ర దేశాన్ని మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, ఖానా



పూర్ నియోజకవర్గ ఇన్ చా ర్జి జాన్సన్ నాయక్, మాజీ జెడ్పీ చైర్మన్ ఉమాతో పా టు పలువురు ముఖ్య నా యకులతో కలిసి సత్యవతి రాథోడ్ సందర్శించారు. ఘ టన జరిగిన ప్రదేశాన్ని పరిశీ లించిన నాయకులు అక్కడి పరిస్థితులను చూసి తీవ్ర ఆ వేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మృతి చెందిన శిశు వుల కుటుంబాలకు బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రె సిడెంట్ తరఫున రూ.1 లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించి న ట్లు తెలిపారు. బాధిత కు టుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరో సా ఇచ్చారు.రిమ్స్ ఘటన లో మృతి చెందిన శిశువుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభు త్వం రూ.25 లక్షల ఆర్థిక స హాయం అందించాలని డి మాండ్ చేశారు. ప్రమాదం లో గాయపడిన ప్రతి కుటుం బానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొం దుతున్న శిశువుల వైద్య ఖర్చులను కూడా ప్రభుత్వ మే భరించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వహయాం లో పేద కుటుంబాలకు మె రుగైన వైద్యం అందించేం దుకు పట్టణాల్లో బస్తీ దవా ఖానాలను ఏర్పాటు చేయ డంతో పాటు జిల్లాకు ఒక న ర్సింగ్ కళాశాల ఏర్పాటు చే సిన ఘనత మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్‌కు దక్కుతుం దని నాయకులు పేర్కొన్నా రు. ఆదివాసీలు, మైనార్టీ లు, బడుగు బలహీన వర్గా లకు మెరుగైన వై ద్యం అందించేందుకు ఆసు పత్రు ల్లో 170 రకాల వైద్య పరీక్ష లు అందుబాటులోకి తీసు కువచ్చామని తెలిపారు. అ లాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రా థమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి, ఆసుపత్రు ల్లో ప్రతి పడకకు ఆక్సిజన్ సదుపాయం అందుబాటు లో ఉండేలా చర్యలు తీసు కున్నామని పేర్కొన్నారు. కే సీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందిన సంక్షేమ ప థకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించడంతో పాటువైద్య రంగాన్ని కూడా నిర్లక్ష్యం చే స్తోందని వారు వి మర్శించా రు. ఈ కార్యక్రమంలో కేమా శ్రీకాంత్, యూనిస్ అక్బానీ, రాజన్న ధమ్మపాల్, స్వరూ ప రాణి, బుడగం మమత, కస్తాల ప్రేమల, దివిటిరాజు, బట్టు సతీష్, ఆఫ్కం గంగ య్య, సేవ జగదీష్, దాసరి రమేష్, అడప తిరుపతి, బుట్టి శివ, ప్రశాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్‌లో మళ్లీ ఎన్నికలు నిర్వహించండి..

మొదటిపేజీ తరువాయి..

వార్తలు దీనికి ఆజ్యం పోశాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మరోసారి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్ట్ చేయాలని కోరారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా ఉన్నంతకాలం దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రకటించారు. ఈ అంశంపై ఇండియా కూటమి భాగస్వామ్యాలతో చర్చించామన్నారు. త్వరలో సమావేశం అవుతామని తెలిపారు. టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జి కూడా ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు బెంగాల్ ఓటర్ల జాబితా నుంచి 30 లక్షల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని ఆరోపించారు. హర్యానా, బీహార్‌లోనూ ఇలాంటి చర్యలు జరిగాయని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ఎన్నికల సంఘం వ్యవహారాలపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అయితే ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను ఖండించింది. 'సర్' సహా అన్ని కీలక నిర్ణయాలు ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఏకగ్రీవ ఆమోదంతోనే తీసుకున్నామని స్పష్టం చేసింది. అధికారులు చర్చల సమయంలో వివిధ అభిప్రాయాలు, సూచనలు ఇవ్వడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమేనని తెలిపింది. ఓటర్ల హక్కులను కాపాడేందుకే ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది.

# కేంద్ర ఎన్నికల సంఘంలో విభేదాలు?

మొదటిపేజీ తరువాయి..

ఈసీ వర్గాల ప్రకారం.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదంతోనే నిర్ణయాలు తీసుకున్నారు. కమిషన్ తీసుకున్న నిర్ణయాలపై ముగ్గురి సంతకాలు ఉంటాయని తెలిపింది. కమిషనర్ల మధ్య అభిప్రాయ భేదాలు ఉంటే మెజారిటీ నిర్ణయం అమల్లోకి వస్తుందని నిబంధనలు చెబుతున్నాయి. అయితే 'సర్' సహా అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగానే జరిగాయని ఈసీ స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఈసీ వివరణ ప్రాధాన్యం సంతరించుకుంది. 'సర్' వల్ల కొందరి ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యే అవకాశం ఉందంటూ ప్రతిపక్ష నేతలు గతంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల జాబితా కచ్చితత్వం, సమగ్రతను నిర్ధారించేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ చెబుతోంది. మరోవాపి దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠను, విశ్వసనీయతను ఆయన పూర్తిగా దిగజార్చారని ఆరోపించాయి. ఆయన్ను తక్షణమే సీఈసీ పదవి నుంచి తొలగించి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. ఎస్ఐఆర్ ప్రక్రియలో తమ ప్రమేయం లేకుండా నిర్ణయాలు తీసుకున్నారంటూ ఇద్దరు ఎన్నికల కమిషనర్లు గత 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ ఓ వార్తా సంస్థ కథనం ప్రచురించడంతో ప్రతిపక్షాలు, సీఈసీ లక్ష్యంగా వాగ్బాణాలు సంధించాయి. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ఈసీని అడ్డుపెట్టుకుని ఓటు చోరీ చేస్తూ ఎన్నికల్లో గెలుస్తున్నారని ఆరోపించాయి. బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఎన్నికల సంఘం కుమ్మక్కై దేశద్రోహానికి పాల్పడ్డాయని విమర్శించాయి. ఈసీని ఏదో అదృశ్యశక్తి నడిపిస్తోందని కాంగ్రెస్ విమర్శించింది. ఏకాభిప్రాయం, మెజారిటీ సభ్యుల ఆమోదం లేకుండా తీసుకున్న నిర్ణయాలన్నీ చట్టవిరుద్ధంగా భావించాల్సి ఉంటుందని పేర్కొంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో ఈసీ ఏకచ్ఛత్రాధిపత్యంగా మారిందని సీపీఎం దుయ్యబట్టింది. ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా ఓటరు జాబితా నుంచి అనేక మంది ఓట్లను తొలగించారని ఆరోపించింది. వెంటనే పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి సీఈసీ అభిశంసన ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేసింది. మరోవైపు ఇదే అంశంపై బంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఈసీ అక్రమాలకు పాల్పడ్డాయని ఇప్పుడు రుజువైందన్నారు. పాత ఓటర్ల జాబితాతో రాష్ట్రంలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను అరెస్టు చేయాలని తెలిపారు. ఈ వ్యవహారంపై చర్చించేందుకు 'ఇండీ' కూటమి త్వరలోనే సమావేశమవుతుందని వెల్లడించారు.అటు ఎం.కె. స్టాలిన్ సైతం ఈ విషయంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని, ఆయనకు ఆ పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. ూ×= ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంలో జరిగిన పరిణామాలపై నిష్పాక్షిక విచారణ జరగాలని, బాధ్యులైన వారిని జవాబుదారీగా చేయాలని కోరారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967